THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Eleventh Day of the THIRD Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 28th August, 1985

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in The Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Prospecting of Diamonds

101—

*786-Q.—Sarvasri M. B. Chowhan (Devarakonda) and G Yadagiri Reddy (Ramannapet):— Will the Minister for Mines be pleased to state : 8-30 a.m.

(a) whether prospecting of diamonds is undertaken in our State and if so, the agency by which it is being done;

(b) whether any diamond exploring project has been established at Chandarlapadu, Krishna District and if so, the extent of area in which exploration conducted and the value of diamonds found out;

(c) the areas in which diamond prospecting is being undertaken at present in our State; and

---

* An asterisk before the name indicates confirmation by the Member.

(d) whether there is any proposal to conduct prospecting of diamonds at Katrapadu in Piduguralla taluk and Koduru in Sathenapally taluk of Guntur district ?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (శ్రీ డి. సత్యనారాయణ)

(ఎ) అవునండీ మన రాష్ట్రంలో వజ్రాల అన్వేషణ భారత భూగర్భ సర్వే శాఖ, జాతీయ ఖనిజాల అభివృద్ధి సంస్థ, ఖనిజాల అభివృద్ధి సంస్థ, సహకారంలో జరుగుతున్నది.

(బి) అవునండీ. దాదాపు 100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో అన్వేషణ జరుగుతున్నది. వజ్రాల విలువ పరిశీలనలో ఉంది.

(సి) ఆనంతపురం జిల్లాలో కింబర్‌లైట్ పైపు రాక్సు ప్రాంతంలోను, కర్నూలు జిల్లాలో బనగానపల్లి ప్రాంతంలో కాంగ్లోమరేట్సు ప్రాంతంలోను, కృష్ణా జిల్లాలో గ్రావెల్సు ప్రాంతంలోను అన్వేషణ జరుగుతున్నది.

(డి) లేదండి.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— కోడూరు కాదంది, కొల్లూరులో జరిగే ప్రతిపాదన వుందా?

శ్రీ డి. సత్యనారాయణ :— ఎక్కడ అయితే డైమండ్స్ దొరికే ప్రాంతాలున్నాయో, తప్పకుండా పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బి. చౌహాన్ :— అధ్యక్ష, పిడుగురాళ్ళ తాలూకాలోని కదిరిపాడులో దాని గురించి మంత్రివర్యులు వివరణ యివ్వలేదు.

శ్రీ డి. సత్యనారాయణ :— పిడుగురాళ్ళలో కూడా ఆన్వేషణ జరుగుతుంది. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ఎన్.ఏమ్.డి.సి. ద్వారా ఆనంతపూర్ జిల్లా, కర్నూలు గుంటూరు, కృష్ణా, పార్టు ఆఫ్ నల్లగొండ ఇన్ని ప్రాంతాలలో జరుగుచున్నది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— యిప్పటికి ఏమైనా లభించాయా? లభించిన వాటి విలువ ఎంతవరకు ఉంది? కృష్ణా, గుంటూరు జిల్లాలో వున్నట్లు సమాచారం అందుతుంది వాటి గురించి కూడా ప్రభుత్వం ఆలోచన పరిశీలనలో ఏమైనా వుందా? కేంద్ర ప్రభుత్వానికి గాని రాష్ట్ర ప్రభుత్వానికి వుందా?

శ్రీ డి. సత్యనారాయణ :— ఇంతవరకు 15 కారెట్ల వజ్రాలు లభించాయి మరియు కృష్ణా జిల్లాలో యిప్పటికే సర్వే చేయడం అయిపోయింది. దీంట్లో జిల్లాలో సుమారు 849 కారెట్స్ వజ్రాలు దొరికాయి. అక్కడ.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— అధ్యక్ష, యీ వజ్రాల అన్వేషణకు మొత్తం ప్రభుత్వం ఖర్చు పెడుతున్నది ఎంత? యీ అన్వేషణలో ఎక్కడైనా వజ్రాలు దొరికాయా?

శ్రీ సి. సత్యనారాయణ :— అధ్యక్ష, మన ప్రభుత్వానికి సంబంధించింది కాదు. జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది, నేషనల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ కూడా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినటువంటిది. యిది మన సబ్జే కాదు, మన ప్రాంతంలో యీ వజ్రాలు లభిస్తున్నాయి. కాబట్టి మనకు సంబంధించినవి. మనకు 15 కారెట్ల వజ్రాలు లభించాయని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. మోహన్ రంగారావు (విజయవాడ—తూర్పు) :— ప్రణాళికా ప్రాతిపదికపై వజ్రాల ఉత్పత్తి ప్రారంభమయింది. అలాగే కృష్ణా, జిల్లాలో వజ్రాల ఉత్పత్తి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు.

శ్రీ డి. సత్యనారాయణ :కృష్ణా జిల్లాలో సర్వే ఎప్పుడో ప్రారంభం అయింది. ఇంతవరకు 3.45 వజ్రాలు దొరికాయి. అన్ని ప్రాంతాలలో సర్వే చేస్తున్నాము. దాని వల్ల డిటేలుగా వజ్రాలు లభించే అవకాశం వుంది.

శ్రీ వి. మోహన్ రంగారావు :— కుర్నూల్ గ్రామంలో అన్వేషణ చేస్తున్నారా?

శ్రీ డి. సత్యనారాయణ :— జిల్లా మొత్తం చేస్తున్నాము.

శ్రీ హెచ్. బి. నర్సిగవుడ్ (మడకసిర) :— అధ్యక్ష, అది ఏమైనా సరే, సెంట్రల్ గవర్నమెంటుగాని, స్టేటు గవర్నమెంటు గాని అనంతపూర్‌లో ఆతి విలువయిన వజ్రాలు దొరుకుతున్నాయి వాటికి తగిన చర్య లేదు. దానికి డిటెక్షన్ స్క్వార్సు లేదు. మొత్తం ఎవరికి దొరికితే వారు అమ్ముకోవడం జరుగుతున్నది. సెంటరు గాని, స్టేటు గవర్నమెంటు కాని ఏదయినా రక్షణ వుందా ?

శ్రీ డి. సత్యనారాయణ :— వాస్తవమే అధ్యక్ష, వజ్రాలు గ్రామాలలో లభించిన మాట వాస్తవమే. అక్కడ గట్టి బందో బస్తుతో జరుగుతున్నది. ఇటువంటి దొంగతనం, దొంగతనంగా తీసుకుపోయే పరిస్థితి ఉద్భవించదు. తప్పకుండా దానికి రక్షణ ఉంటుంది.

Shifting of Ayurvedic Unit

102—

*73-Q.—Sri N. Indrasena Reddy (Malakpet) :— Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that Ayurvedic unit at Malakpet is going to be bifurcated and shifted to some other place; and

(b) if so, the reasons therefor ?

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు) :—

(ఎ) మలక్‌పేటలోని ఆయుర్వేద పరిశోధనా యూనిటును ఇదివరకే చార్మినార్ లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి మార్చి, ఆ భవనాన్ని యజమానికి అప్పగించడం జరిగింది.

(బి) చార్మినార్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో వసతి లభ్యంగా ఉన్నందున, మలక్‌పేటలోని ఆ భవన యజమాని దానిని ఖాళీ చేయవలసిందిగా కోరినందువలన పరిశోధనా యూనిటును మార్చడం జరిగింది,

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— యిపుడు ముంచే, మలక్‌పేటలో హాస్పిటల్ లేవు. యిక్కడ వున్నటువంటి హాస్పిటల్‌ను అక్కడికి తరలించవలసిన అవసరము ఏమి వుంది ? యిక్కడ ఒకవేళ యిల్లు ఖాళీ చేయమంటే ఇంకా వేరే ప్లేసెస్ చాలా వున్నాయి. అటువంటి సందర్భంలో ఇక్కడ నుంచి అక్కడికి ఏంపకు చేశారు. దాంట్లోకి మార్చి క్రౌడ్ చేయవసిన అవసరం ఏమి వుంది అదే రకంగా ఆలోచిస్తే, కొన్ని డిపార్టుమెంటులు వేరే దగ్గర వున్నవి షిఫ్టు చేస్తారా ?

డా ఎం. ఎస్. ఎస్ కోటేశ్వరరావు :— ఆది డిస్పెన్సరీ కాదు అభ్యక్ష, అది రీసెర్చి యూనిట్. ఆ యూనిటును ఇంతకు ముందు చార్మినార్ దగ్గర వున్నటువంటి అసుపత్రిలో ఎకమడేషన్ చాలక వేరే బిల్డింగులో పెట్టడం జరిగింది. మళ్ళి ఆ రీసెర్చ్ యూనిటును అసుత్రికి దగ్గర వుంటుందని చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— యిపుడు, అన్ని డిపార్టుమెంట్లు కూడా ఒకే దగ్గర చేయాలనేటటువంటి ఆలోచన, మిగతావి ఒకె రకంగా చేసే ఆలోచన ప్రభుత్వానికి వుందా ? కేవలం యిది కావాలని చెప్పి ఎందుకని ఆ రకంగా డివిజన్ చేసి తీసుకెళ్ళాల్సిన అవసరం వుంది ?

డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ఇది కేవలం రీసెర్చి యూనిట్. ఇందులో రీసెర్చి మాత్రమే జరుగుతుంది. అక్కడ డ్రగ్స్ కంట్రోల్ యూనిట్ కూడా వుంది. ఎడ్వయిజరీ ఆఫీసు కూడా వుంది. ఒక రీసెర్చి యూనిట్ కొరకు 15 పడకలు వసతి, ఓపి. కూడా నడపడం జరిగింది. ఆ రకంగా యిది డిస్పెన్సరీ కాదు. అదే ఏరియాలో సైదాబాదులో అర్బినరీ డిస్పెన్సరీ వుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇంతకు ముందు ఆక్కడ ఏమీ క్లినిక్ లేదు. పేషంట్స్ .....

Mr. Speaker :— I am not going to allow more than 2 supplementaries. Otherwise, how could others get an apportunity to put their supplementaries?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నేను అడిగినదానికి మొత్తం ప్రశ్నకు జవాబు వస్తే రెండవది అడగను. ఇక్కడ పేషంట్స్ వున్నటువంటి 15 పడకలతో ప్రజలకు అనుకూలంగా వున్నదానిని షిఫ్టు చేయవలసిన అవసరం ఏం వుంది ?

Mr. Speaker :— The Minister says that there was a Research Institute and in their wisdom, they have shifted it.

(Interruptions)

డా. ఎం.ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— డాక్టర్లులేని డిస్పెన్సరీలలో తప్పక డాక్టర్లను తప్పక రిక్రూట్ చేస్తాము, ఇంకా క్రొత్తగా ఆసుపత్రులు కూడా ఏర్పాటు చేస్తాము,

శ్రీ డి. చిన్నమల్లయ్య :— గతములో గ్రామగ్రామాన ఆర్.ఎం.పి.లను సృష్టించినతరుణాత, డబ్బు మంజూరు అవడం, మందులు సరఫరా అవడం వుంటేది. ఇప్పుడు ఏమీ లేదు. ఆ పోస్టులను ఎక్కడయినా తరలించారా? మందులు లేవు.

మిష్టరు స్పీకర్ :— ఇది మలకపేటకు సంబంధించిన ఆయుర్వేద ఆసుపత్రి గురించి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 15 పడకలు కలిగిన ఒ.సి. రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ వున్నటువంటి ఆసుపత్రి అది. దాన్ని మార్చారు. 15 పడకల ఓ.పి. దానిని మార్చకుండా ఆక్కడే వుంచడానికి హామీ యిస్తారా?

డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— చార్మినారు ఆసుపత్రికి రీసర్చ్ యూనిట్ వున్న ప్రదేశానికి 8 కి.మీ. దూరం వుంటుంది. దగ్గరలో సెయిదాబాదులో వేరే ఆయుర్వేద డిస్పెన్సరీ వుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 15 పడకలు కలిగిన మార్చినటువంటి ఈ ఆయుర్వేద యూనిట్ మలక్‌పేటకు ఎక్కువ దూరంలో లేదు. అందువల్ల మార్చవలసిన అగత్యం ఏమివచ్చింది?

(జవాబు లేదు)

Rachakonda Forest

*107-Q.—Sarvasri N. Raghava Reddy (Nakrekal) and A. Lakshminarayana (Miryalaguda):— Will the Minister for Forests be pleased to state :

(a) whether it is a fact that the Rachakonda Forest in Nalgonda district is being destroyed;

(b) if so, the steps taken by the Government to prevent it; and

(c) the action taken against the authorities that are responsible for the same ?

రోడ్డు రవాణా శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి (అటవి శాఖ మంత్రి తరుపున:—

1) నల్గొండ జిల్లాలోని రాచకొండ అడవిలో కొన్ని చెట్లు కొట్టివేయడం జరిగింది.

2) కేసులను నమోదుచేసి, రూ.1 రుసుము వసూలు చేయడం జరిగింది.

3) చెట్లు కొట్టివేయడానికి సిబ్బంది బాధ్యులు కాదని కనుగొన్నందున వారిపై ఎట్టి చర్య తీసుకోలేదు.

శ్రీ ఎ. లక్ష్మినారాయణ :— రాచకొండ అడవులలో మొత్తం ఆఫీసర్లు కంట్రాక్టర్లతో మిలాఖత్ అయి అడవి సంపదనంతటిని అమ్ముకుంటున్నారు. ప్రధానంగా మార్చిలో అక్రమంగా కలప రవాణా చేస్తుండగా అక్కడున్న ఫారెస్టర్స్ రిపోర్టుచేశారు. దానిపై ఇంతవరకు ఏమి చర్యలు తీసుకొన్నారు?

శ్రీ కె జానారెడ్డి :— అటువంటి సమాచారము అందిన మొదట్లోనే విచారణ జరిపించడం జరిగింది. అధికారుల కాల్యూజన్ జరుగలేదు అని ఇప్పటివరకు జరిపిన విచారణలో తేలింది. ఇంకా ఏమయినా ఆరోపణలు వున్నట్లయితే, వాటిని కూడా చూడ మని నిన్ననే అటవిశాఖ అధికారికి ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. ఇంకా ఏమైనా సత్యాల దగ్గర సమాచారమంటే ఫరదర్‌గా ఎంక్వయిరీ చేయించడానికి చర్యలు తీసు కుంటాము.

శ్రీ ఎన్. విజయరామరాజు (నగరు) :— విచారణ ఎవరిద్వారా జరిపించారు? డిపార్టుమెంటుద్వారా ఎంక్వయిరీ చేయిస్తే, అప్పుడు సంబంధించిన ఆఫీసర్లను షీల్డు

చేయాలానికి వీలుంటుంది. కనుక జుడీషియల్ ఎంక్వయిరీ చేయిస్తారా? అక్రమ రవాణా యంతయూ డిపార్టుమెంటు ఆఫీసర్లద్వారా జరుగుచున్నది. కనుక సి.బి.సి. ఐ.డి. ద్వారా నైనా ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ కె. జానారెడ్డి :— కేసు యొక్క పరిస్థితిని దానియొక్క ఆవశ్యకతను బట్టి విచారణ జరిపించడానికి అభ్యంతరము లేదు. ఇప్పటివరకున్న నియమ నిబంధనల ప్రకారం ఆఫీసర్లద్వారానే ఎంక్వయిరీ జరుగుచున్నది. కేసుయొక్క పరిస్థితిని బట్టి ఎక్కువగా విచారణ జరిపించాలంటే సి.బి సి. ఐ.డి. ద్వారా చేయడానికి అభ్యంతరము లేదు. అది కేవలం చిన్న ఆడవి. పెద్ద పెద్ద చెట్లు ఏమీ లేవు.

మిస్టర్ స్పీకర్ :— అక్కడ ఫారెస్టు వుందా?

శ్రీ కె. జానారెడ్డి :— రాచకొండ ఆడవులు అక్కడ ఒక పొయిలోకి పనికి వచ్చే కట్టె దొరుకుతున్నది. అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని, వెంట వెంటనే కేసులు పెట్టాము. నెల రోజుల్లో 9 బండ్లను పట్టుకొని కేసులు పెట్టాము. అధికారుల కాల్యూజన్ వున్నట్లు సభ్యుల దగ్గర ఆధారాలుంటే, నాకు పంపితే చర్యలు తీసుకొంటాను

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— పట్టుబడిన కలప మొత్తం విలువ ఎంత వుంటుంది?

శ్రీ కె. జానారెడ్డి :— దొరికిన వాటిని పట్టుకొని కాంపౌండు ఫీజు వసూలు చేస్తున్నాము. మొత్తం 1983-84లో రూ. 17,384 1984-85లో రూ. 1,200 కాంపౌండు ఫీజు వసూలు చేశాము వచ్చిన ఆరోపణలు ఎప్పటికప్పుడు విచారణ జరిపాము. అక్కడున్నవి జామ, చింత, కుంకుడు వివిధరకాలచెట్లున్నవి. వేటనైతే తొలగించారో,

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— కాంపౌండు విలువ కాదు నేను అన్నది. కలప యొక్క మొత్తం విలువ ఎంత? (జవాబు లేదు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ముషీరాబాదు) :— అడవులను ధ్వంసము చేశారని అంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే యిది జరిగిందని అక్కడివారంటున్నారు, ప్రభుత్వం యేమి చర్య తీసుకొంది? చర్యలు యింకనూ తీసుకోకపోతే, కఠినమయిన చర్యలు తీసుకొంటారా?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్ష, యింతకుముందే సమాధానమిచ్చాను. అధికారుల ప్రమేయం వున్నట్లు మా విచారణలో తేలలేదు. అంతవల్ల అధికారులపై చర్య తీసుకొనే ప్రశ్న వుత్పన్నం కాదు. అంతర్జతంగా కొద్ది రోజుల క్రితం యింకొక ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయాలని కోరినాము. సభ్యులు చెప్పినట్లుగా, యింకా విచారణచేసి

వారి దగ్గర యింకా ఆధారాలుంటే ఆ ప్రాంత ప్రజల ద్వారా తెలుసుకొని, ఒకవేళ ఆధికారుల కొల్యూజను వుంటే చర్య తీసుకొంటాము. ఇది పెద్ద ఫారెస్టు కాదు. వంటచెరుకు నకు పనికివచ్చే కర్ర కలదు. కొద్ది రోజులలో డిఫెన్స్ వారికి అప్పచెప్పే పరిస్థితిలో వుంది.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :— రాచకొండ ఆడవులనుండి హైదరాబాదుకు సప్లయి అయ్యేది చింతచెట్టుకు సంబంధించిన కర్ర. అక్కడ చింతచెట్లు బాగా వున్నాయి. రాచ కొండ నల్గొండ జిల్లాలోనిది. సి.పి.ఐ. కార్యకర్తలు ఆక్కడకు వెళ్ళినపుడు అధికారులు మమ్ములను పిలిచి, ఒక మహాసభను కూడా పెట్టడం జరిగింది. కాని మా కార్యకర్తలు ఒకసారి కొందరిని పట్టుకుంటే కంట్రాక్టర్లు మా కార్యకర్తలతో తిరుగుబాటు చేశారు. తరువాత అక్కడ కేసు విత్‌డ్రా చేశారు. అక్కడ ఈ కర్రను సంస్థానారాయణపురం ప్రధాన దారిలో యీ అక్రమ రవాణా జరుగుతున్నది. అక్కడ చౌకీదారులు గానీ, అధి కారులు గాని లేరు. అక్కడొక అడవి శాఖను ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— నేను చెప్పాను, సీతాఫల చెట్లు, కుంకుడు చెట్లు, చింత చెట్లు అనేక రకాల చెట్లు ఉన్నాయి. వీటి అన్నిటిని కూడా 5, 10 సంవత్సరాలుగా గిరిజన కార్పొరేషన్‌వారికిస్తే కేవలం రు. 9,507 మాత్రం 5 సంవత్సరాలకు లీజ్‌గా ఇచ్చారు. 1985-86 వరకు కూడా ఇచ్చాము. వారు సక్రమముగా నిర్వహించడం లేదనే ఉద్దేశముతో కేసు పెట్టి అప్పజెప్పడానికి సహాయపడిన సీతాఫల సహకార సంస్థ వారికి 1985-86 కి ఇవ్వడానికి ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది. అది అంగీకరించవలసిన అవసరం ఉంది. కాని ప్రధానమైన విషయం ఏమిటంటే ఈ మధ్య డిఫెన్స్ వారికి అప్పచెపుతున్నారని విషయం ఆ ప్రాంత ప్రజలలో వ్యాపించింది. అందుచేత ఇక ఎలాగు ఇది అయిపోతుందనే ప్రతి ఊరు వారు ఈ అడవిమీద పడే పరిస్థితి వస్తున్నది. అందుకని మొన్న 9 ఖండ్లను సీతాఫల సహకార సంస్థ సహా యంతో పట్టుకొని పోలీసు స్టేషనులో పెట్టడం జరిగింది. చాలా ఉధృతంగా దాడులు చేయిస్తున్నాము, ఇంకా చేయిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ రాచకొండ దుర్గం అనేది చాలా చారిత్రకమైన ప్రసిద్ధి గాంచినది. అసలు దీనిలో చింతచెట్లు ఆనాడు కోటమీద దాడి చేసిననాడు చింత చెట్లు పెద్ద పెద్దవి ఉండేవి. ఆ పెద్ద పెళ్ళ వృక్షాలను కొట్టుకుపోతున్నారు. మంత్రి గారు చిల్లర చెట్లు ఉన్నాయి అన్నట్లుగా చెపుతున్నారు. ఇప్పుడు ఆ దుర్గాన్ని సంర క్షించడానికి అక్కడ చెట్లు పెంచి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తుందా ? అక్కడ రెండువేల ఎకరాలను భూస్వాములు ఆక్రమించుకొని ఉన్నారు; ఇబ్రహింపట్నం తాలూకాలో. వారిని తొలగించి పండ్ల చెట్లు పెంచడానికి అనువైన ప్రదేశం కాబట్టి వాటిని పెంచుతారా. దానిలో బావులు ఉన్నాయి

శ్రీ కె. జానారెడ్డి :— అడవి భూమిని భూస్వాములు ఆక్రమించుకొని ఉంటే వెంటనే చర్య తీసుకొని ఫారెస్టువారు స్వాధీనం చేసుకోవడం జరుగుతుందనే హామీని ఇస్తున్నాను. అక్కడ ఉన్నటువంటి అన్ని చెట్లను చాలా పకడ్బందీగా కాపాడడానికి ఏర్పాట్లు చేస్తాము. ఇది 12 వేల ఎకరాలు పైన ఉంది. దీనిని డిఫెన్స్ వారికి అప్పచెప్పడానికి వీలుగా అనుమతి కొరకు సెంట్రల్ గవర్నమెంట్ దగ్గర ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది చారిత్రాత్మకమైన కట్టడం. దీనిని డిఫెన్స్ వారికి ఇవ్వడానికి వీలులేదు. చారిత్రాత్మక కట్టడాలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.

శ్రీ కె. జానారెడ్డి :— కట్టడాన్ని భద్రతంగా రక్షించవలసినది ఏదైతే ఉందో అది పరిశీలిస్తాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (ముషీరాబాద్) :— మంత్రిగారు అసలు అధవే లేదు అంటున్నారు. చింతచెట్లు, నర్లింగచెట్లు. రావిచెట్లు, జామచెట్లు ఇట్లాంటివి ఉన్నాయి అంటున్నారు. ఇది అడవి కాదన్నది సమాధానంకాదు. 12 వేల ఎకరాల భూమి. ఇందులో చారిత్రాత్మక కట్టడాలు ఉన్నాయని వాటిని రక్షించాలని రాఘవ రెడ్డిగారు ఎప్పాయ. మిగిలిన వేస్ట్ లాండ్‌కు అసలు మీరు అడవి లేదంటున్నారు కదా ఇంత పెద్ద ఎస్టాబ్లిష్‌మెంట్ ఎందుకు ? లాండ్‌లెస్‌పూర్ భూమి కావాలని అంటున్న వారికి ఇవ్వడానికి దీనిని ఎందుకు ప్రిఫర్ చేయకూడదు ? లేకపోతే దీనిపైన ఇంత ఎస్టాబ్లిష్‌మెంట్ ఎందుకు పెట్టాలని సూటిగా అడుగుతున్నాను. ప్రజలను. హింసించే పాయింట్ ఉంది.

Opening of new Courts

104—

*703-Q—**Sarvasri R. Chenga Reddy(Nagari), Ch. Vidyasagar Rao A. Narendra (Himayat Nagar) and Baddam Bal Reddy :— Will the Minister for Law and Courts be pleased to state :**

(a) whether it is a fact that the Government have decided to open 15 new Munsif Courts in this year in our State ; and

(b) if so, where and when ?

న్యాయ, న్యాయస్థానాలశాఖ మంత్రి (శ్రీ జి. రాజేశంగౌడ్) :—

(ఎ) కాదండీ!

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— తాలూకా లెవల్లో మేజస్ట్రీట్ కోర్టులు వున్నాయి. ఇప్పుడు మండలాలు ఏర్పడ్డాయి. బ్రిటిష్‌వారి కాలములో మున్సిఫ్ కోర్టులు ఏర్పడ్డాయి. మండలాలు ఏర్పడ్డాక ప్రజలకు సన్నిహితంగా వుండడానికి మండలాలలో ఏమైనా కోర్టులు ఏర్పాటు చేస్తారా ? ఇప్పుడు మేజస్ట్రీట్ కోర్టులు ఖాళీగా వున్నాయి. దానివల్ల ఒరిజినల్ సూట్స్, క్రిమినల్ కేసులు పెండింగులో చాలారోజులు వున్నాయి. స్టాఫ్‌ని పోస్ట్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోందా ?

శ్రీ రాజేశంగౌడ్ :— మండలాలు ఏర్పడిన తరువాత తెలుగుదేశం ప్రభుత్వం కోర్టులు గ్రామాలకు దగ్గరగా వుండాలనే విషయం త్వరితముగా ఆలోచిస్తోంది. దీనిగురించి హైకోర్టుకు కూడా వ్రాయడం జరిగింది. మూడుకాని, నాలుగు కాని మండలాల పరిధిలో కోర్టులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆలోచన వుందని మనవి చేస్తున్నాను. మున్సిఫ్ మేజస్ట్రీట్స్‌ను అప్పాయింటుచేసి ఆర్డరు పంపించడం జరిగింది. 21-8-85న జి.వో తీయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— నేను నరేంద్రగారు కలసి స్పెసిఫిక్ క్వచ్చన్ వేశాము. శ్రీకాకుళము జిల్లా పొందూరులో ఒక మున్సిఫ్ కోర్టు పెట్టడానికి అవకాశం ఉందని ఏర్పాటు చేయమని వారికి ఎన్నో సార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది దానికి అస్యూరెన్స్ ఇవ్వడం కూడా జరిగింది. మా క్వచ్చన్ స్పెసిపిక్‌గా ఉంటే తావు లేదని జవాబు ఇవ్వబడి ఆ ప్రశ్నకు మా పేర్లు ఏడ్ చేయబడ్డాయి. ఈ పొందూరులో మేజిస్ట్రీట్ కోర్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా?

శ్రీ జి. రాజేశంగౌడ్ :— మండలాలు ఏర్పడిన తరువాత జూరిస్‌డిక్షన్ విషయంలో పోలీసు స్టేషన్స్‌లో కేసుల ప్రకారం మూడు నాలుగు మండలాల పరిధిలో కోర్టు ఏర్పాటు చేయడానికి ఇప్పుడు పరిశీలిస్తున్నాము. ఇప్పుడు విడిగా కోర్టులో ఏర్పాటు చేసే .....

Mr. Speaker :— Specific question whether you are going to open Court there or not.

శ్రీ జి. రాజేశంగౌడ్ :— మండలాల పరిధి హైకోర్టు మాకు తెలిసిన తరువాత ఏర్పాటు చేసే అవకాశం పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు :— సెవరల్ రిప్రజంటేషన్స్ ఇచ్చాము. క్వశ్చన్ కూడా ఇచ్చాము. అది ఏమైనా ఉందా?

శ్రీ జి. రాజేందర్‌గౌడ్ :— మీరు చేసిన క్వచ్చన్ నాకు సర్క్యులేట్ కాలేదు.

Sri Ch. Vidyasagara Rao : we have given a specifci question on this subject and unfortunately, it was added to this question. you Please postpone the question.

Mr. Speaker : You ask for separate question. I will allow it.

శ్రీ ఎ. నరేంద్ర :— మేము స్పెసిఫిక్‌గా అడిగాము. ప్రశ్న స్వరూపం మార్చి యాడ్ చేశారు. దీని పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker : If you want to ask for any further Clarification, you put a separate question. He will find out the correct answer. The postponement of question does not arise.

శ్రీ డి ఓనమల్లయ్య (ఇందుర్తి) :— తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కోర్టులు పెడతామన్నారు. కొన్ని తాలూకాలలో భవనాలు తీసుకున్నారు. వాటిని ఏమి చేశారు ?

శ్రీ జి. రాజేశ్వర్‌గౌడ్ :— తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాదాపు 100 కోర్టులు మంజూరు చేయడం జరిగింది. 1981-82 లో 409 కోర్టులు వుంటే ఇప్పుడు 606 పని చేస్తున్నాయి. మండల్స్ ఏర్పడిన తరువాత జ్యూరిస్డిక్షన్ హైకోర్టు ఫిక్స్ చేయాలి కాబట్టి వారిని కోరడం జరిగింది. వారి నుండి సమాధానం వచ్చిన తరువాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

Sarkaria Commission

105—

*213-Q.— Sri K. Nageswara Rao (Kottagudem) : — wil the Chief Minister be pleased to state :—

(a) whether it is a fact that the Sarkaria Commission on Centre-State relations has sent a questionnaire to the state Government ; and

(b) if so, whether the state Government have furnished their reply to the said questionnaire?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు :—

(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

శ్రీ కె. నాగేశ్వరరావు :— మనం పంపిన సమాధానానికి వారు సమాధానం పంపారా ? వారు పంపితే దానిని మన హౌస్‌ముందు పెడతారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :— వారు పంపిన ప్రశ్నావళికి మనం సమాధానం పంపించడం జరిగింది. ప్రశ్నావళిలో వున్న విషయాలన్నీ రహస్యంగా, గోప్యంగా వుంచాలని సర్కారియా కమీషన్‌వారు సూచించడంవల్ల వాటిని బయటపెట్టటం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పరంగా ఒక మెమొరాండం స్టేట్, సెంట్రల్ రిలేషన్‌షిప్ గురించి వారికి పంపడం జరిగింది. అవసరమనుకుంటే దానిని టేబుల్‌మీద పెడతాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ప్రభుత్వంవారు సమర్పించిన మెమొరాండంలో కేంద్ర రాష్ట్ర వనరుల పంపకం, చాలా త్వరితగతిని అభివృద్ధి చెందటానికి కార్పొరేషన్ టాక్స్‌లో మనకు కేంద్రం ఇవ్వడం లేదుకదా, దానిని గురించి అడిగారా ? ఋణాలు తీసుకునే అధికారం మనకు లేదుకదా, దానిని గురించి అడిగారా ? పబ్లిక్ డెట్స్ తీసుకునేదానికి కేంద్ర ప్రభుత్వం మనకు అనుమతి ఇవ్వడం లేదుకదా, దానిని గురించి అడిగారా ? మన రాష్ట్ర వనరులను పెంచటానికి ఏమి అడిగారు ?

శ్రీ ఎన్.టి. రామారావు :— ప్రత్యేకంగా మెమొరాండంలోనేగాక ఆర్థికమంత్రి గారిని నేను కలుసుకుని కూడా ఈ విషయాలు ప్రస్తావించడం జరిగింది. స్టేట్ సెంట్రల్ రిలేషన్‌షిప్ గురించి మెమొరాండం ఇచ్చామని మనవి చేశాను. దానిని టేబుల్ మీద పెడతాను, కావాలంటే వివరాలు చూసుకోవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కేంద్రం తన లోటు బడ్జెట్టును పూడ్చుకోటానికి కొత్త నోట్లు ప్రింట్‌చేస్తూ రాష్ట్రాలకు ఓవర్ డ్రాఫ్ట్ నిలుపు చేసిందికదా, దానికి నిరసన తెలియచేస్తూ సర్కారియా కమీషన్‌కు సూచించారా ?

మిస్టర్ స్పీకర్ :— దిస్ క్వశ్చన్ డజ్ నాట్ ఎరైజ్, ఐ అయాం గోయింగ్ టు నెక్స్ట్ క్వశ్చన్

2 Rupees kg. Rice Scheme

106—

*17-Q.—**Sarvasri A. Narendra (Himayatnagar), N. Indrasena Reddy (Malakpet), Ch. Vidyasagar Rao (Metpalli) and R. Ravindranath Reddy (Alampur):—** Will the Chief Minister be pleased to state :

(a) the quantum of rice procured by the Government under the scheme for supply of Rs. 2/- per Kg. to the poor during 1984-85;

(b) the subsidy given by the Central Government in the shape of currency for the said scheme; and

(c) the amount spent by the State Government on the scheme during 1984-85 ?

(శ్రీ ఎన్. టి. రామారావు)

ఎ. భారత ఆహార సంస్థ సెంట్రల్‌పూల్ కోసం 1984-85 పంట సంవత్సరంలో 11-7-1985 నాటికి 16 లక్షల, 89 వేల, తొమ్మిది వందల ఏడు టన్నుల బియ్యం సేకరించింది. ఇందులో ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షల బియ్యాన్ని తిరిగి ఇస్తుంది. 11-7-1985 నాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ సంప్రదింపుల ద్వారా నిర్ణయించిన ధరలకు 9 లక్షల, 28 వేల, ఏడు వందల తొంభై ఆరు టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసింది

బి. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం నగదు రూపంలో ఎటువంటి సబ్సిడీ ఇవ్వడంలేదు.

సి. 1984-85 సంవత్సరానికి సబ్సిడీ క్రింద రూ. 164 40 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా, కాగా ఇందులో వాస్తవంగా విడుదల చేసిన మొత్తం రూ. 136.93 కోట్లు.

శ్రీ ఎ. నరేంద్ర :— సదరు పథకానికి నగదు రూపంలో ఇవ్వలేదన్నారు ? ఏ రూపంలో కేంద్రం రాష్ట్రానికి ఇచ్చింది.? ఎంత సబ్సిది ఇచ్చింది ? మన రాష్ట్ర బడ్జెటుతో మన రాష్ట్రప్రభుత్వం 136-93 కోట్ల రూపాయలు పెచ్చించిందని అన్నారు. దానివల్ల మన ప్రగతికి అవరోధం ఏమైనా కలిగిందా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— కేంద్రప్రభుత్వం నగదుగా ఏమీ ఇవ్వడం లేదని మనవి చేశాను. కాని సెంట్రల్‌పూల్ నుండి 10 లక్షల టన్నుల బియ్యాన్ని ఈ పథకం క్రింద వాడుకోటానికి అనుమతిస్తుందని మనవి చేశాను. రవాణా కాని వ్వండి, హ్యాండిలింగ్ చార్జీలు, కానివ్వండి మిగిలిన వాటికోసం మన దేశ వ్యాప్తంగా సగటున క్వింటాల్‌కు 60 రూపాయలు కేంద్రప్రభుత్వం సబ్సిడి ఇచ్చినట్టు ఉద్ధారణ అవుతుంది. ఈ విధమైన సహాయం కేంద్రప్రభుత్వం నుండి ఈ పథకానికి అంద చేయబడుతున్నది,

శ్రీ ఎ. నరేంద్ర :— కేంద్రం పదిలక్షల టన్నులు ఇస్తున్నప్పుడు మన ప్రభుత్వం ఎంత వెచ్చిస్తున్నది ? ఎంత సేకరిస్తున్నది ?

శ్రీ ఎన్. టి. రామారావు :— మన రాష్ట్రానికి ఎన్. సి, ఎన్. టి, పెనుక బడిన వర్గాలకు ఇచ్చేది కాని, రెండు రూపాయల చొప్పున ఇచ్చేది కాని మన అవసరాలకు కావలసిన బియ్యం ఫుమారు సంవత్సరానికి ఇరవై రెండున్నర లక్షల టన్నులు. మనం సెంట్రల్‌పూల్ క్రింద వసూలు చేసేది సుమారు 18 లక్షల టన్నులు. దానిలో పదిలక్షల టన్నులు ఈ పథకం కంద్ర మనలను వాడుకోనిస్తున్నారు. పన్నెండున్నర లక్షలు ఓపెన్ మార్కెట్‌లో కొంటున్నాము. దానిక్రింద ఆ మొత్తం ఖర్చవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— కేంద్రప్రభుత్వం ఇచ్చే పది లక్షలు ఎస్. సి. ఐ. రేటుకు ఇచ్చిందా లెక రెండు రూపాయలు కె. జి. లెక్కన ఇచ్చిందా ? ఆ సబ్సిడి ఎవరు భరిస్తున్నారు ?

శ్రీ ఎన్. టి. రామారావు :— మనం కె. జి. రెండు రూపాయలకు యిస్తున్నాము. కాని మనకు కేంద్రం యిచ్చే పది లక్షలు కూడా ఆ ధరకు మనకు సంక్రమించడము లేదు. మనకు మూడు రకాల బియ్యం, ముతక రకం, మధ్య రకం, మేలు రకం అని సప్లయి చేస్తున్నారు. మనకు యిచ్చే పది లక్షల బియ్యం వివరాలు తెలుపుతాను. ఒక లక్ష టన్నులు ముతకరకం బియ్యం, నాలుగు లక్షల టన్నులు మధ్యరకం బియ్యం, ౫ లక్షల టన్నులు నాణ్యమైన బియ్యం, మనకు సప్లయి చేస్తున్నారు. ముతక బియ్యం లక్ష టన్నులకు ట్రాన్స్‌పోర్టు ఖర్చులు కలిపి మనకు క్వింటాల్ ధర 208 రూపాయలు పడుతున్నది. మధ్యరకం బియ్యం 220 రూపాయలు క్వింటాల్‌కు చెల్లించవలసి వస్తున్నది. మేలు రకం బియ్యంకు క్వింటాల్‌కు 235 రూపాయలు చెల్లించవలసి వస్తున్నది. ఈ పది లక్షల టన్నులు బియ్యం కూడా కిలో రెండు రూపాయలకు దొరకడం లేదు. అన్ని రకాల బియ్యానికి ఫుసం ఆదనంగా చెల్లించవలసి వస్తున్నది. ఓపెన్ మార్కెటులో కొనే పన్నెండున్నర లక్షల టన్నుల

కూడా క్వింటాల్ 250 రూపాయలకు కొనవలసివస్తున్నది. ఈ విధంగా మనం 164, 165 కోట్ల రూపాయలు సుమారుగా దీనికి ఖర్చు పెట్టవలసివస్తున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— ఎఫ్.సి.ఐ. సివిల్ సప్లయిస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సప్లయి చేస్తున్నది ఒక కేటగిరి మన స్టేటు గవర్నమెంటు డైరక్టుగా కొంటున్నది రెండవ కేటగిరి ఆని రెండు కేటగిరిల ద్వారా మనం బియ్యం కొంటున్నట్లు మఖ్యమంత్రిగారు తెలిపారు. వాటి ధర ఎంత? రెండింటికి వున్న తేడా ఎంత?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆదే మనవి చేశాను ఒక లక్ష టన్నులకు క్వింటాల్ 208 రూపాయల చొప్పున, 4 లక్షలు క్వింటాల్ 235 రూపాయల చొప్పున 5 లక్షల టన్నులు క్వింటాల్ 235 రూపాయల చొప్పున మిగిలింది ఓపెను మార్కెటులో క్వింటాల్ 250 రూపాయల చొప్పున కొనవలసి వస్తున్నదనీ, మనం సప్లయి చేస్తున్నది క్వింటాల్ 200 రూపాయల చొప్పున కనుక మనకు సుమారు మొత్తం 165, 166 కోట్ల రూపాయలు ఖర్చు ఆవుతున్నదని మనవిచేశాను.

శ్రీ ఆర్ రవీంద్రనాథరెడ్డి (అమలాపురం) .— సబ్సిడి బియ్యం మీద 186 కోట్లు ఖర్చుపెడుతున్నట్లు చెప్పారు. ఇది చాలాపెద్ద మొత్తం ఆయితే చాలా భాగం బ్లాక్ మార్కెటులోకి వెడుతున్నది. హోల్ సెల్ డీలర్‌నుండి ఎఫ్.సి.ఐ.కి వెళ్ళి బ్లాక్ మార్కెటు లోకి బియ్యం వెడుతున్నాయి. దీనిపై చర్య తీసుకోటానికి స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేస్తారా?

మిస్టరు స్పీకరు :— ఐ యామ్ నాట్ ఎలాపింగ్ సచ్ క్వశ్చన్స్.

శ్రీ సి నచ్చిరెడ్డి (మక్తల్) :— మార్కెటు రేటు 300 రూపాయలు వున్నప్పుడు మనం తక్కువ రేటుకు కొంటున్నామంటే ఆ నష్టం రైతుకు వస్తున్నది. ఈ భారం రైతాంగంమీద పడుతున్నదికదా ...

మిస్టర్ స్పీకర్ :— ఇట్ ఈజ్ ఎ పాలసి మేటర్.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఓపెన్ మార్కెటులో మూడువందల రూపాయలు వుంది. కాని ప్రభుత్వం రెండువందల ఏబయి రూపాయలకి కొంటున్నప్పుడు ఆ నష్టం రైతు భరిస్తున్నాడు కదా.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్ష, నర్సిరెడ్డిగారు అడిగినది పర్టినెంట్ క్వశ్చన్, దానికి సమాధానం రాకపోతే ప్రజలు మరోవిధంగా అర్థం చేసుకుంటారు. కనుక ముఖ్య మంత్రిగారు దీనిని క్లారిఫై చేస్తే బాగుంటుంది.

Mr. Speaker :— I followed what Mr. Narsi Reddy said. It may be a pertinent question in one context.

Sri N Narasimha Reddy :— Sir, one point....

(Interruptions)

అధ్యక్షా, మాకు సమాధానం యిప్పించాలి.

మిస్టరు స్పీకరు :— చెప్పిస్తాను. మీరు కూర్చోండి. You are not in the list. Please sit down. I do not allow eveybody to speak.

(Interruptions)

You do not dictate me. It is not proper. I will allow you. Do not plead for others.

శ్రీ ఎన్ నర్సింహారెడ్డి :— మేము డిక్టేటు చేయటం లేదు, మీరు న్యాయం చేయాలి. ప్రతిసారి అన్యాయం చేస్తున్నారు. అన్యాయం చేస్తే ఎట్లా?

మిస్టరు స్పీకరు :— అన్యాయం జరుగదు. ఎటువంటి అన్యాయం జరుగనివ్వను అన్యాయం జరిగే సమస్య లేదు యీ సభలో I will not allow any such thing

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :— అధ్యక్షా, తమకు ఒకటి మనవి చేయ దలచుకున్నాను తమరిని ఆడ్వయిజు చేయడం కాదు, మిమ్ములను డిక్టేటు చేయడంకాదు. ప్రశ్న వేసిన సందర్భములో కొన్నిసార్లు కాస్త డైరక్టు, యిండైరక్టుగా దానిని రిలేటు అయిన ఉప ప్రశ్నలు సహజంగా వస్తాయి. ఇప్పుడు నర్సింహ్మారెడ్డిగారు అడిగింది యీ భారం రైతుల మీద పడుతుందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అనేది, అది రిలవెంటు అవుతుంది. ఆయితే మంత్రిగారు చెప్పాలి. యజమానుల నుండి ప్రొక్యూర్ చేస్తున్నారు, రైతులకు యిట్లా నష్టం వస్తున్నది యిట్లా పూడుస్తామనేది వారు చెబుతారు. స్ట్రిక్‌గా చూచినప్పుడు కొద్దిగా అటు యిటు వుండాలి-డైరక్టుగా రిలేటు అయిన ప్రశ్నలు వస్తాయి.-తప్పనిసరిగా సమాధానాలు యిప్పించాలి.

మిస్టరు స్పీకరు :— ఓంకారు గారు, మీరు చాలా ఎక్స్‌పీరీయన్స్ లెజిస్లేటరు నేను భిన్నంగా మాట్లాడేది లేదు.... ....

శ్రీ యం. ఈరన్న (ఆలూరు) :— అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మిస్టరు స్పీకరు :— మీ అవేశం అందరికి వుంది. స్పెసిపిక్ పిగర్సు ఆడిగారు. వారు డిటేల్డుగా చెప్పడం జరిగింది. If we go on allowing all the

supplementaries on every thing, we will not be doing justice.

శ్రీ యం. ఓంకార్ :— అన్ని అట్లా రాపు. ఇది మాత్రం దానికి రిలేట్ అయి వున్న క్వచ్చన్.

శ్రీ ఎన్.టి. రామారావు :— అధ్యక్షా, దీని విషయములో, రైతుల నుండి ఏమీ కూడ బలవంతంగా తీసుకోవడం లేదు. ప్రత్యేకంగా యీనాడు రైతు సంక్షేమాన్ని లక్ష్యించే ప్రభుత్వం, రైతు బాగుండాలని కోరే ప్రభుత్వం గాబట్టి మిగతా పంటలకు ఏ విధ గా ప్రోత్సాహం యిస్తున్నదనే సంగతి అందరికి తెలుసు. ప్రత్యేకంగా ధాన్యానికి పది రూపాయలు ఎక్కువ యిచ్చి కో ఆపరేటివ్స్ ద్వారా కొంటున్నారు గాని రైతులను వత్తిడి చేయడం గాని ఒక లెవీ ధాన్యం యిప్పించడం గాని జరుగలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ముఖ్యమంత్రిగారు రైతుల పట్ల తమ సానుభూతిని తెలిపారు. రైతులను పూర్తిగా వ్యాపారస్తులకు, మిల్లర్లకు వదిలిపెట్టి రైతులనుండి కారు చౌకకు ధాన్యాన్ని కొనే పద్ధతిన, రైతుకు గిట్టుబాటు ధర లేని విధంగా మధ్యవర్తులు వ్యవహారం చేస్తున్నారు. మధ్యదళారీలు, వ్యాపారస్తులు రైతుల నుండి కారు చౌకకు కొని మీకు లెవీ పెడుతున్నారు. దానిని మీరు తీసుకువచ్చి ఖర్చు పెడుతునారు, రెండు రూపాయలకు కిలో యిస్తున్నారు, సంతోషం. దీనివల్ల, ప్రత్యక్షంగా దేశవ్యాపితంగా యీ ప్రొక్యూర్‌మెంట్ వల్ల మిల్లర్లకు వదిలిపెట్టడం వల్ల యీ బరువు 160 కోట్లు కాదుగదా 160 వేల కోట్ల వరకు పడుతున్న విషయము అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రైతుల మీద భారం పడుతుంది. వాడికి రక్షణ లేదు, వాడు దరిద్ర రేఖ క్రిందకు పోతున్నాడు. రైతు రక్షణ దృష్టిలో పెట్టుకొని చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :— రైతుల నుండి ధాన్యాన్ని బలవంతంగా తీసుకోవలసిన అవసరం లేదు, బలవంతంగా తీసుకోవడం జరుగలేదు, బలవంతంగా రైతులు యివ్వవలసిన అవసరం లేదు. ఎప్పుడైనా అదర్శవంతమైనటువంటి విధానం వుండాలంటే ఉత్పత్తిదారులకు వినియోగదారులకు మధ్యన దళారీలు వుండకూడదు. కాని యీనాడు అటువంటి సదుపాయాలు లేవు, గోడవున్స్ లేవు, మర ఆడించే విధానం కూడ పూర్తిగా అవలంభించడ లేదు. దాని కొరకే తెలుగు దేశము ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఎప్పుడైనాసరే, ధాన్యం ఆడించడం. బియ్యం సప్లయి చేయడం కూడ

ప్రభుత్వపరంగా తీసుకున్నప్పుడు గాని సంక్షేమపరమైనటువంటి విధానం రూపొందిస్తే రైతులకు ఇంకొక పది రూపాయలు ఎక్కువ ఇచ్చే అవకాశం కలగదని మనవి చేస్తున్నాను. అయినా ఇవాళ్టి వున్నటువంటి పరిస్థితులనుబట్టి రైతులకు పూర్తిగా మద్దతు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈనాడు మార్కెట్‌లో వున్న ధాన్యం ధర ఎక్కువగా వుంది, తక్కువ లేదు. గిట్టుబాటు ధరకు ఆనుకూలంగా వుందని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా రైతులను ఇబ్బంది పెట్టుకొనడం లేదని మాట వాస్తవం అయినా రైతులు తమ పంటను అమ్ముకోవాలనుకున్నప్పుడు మార్కెట్‌లో ధరలు లేని పరిస్థితి ఏర్పడుతుంది. ధాన్యాన్ని నిలవ వుంచుకోవాలన్నా వుంచుకోలేని పరిస్థితిలో వారికి వుంది, డబ్బు అవసరం వుండి తక్కువ ధరకే అమ్ముకుంటారు. గత్యంతరం లేక అమ్ముకుంటున్నారు. మన మార్కెటు పరిస్థితులు అట్లా వున్నవి. హార్వెస్టు సీజనులో రైతులవద్ద ధాన్యం వచ్చినప్పుడు సప్లయి ఎక్కువగా వుండి ధరలు పడిపోతున్నవి. నూటికి ఒకరు ఎవరో పెద్ద రైతు ఆ సమయములో ధాన్యాన్ని నిలవచేసుకుచే పరిస్థితులలో వుంటాడు. కాని సామాన్య రైతులకు అటువంటి పరిస్థితు లేదు. దానివల్ల మిల్లర్లు, మిడిల్‌మెన్ లాభాలు పొందుతున్నాను. రైతుకు ఏ మాత్రం గిట్టుబాటుధరలేదు. మార్కెటింగ్ పరిస్థితిని మెరుగుపరిచి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేట్లుచేయాలి బలవంతంగా కొనడం లేదనేది సమాధానం కాదు.

శ్రీ ఎన్ టి. రామారావు :— ఈనాడు ధాన్యం ధర క్వింటాలు 150 నుండి 165 రూపాయల వరకు వుంది, అనుకూలమైన ధర చెప్పాను గాని యిదే మంచి ధర అని చెప్పలేదు. ముఖ్యంగా బాగారెడ్డిగారు సూచించినట్లుగా జరుగాలంటే. ఇవాళ మండలిని రాజ్యాంగ విధానములో ప్రతి మండలములో మార్కెటుయార్డు నిర్మాణం చేయాలి. గోడవున్ కట్టాలి. పేద రైతుు ధాన్యాన్ని నిలవ చేసుకోవానికి ఏర్పాటు చేసి బ్యాంకుల నుండి రుణాలు తెప్పుకొని అనువైన ధర వచ్చినప్పుడు వారు అమ్ముకునే వసతి కల్పించాలి. అదే ప్రభుత్వ ధ్యేయం. ఆ విధానానికి తప్పకుండా కృషి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ నరేంద్ర :— రైతులకు గిట్టుబాటు ధర వుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏ మాత్రం గిట్టుబాటు ధర లేదని రాఘవరెడ్డిగారు చెప్పారు దానిలో ఎవరికి బేదాభిప్రాయం లేదు. క్వశ్చన్ సింపుల్‌గా వుంది. సబ్సిడి ద్వారా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం జరుగుతుందిగదా, దానిపల్ల రైతులకు నష్టం వస్తున్నది, భారం

పడుతున్నది, 1984-85 సంవత్సరంలో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం 9-30 a.m
క్రింద కేటాయించిన బియ్యం ఎంత? అంటే 16 లక్షల 89 వేల చిల్లర టన్నులు అని ఒకసారి చెప్పారు. ఇంకొకసారి 22 లక్షల టన్నులు అవసరం ఉంటుందని ఇంకొకసారి చెప్పారు. అందులేత అసలు 16 లక్షల టన్నులు అవసరమా? 22 లక్షల టన్నులు అవసరమా? 22 లక్షల టన్నులు అవసరం అయితే 16 లక్షల టన్నులు అని ఏవిధంగా సమాధానం చెప్పారు. ఒంగోలులోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి గొడౌన్సులో రెండు కోట్ల రూపాయల విలువగలిగిన బియ్యం పురుగులు పడితే వాటిని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం క్రింద సరఫరా చేస్తున్నమాట వాస్తవమా?

(Interruptions)

Mr. Speaker :— The Chief Minister has already answered the question in detail. ముఖ్యమంత్రిగారు జవాబు ఇచ్చారు.

శ్రీ ఎ నరేంద్ర :— 16 లక్షల 89 వేల చిల్లర టన్నులు అని ఒకసారి చెప్పారు, 22 లక్షల టన్నులు అవసరమని ఇంకొకసారి అన్నారు. ఇందులో ఏది నిజం?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఈ లెక్కలన్నీ ఫజ్లింగుగా వున్నాయి.

శ్రీ ఎన్.టి. రామారావు :— దీనికి సంబంధించి సమాధానం ముందే చెప్పాను. అయినా గౌరవనీయులైన సభ్యులు తిరిగితిరిగి మళ్ళి అడుగుతున్నారు. 16 లక్షల పైచిలుకు టన్నులు సెంట్రల్ లెవిక్రింద వసూలు చేస్తున్నారు. మనకు 10 లక్షల టన్నులు ఇస్తున్నారు. మిగిలినవి ఎక్కడికి అవసరం అయితే అక్కడికి వారు పంపిస్తున్నారు. మనకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంక్రింద కాని హాస్టల్సుకు సరఫరాకు కాని ఇంకా 12 లక్షల టన్నులు కావాలి. ధాన్యం ధరలు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. అంతకుమించి కొనడానికి వారు అంగీకరించడం లేదు. సహకార సంస్థలు రైతులకు 10 రూపాయలు అదనంగా ఇచ్చి కొంటున్నాయని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

Mr. Speaker :— Already 20 minutes were spent on this question. There are other questions also remaining. ఒక్కొక్కరికి 8, 4 సప్లిమెంటరీస్ కావాలని అంటే ఎలాగ? There are some other questions, i n rtant questions remaining.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఏన్‌ఫ్యూజను క్రియేట్ ఆయింది, ఆ ఏన్‌ఫ్యూజ్‌ను పోవడానికి నేను ఒక క్లారిఫికేషను ఇస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఒంగోలులోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి బియ్యం గొడౌన్‌లో రెండు కోట్ల రూపాయల విలువగలిగిన బియ్యం పురుగులు పట్టి పాడయిపోతే వాటిని రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి ప్రొక్యూర్ చేశారు. ఆ పథకం క్రింద ఆ పురుగులు పట్టిన బియ్యం ఇస్తున్నారు.

మిస్టరు స్పీకరు :— నేను మధ్యన ఇంటర్‌ఫియర్ అయి ఆపుచున్నట్లు కాదు. ఆసలు ఒరిజినల్ ప్రశ్న ఒకటి అయితే మీరు దానికి రిలవెంటు కాని సప్లిమెంటరీస్ అడిగితే ఎలాగ? ఇప్పుడు మరల మీరు పురుగులు పట్టిన బియ్యం గురించి అని అడుగుతున్నారు. దీనికి, దానికి సంబంధం ఏమిటి ?

శ్రీ ఎ. నరేంద్ర :— ఒరిజినల్ ప్రశ్నకు ఇప్పుడు నేను ఆడిగినది రిలవెంటు. దీనికి ఆన్సరు ఇప్పించాలి.

శ్రీ ఎం. ఈరన్న :— మాకు అవకాశం ఇవ్వడంలేదు. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎలా ?

మిస్టరు స్పీకరు :— మీరు ఆ విధంగా ప్రవర్తిస్తే మిమ్మలను బైటకు పంపించవలసి వస్తుంది. ఆసలు ప్రశ్న ఆడిగినవారిలో మీ పేరు లేదు.

శ్రీ ఎం. ఈరన్న :— పంపించండి.

శ్రీ డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— క్వశ్చన్ ఆవర్‌లో ముఖ్యమయిన క్వశ్చన్సుకు క్వశ్చన్ వేసినవారినే కాకుండా మిగిలినవారికి కూడా సప్లిమెంటరీస్ ఆడిగే అవకాశం లేదనే సాంప్రదాయం ఇంతకుముందు లేదు.

Mr, Speaker :— In allowing supplementaries, the choice is mine. మనకు లిమిటేషన్సు వున్నాయి. శ్రీ రాఘవరెడ్డిగారు క్వశ్చన్ ఆవర్ తొందరగా కావాలని అంటూ వుంటారు. ఇప్పుడు వారే చేస్తున్నారు.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇదివరకున్నటువంటి ఆనవాయితీ పోగొట్ట వద్దని మనవిచేస్తున్నాను.

మిస్టరు స్పీకరు :— దానికి మనం ఒక పాలసీ ఎవాల్వు చేసుకున్నాము.

శ్రీ ఎమ్. ఈరన్న :— తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీ ఎన్.టి. రామారావుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని బాగా అమలు చేస్తామని

అన్నారు. నేను ముఖ్యమంత్రిగారికి ఒక లెటరు వ్రాస్తే వారు దానికి జవాబు వ్రాసారు. పిఎన్ 66/ఎల్ 85, తేదీ 17-7-85 వ నెంబరుగల ఉత్తరం నాకు వ్రాసారు. మీరు నిత్యావసర వస్తువుల పంపిణీకి ఆకుపచ్చ, పసుపు వచ్చ కార్డుల గురించి వ్రాపిన లేఖ అందినది, దానిని సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని వ్రాసారు. 6 లక్షల 69 వేల కార్డులను మాత్రమే పేదవారికి ఇచ్చారు. దీనిని విచారణ చేయించాలని నేను అడిగితే వారు ఆవిధంగా లెటరు వ్రాసారు. ఈ విషయంలో మీరు ఎప్పటికి విచారణ పూర్తి చేయిస్తారు ?

(జవాబు లేదు)

శ్రీ హోంశాఖ మంత్రి వసంత వాగేశ్వరరావు :— అధ్యక్షా. క్వశ్చన్ అవర్ అయినది. ఇప్పటికే 9-50 నిముషములు కావస్తున్నది,

శ్రీ ఎ. నరేంద్ర :— మిగిలిన క్వశ్చన్సుకు మంత్రులచేత అన్సరు ఇప్పించండి.

మిస్టరు స్పీకరు :— అలాగే ఇప్పిస్తాను.

Bhagyalakshmi Lottery Scheme

107—

*183-Q.—Sarvasri M. Gopalakrishna (Kakinada) and P. Chandrasekhar (Mahaboob Nagar) :— Will the Minister for Finance and Power be pleased to state :

(a) whether it is a fact that A P. State Trading Corporation is in charge of sales and distribution of 'Bhagyalakshmi' lottery tickets in the State;

(b) whether it is a fact that A.P. State Trading Corporation is incurring a loss of 30 lakhs of Rupees per month on sale of tickets;

(c) the profits earned by the Director of Lotteries per month; and

(d) whether the Goverament will consider to revise this programme or to stop lottery scheme to avoid further loss ?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్)

ఎ. అవునండి.

బి. లేదండి. నెలకు 65 వేల రూపాయలవరకు నష్టం వాటిల్లుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగు కార్పొరేషనువారు తెలియజేశారు

సి. నెలసరి లాభంసుమారు 5 లక్షల వరకు ఉంటుంది.

డి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగు కార్పొరేషనువారు తమకు నష్టం కలుగుతున్న కదని ఇచ్చిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

Abolition of Zilla Parishads And Samithies

108—

*913-Q.— Sri N. Amarnatha Reddy, (vayal padu) :— will the minister for Panchayati Raj be pleased to state :

(a) whether Government is contemplating to abolish Samithies and Zilla Parishads in the state : and

(b) if so, the reasons there for and the time by which they will be abolished ?

(పంచాయితిరాజ్ శాఖామంత్రి శ్రీ కరణం రామచంద్రరావు) :—

ఎ. జిల్లా పరిషత్తులను రద్దు చేయడంలేదు. అయితే, పంచాయితీ సమితుల కాలపరిమితి ముగిసిన తరువాత అంటే 26-6-1986 తరువాత వాటిస్థానే మండల పంచాయతీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

బి. పంచాయతీరాజ్ వ్యవస్థను వికేంద్రీకరించి పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకు వెళ్ళాలనే ఉద్దేశంతో పంచాయతీ సమితుల కాలపరిమితి ముగిసిన తరువాత వాటి స్థానే మండల పంచాయతీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

Crop Insurance scheme

109—

*109-Q.— Sarvasri B. Venkateswara Rao (Madira), P. Venkatapathy (Sathanapalli), A. Lakshminarayana V. Ram-

bhupal Choudasy (Karnool), Baddam Bal Raddy (Kerwan), A. Narendra (Himayat Nagar), Ch. Vidyasagar Rao (Metpalli), G. Mallesh (Asifabad) and Jakka Venkaiah (Allur) :—Will the Minister for the Agriculture and Animal Hu·bandry be pleased to state :

(a) the steps taken by the Government to enlarge the coerage of 'Crop Insurance Seheme' to all major crops; and

(b) whether the Government consider to make 'Crop In.urance Scheme' a statutory obligation by charging small fee per acre cultivated ?

(వ్యవసాయశాఖమంత్రి తరపున హోమ్‌శాఖమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు):

ఎ. రాష్ట్రంలో 1981 ఖరీఫ్ కాలం నుండి పైరెట్ పంట భీమా పథకాన్ని అమలు చేయడం జరిగింది. అంటే, వరి 1981 ఖరీఫ్ కాలంలో 25 తాలూకాల్లో పంటకు, 10 తాలూకాల్లో జొన్న పంటకు, 5 తాలూకాల్లో వేరుశనగ పంటకు ఈ పథకాన్ని వర్తింపజేశారు. 1983-84, 1984-85 కాలంలో, పైన తెలిపిన ము·డు పంటలకు అదవంగా మరో మూడు పంటలకు అంటే, ప్రత్తి, పొగాకు, ఎరకు పంటలకు ఈ పథకాన్ని వర్తింపజేయడం జరిగింది. ఆ విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో పండించే ప్రధానమైన పంటలకు పంట భీమా పథకాన్ని వర్తింపజేయడం జరుగుతున్నది.

బి. లేదండీ.

Inter State Gang Circulating Counterfeit Currency

I10—

*366-Q.—Sarvasri C. Vittal Reddy (Narsapur), D. Chinna Mallaiah (Indurthi), G. Yadagiri Reddy (Ramannapet) and U. Ramchandra Raju (Vijayavada west):—Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that the city police caught on 15-4-85 an inter-State gang involved in the circulation of counterfeit currency notes; and

(b) if so, the action taken against them ?

హోంశాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :—

ఎ. అవునండీ.

బి. నిందితులందరిని నిర్బంధంలోకి తీసుకొని, 2 వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ముందు హాజరు పరిచారు. బెంగుళూరు నగరంలోని సంపంగి రాంనగర్ పోలీసు స్టేషన్‌లో నేరం నెం. 128/85 గా రిజిస్టరు అయిన కేసులో తదుపరి దర్యాప్తుకోసం కర్నాటక పోలీసులు వారిని తీసుకువెళ్ళారు.

L. A. Q. Postponed from 22-8-1985.

Recognition Of Siddartha Medical College

65—

*222-Q. —Sarvasri A. Narendra (Himayat Nagar), Ravindranath Reddy (Alampur), N. Indrasena Reddy (Malakpet), and B. Venkateswar Rao (Madira) :— Will the Minister for Medical and Health be pleased to state :

(a) whether it is a fact that Indian Medical Council has refused recognition to the Siddartha Medical College at Vijayawada ;

(b) whether it is a fact that ther are no proper hospital facilities and no professors in Medicine and Gynocology subjects in the said College ; and

(c) if so, the steps taken by the Government to improve the facilities ?

వైద్యశాఖామంత్రి (డా ఎమ్. ఎన్. ఎన్. కోదేశ్వరరావు) :—

ఎ. విజయవాడలోని సిద్ధార్థ వైద్య కళాశాలను భారతీయ వైద్యమండలి అమోదించలేదు.

బి. విజయవాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి స్థాయిని అధ్యయన ఆసుపత్రి స్థాయికి పెంచినందువల్ల ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు లభ్యంగా ఉన్నాయి.

మెడిసన్ విభాగంలో రెండు ప్రొఫెసర్ పదవులు, సర్జరీ విభాగంలో రెండు ప్రొఫెసర్ పదవులు ఆప్టెల్మాలజీ, గైనకాలజీ విభాగంలో ఒక ప్రొఫెసర్ పదవి ఇదివరకు నుంచే ఉన్నాయి.

బి, మిగిలిన సౌకర్యాల నిమిత్తం సిద్ధార్థ వైద్య కళాశాల రైల్వే ఆసుపత్రిలోని సౌకర్యాలను వినియోగించుకొంటున్నది. విజయవాడలోని ఇ. ఎస్. ఐ. ఆసుపత్రిలోని సౌకర్యాలను కూడా వినియోగించుకోవడానికి సిద్ధార్థ వైద్య కళాశాల చర్యలు తీసుకుంటున్నది.

శ్రీ ఎ నరేంద్ర :— విద్యార్థులకు ప్రాగడానికి సీరు, ఎకామిడేషన్ వసతులు సరిగ్గా లేవని తెలుస్తున్నది. కమిటీ విద్యార్థుల నుంచి అక్రమంగా ధనం తీసుకుని కమిటీ సభ్యులు అక్రమంగా లాభపడుతున్న మాట వాస్తవమా? కమిటీ సభ్యులు ఎవరు? ప్రభుత్వం ఈ కాలేజి ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు?

డాక్టర్ ఎమ్ ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— మెడికల్ కౌన్సిల్ గుర్తింపుకు సంబంధించిన ప్రశ్న ఇది. వారు వేరే విషయాలు ఉపన్యాస ధోరణిలో చెపుతున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర :— నేను ఉపన్యాస ధోరణిలో చెప్పడం లేదు-వారు నా మీద ఆ విధంగా నేరం పెట్టడం బాగా లేదు. ప్రశ్న మాత్రమే అడిగాను-ఆ విధంగా అభియోగం చేయడం బాగా లేదు.

Dr. M.S.S. Koteswara Rao :— This question pertains to the recognition of Siddartha Medical College by Indian Medical Council.

శ్రీ ఎ నరేంద్ర :— సిద్ధార్థ కాలేజి ప్రభుత్వం తీసుకుంటున్నదని వార్త వచ్చింది. నిజమా? కమిటీ సభ్యులు లోటుపాట్లు చేయడంవల్ల విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు తీసుకొని దుర్వినియోగం చేయడంవల్ల ఆ కమిటీ మీద తీసుకోబోతున్న చర్య ఏమిటి?

డాక్టర్ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— మీ ప్రశ్నలో ఆ డిటెయిల్స్ లేవు.

Mr. Speaker :— Your question reads like this :

"(a) whether it is a fact that Indian Medical Council has refused recognition to the Siddartha Medical College

at Vijayawada; (b) whether it is a fact that there are no proper hospital facilities and no Professors in Medicine and Gynocology subjects in the said college; and (c) if so, the steps taken by Govt. to improve the facilities ?"

శ్రీ ఎ. నరేంద్ర :— మెడికల్ కౌన్సిల్ గుర్తింపు ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి?

డా॥ ఎమ్. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :— మెడికల్ కౌన్సిల్ ఇన్స్పెక్షన్ కమిటీ వచ్చి పరిశీలించడం జరిగింది. వారి రిపోర్టులో ప్రీ మెడికల్, పేరా మెడికల్ విషయంలో తగినటువంటి వసతులు ఉన్నాయని తెలపడం జరిగింది. ప్రతి విద్యార్థికి 7 పడకలు ఉండే ఏర్పాటు చేయవలసి ఉంటుంది. అటువంటి ఏర్పాటు లేనందువల్ల ఆ కమిటీ గుర్తింపు తిరస్కరించడం జరిగింది. బోధనకు తగిన బెడ్స్ ఏర్పాటు చేసుకొనే ప్రయత్నంలో ఉన్నారు. వచ్చే నెలలో మెడికల్ కౌన్సిల్ మళ్ళి తనకి చేయబోతున్నది. అప్పటికి వసతులు కల్పిస్తే రికగ్నిషన్ ఇస్తారు.

శ్రీ ఎ. నరేంద్ర :— ప్రభుత్వం బేకోవర్ చేసిందని తెలిసింది—వాస్తవమా?

శ్రీ ఎమ్. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :— ప్రస్తుతానికి బేకోవర్ చేయడం జరుగలేదు ఇవాళ్ళ వరకు. ఒక స్పెషల్ ఆఫీసర్‌ను మాత్రం నియమించడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ కాలేజికి అనుమతి ఇచ్చేటప్పుడు ఒక విద్యార్థికి 7పడకల చొప్పున 700 పడకలు పెట్టాలని చెప్పి అనుమతి ఇచ్చారు. ఈ కండిషన్ పూర్తి చేయలేదని మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇవ్వని మాట వాస్తవమా? స్పెషల్ ఆఫీసర్‌ను ఏందుకు వేశారు? వారి పైన ఏ రకమైన చర్య తీసుకొంటున్నారు?

డా॥ ఎమ్. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :— విద్యార్థికి 7 పడకల చొప్పున 700 పడకలు ఉండాలి. దానికి వారు రైల్వే ఆస్పత్రి, ఇ ఎస్. ఐ. ఆస్పత్రి వినియోగించుకుంటున్నారు. వారు ప్రొపెసర్స్‌ను కూడా వేసుకొంటున్నారు. మేము స్పెషల్ ఆఫీసర్‌ను వేసింది—ఎస్సెట్స్ మొదలైనవి పరిశీలించడానికి వేశాము. మెడికల్ కౌన్సిల్ ఇన్స్పెక్ చేసినప్పుడు క్లినికల్ డెపిషియన్సీస్ పాయింట్ అవుట్ చేయడం జరిగింది. వాటిని కమిటీవారు పుల్‌ఫిల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ గుర్తింపు రావడానికి కొంత టైము సాధారణంగా పడుతూ ఉంటుంది. విశాఖపట్టణం కాలేజికి 15 సం. వరకు గుంటూరు కాకినాడ కాలేజిలకు 10 సం. వరకు గుర్తింపు రాలేదు. అవి పుల్‌ఫిల్ చేయవలసిన బాధ్యత కమిటీవారి మీద ఉంది.

మిస్టర్ స్పీకర్ :— గుర్తింపు రెప్యూజ్ చేశారా?

Dr. M S. S. Koteswara Rao :— They have not refused. They only said that certain conditions have to be fulfilled.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండేటటువంటి పడకలు సరిపోవడం లేదని, ఈ పడకలను పెంచేటటువంటి పూచీ తీసుకుంటామని గవర్నమెంటుకు పూచీ యిచ్చి ఆ కాలేజిని స్టార్టు చేసినారు. వారు పూచీ యిచ్చి నట్లుగా దానిని పూర్తి చేయడం లేదు. ఈ 100 పడకలు పెంచేందుకు యీ యినిస్టిట్యూషన్ని చర్యలు తీసుకుంటారా? ఈ 100 పడకలు పెంచితే కాని ఐ. ఎం. సి. వారు రికగ్నిషన్ యివ్వరు. కనుక వాటిని పెంచేట్లుగా బాధ్యత తీసుకుంటారా?

డా॥ ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ఈ ఐ. ఎం. సి. రికగ్నిషన్ యెప్పుడు అవసరం అవుతుందంటే ఫైనల్ యియర్ విద్యార్థులు పరీక్షకు వెళ్ళే లోపల అవసరం అవుతుంది. ఫైనల్ యియల్ విద్యార్థులు నెక్స్టు మన్త్ ఆక్టోబర్‌కు వెళ్ళబోతున్నారు. ప్రస్తుతం ఉన్న ఇ ఎస్. ఐ. హాస్పిటల్‌లో ఉన్న 100 పడకలను వారు వినియోగించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఫైనల్ యియర్ విద్యార్థులు పరీక్షకు వెళ్ళే లోపల ఐ. ఎమ్ సి. రికగ్నిషన్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఫైనల్ యియర్ బ్యాచ్ విద్యార్థులు ఆక్టోబర్‌లో కాని పరీక్షకు వెళ్ళరు. ఇ లోపుగానే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యిన్స్‌పెక్షన్ కమిటీని పంపబోతున్నది. సెప్టెంబరులో వస్తారని చబుతున్నారు ఈ లోగా ఇ. ఎస్. ఐ. హాస్పిటల్‌లో ఉన్న 100 పడకలను వినియోగించుకోవడానికి సిద్ధార్థ మెడికల్ కాలేజి ప్రయత్నం చేస్తుందని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :— మెడికల్ కౌన్సిల్ రెప్యూజ్ చేయలేదని జవాబు వచ్చింది కదా.

శ్రీ ఎ. నరేంద్ర :— తమరు అడిగిన ప్రశ్నకే జవాబు రాలేదు.

(జవాబు లేదు)

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— మా ప్రశ్న యెమిటంటే, మెడిసిన్‌లో గైనకాలిజీస్టును కాని ఆబ్‌స్టెట్రిక్స్ కాని లేదని రిపోర్టు ఉంది. ఇదే కాదు 700 పడకలు లేవని ఒకభాగం, తగినంతమంది ప్రొఫెషర్స్ లేదనేది రెండవ భాగం. దీని మీద ప్రభుత్వం యే చర్య తీసుకుంటుంది ? దీనికి రు. 2 కోట్లు ఖర్చు చేయబడింది. మినిష్టరుగారు ప్రైన్‌లో వచ్చిన దానిలో ఒకటి కమిట్ చేశారు— దీనికి ప్రత్యేకించి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించినామని. అటువంటి కాలేజీని ప్రయివేటు మేనేజ్‌మెంటు క్రింద

వుంచేబాగుంటే ప్రభుత్వమే స్వాధీనం చేసుకొవడం సరియైన చర్య కాదా? దీనికి ప్రభుత్వం యేమి ఆలోచిస్తుంది?

డా॥ ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— ఎక్స్‌పీరియన్స్ ఉన్న ప్రొఫెసర్స్‌ను ఆనరబుల్ ప్రొఫెసర్స్‌గా ఎకాడమీ వారే రైల్వే హాస్పిటల్‌లోను, ఇ. ఎస్. ఐ. హాస్పిటల్‌లోను వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం వున్న క్లినికల్ సబ్జక్ట్స్ కోసం ఎం విద్యార్థులను గుంటూరు హాస్పిటల్‌కు పంపించడం జరుగుతున్నది. అయితే ఈ టీకోవర్ విషయంలో స్పెషల్ ఆఫీసర్‌ను అప్పాయింట్ చేసి ఆ రిపోర్టు వచ్చిన తరువాత దాని ఆధారంగా టీకోవర్ విషయం ఆలోచించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అదెప్పుడు పూర్తి కావచ్చునో వివరాలు చెబుతారా?

మిస్టర్ స్పీకర్ :— ఇండియన్ మెడిసిన్ రికగ్నిషన్ కావాలంటే కొన్ని నారమ్స్ వున్నాయి.

శ్రీ ఆర్. రవీంద్రనాధరెడ్డి :— అధ్యక్షా, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ కావాలంటే దానికి నారమ్స్ పిక్స్ చేస్తుంది. అది క్లినికల్ సైడ్, పేరా క్లినికల్ ఫోకల్‌టీన్ అన్నీ పర్ఫెక్టుగా వుండాలి. డిపార్టుమెంటులో ప్రొఫెసర్స్ వుండాలి. అదే విధంగా విద్యార్థుల స్ట్రెన్తు, బెడ్ స్ట్రెన్తు 1:7 నిష్పత్తిలో వుండాలి. ఆ నిష్పత్తిలో వుంటేనేకాని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ రాదు. అది పరిగణనలోకి తీసుకోకుండా యీ కాలేజీని యెందుకు తీసుకోవలసి వచ్చింది? గత సంవత్సరం కొన్ని కాలేజీలకు రికగ్నిషన్ యిచ్చినారు. వీటి పరిస్థితి కూడా అదే విధంగా వుందా? వీటిని అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసి వుంది.

మిస్టర్ స్పీకర్ :— సిద్ధార్థ మెడికల్ కాలేజీకి సంబంధించి వారు జవాబు చెబుతారు. సప్లిమెంటరీకి మొత్తం సబ్జెక్టు లేవదీస్తే అనుమతి రాదు.

డా॥ ఎం.ఎస్.ఎస్ కోటేశ్వరరావు :— సిద్ధార్థ మెడికల్ కాలేజి గురించి యిక్కడ విద్యార్థికి 7 పడకలు చొప్పున ఇ.ఎస్.ఐ హాస్పిటల్ సౌకర్యం వినియోగించుకుంటే పడకల సంఖ్య సరిపోతుంది. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి యిన్సిపెక్షన్ కమిటీ వచ్చిన తర్వాత వారు డెఫిషియన్సీ పాయింట్‌పుట్ చేస్తే చూడాలి. లేదా స్పెషల్ ఆఫీసరు యేదైనా పాయింటవుట్ చేస్తే చూడాలి. నరేంద్రగారు టీచింగ్ సిబ్బంది గురించి అడగబోతున్నారు. మెడిషన్‌లో రెండు విభాగాలు, సర్జరీలో రెండు విభాగాలు ఉన్నాయి. ఇప్పుడు రైల్వే హాస్పిటల్‌లోను, ఇ. ఎస్. ఐ. హాస్పిటల్‌లోను మెడిసిన్, ఆబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీలో 40 బెడ్స్ చొప్పున 4 యూనిట్స్‌కు

నలుగురు ప్రొఫిసర్స్ కావాలి. ఇప్పుడున్నటువంటి ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మెడిసన్ సర్జరీకి రెండు విభాగాలు ఉన్నాయి. దీనికి కావలసిన ప్రొఫిసర్స్ ఉన్నారు. అయితే ఆబ్‌స్టెట్రిక్‌కు గైనకాలజీకి ఒక యూనిట్ ఉంది. రెండవ యూనిట్ కూడా క్రియేట్ చేయడం జరిగింది. అయితే యీ రైల్వే హాస్పిటల్‌లో ఒక యూనిట్, ఇ. ఎన్. ఐ. హాస్పిటల్‌లో ఒక యూనిట్ యేర్పాటు చేసుకుంటే సిద్ధార్థ ఎకాడమీవారు అనరబుల్ ప్రొపెసర్స్ అప్పాయింట్ చేసుకుంటున్నారు. వారు విద్యాబోధన చేస్తున్నారు. క్లినికల్ సబ్జక్ట్స్ యేవైతే ఉన్నాయో వాటి ట్రయినింగ్ కోసం ప్రస్తుతానికి గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు విద్యార్థులు వెడుతున్నారు. అక్కడి ఆనరబుల్ ప్రొఫిసర్స్‌ను సిద్ధార్థ ఎకాడమీ వారి డబ్బుతోనే యేర్పాటు చేసుకుంటున్నారు.

శ్రీ వి. మోహనరంగారావు :— ఇప్పుడు విజయవాడ గవర్నమెంటు హాస్పిటల్‌లో దీనికి సంబంధించి ఆల్‌రడీ 340 బెడ్స్ ఉన్నాయి. దీనికి సంబంధించి 75 బెడ్స్‌కు జీ. ఓ. వచ్చింది. ఇంతవరకు అది అమలుపరచలేదు. ఎన్ని రోజులలో అమలు చేస్తారు ?

డా॥ ఎం. ఎస్. ఎస్. కోదేశ్వరరావు :— ఆ 75 బెడ్స్ దీనికి తగినటువంటి సిబ్బంది కూడా యీ బడ్జెట్టులో యివ్వడం జరిగింది.

శ్రీ సి. నర్శిరెడ్డి :— నా పాస్ట్‌పోన్డ్ క్వశ్చన్ రాచడంలేదు.

మిస్టర్ స్పీకర్ :— చూస్తాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

110-A—

Death of two women for dowry in Medak District.

SNQ. No. 1345-0 : Sarvasri R. Sreenivas Reddy, C. Vittal Reddy. Ravindranath Reddy and Baddam Bal Reddy :— Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that Smt. Rajeswari in Medak town and Smt Balamani of Mirjapalli village, Sankarampet Revenue Mandal were severely torturned and were murdered for the sake od dowry ;

(b) whether the local police have recorded them as cases of suicide, who connived with the culprits;

(c) whether it is also a fact that no action has been taken so far, even though their parents filed peittions to the police officials in this regard; and

(d) if so, whether the case will be handedover to the C. B. C. I. D. for conducting thorough enquiry and for taking stringent action?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—

(ఎ) లేదండీ.

(బి) ఇది నిజం కాదు.

(సి) శ్రీమతి రాజేశ్వరి విషయంలో, మెదక్ పోలీసు స్టేషనులో సి.ఆర్.పి.సి 174వ సెక్షనుక్రింద నేరం నెం. 259/84గా ఒక కేసు నమోదు అయింది వరకట్నం గురించి ఆమెను వేధించి. బాధలకు గురిచేసినట్లు ఆమె తల్లిదండ్రులు, దగ్గరి బంధువులు తప్ప వేరే సాక్షులు ఎవరూ చెప్పడం లేదు. అయినప్పటికీ, దురుసుగా ప్రవర్తించడం కట్నం చెల్లించకపోవడం అనే కారణాలపై ఐ.పి.సి 498వ సెక్షనుక్రింద ఆ కేసును దాఖలు చేశారు.

శ్రీ విఠల్ భార్య అయిన శ్రీమతి బాలమణి విషయములో, చేగుంట పోలీసు స్టేషనులో సి.ఆర్.పి.సి 174వ సెక్షను క్రింద నేరం నెం. 75/85గా ఒక కేసును రిజిస్టరు చేయడం జరిగింది. ఆమె నీటిలో మునిగి చనిపోయిందని దర్యాప్తులో వెల్లడైంది. బాలమణిని హత్య చేశారని ఆరోపిస్తూ వచ్చిన 5-8-85 తేదీగల విజ్ఞాపనను గూర్చి దర్యాప్తు జరుగుతున్నది. ఆ దర్యాప్తు పూర్తి అయిన తరువాత, ఆవసరమయిన చర్య తీసుకోవడం జరుగుతుంది.

(డి) ప్రస్తుతం ఆవసరం లేదు.

10-00 a.m.

శ్రీ ఆర్. శ్రీనివాసులురెడ్డి (రామాయంపేట్) :— 20-12-1984 రాత్రి 8 గంటలనుంచి 10 గంటల మధ్యలో శ్రీమతి రాజేశ్వరి కాల్చుకుని చనిపోయిన విషయంలో ఎవరు బంధువులు సాక్ష్యం ఇవ్వడంలేదని మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు. ఆ రోజు రాత్రి ఒక చాకలి మనలామె ఆ యింటి ముందునుంచి పోతూ

యింటిలోనుంచి కమిరు వారసత్వ పస్తుందని చెప్పినది. ఆ విషయం పోలీసు రికార్డు అయినదా? ఆ విషయం వాస్తవమేనా? ఆమె చనిపోయిన విషయంతో సాక్ష్యము యివ్వటానికి ముందుకు రావడంలేదని అంటున్నారుగాని—ఆ చనిపోయిన ఆమె యింటి ముందు వున్న టీచరు యింట్లో వివాహ సందర్భముగా ఆరాత్రి అంతా ఆ యింటిలోని వారు ఆ చనిపోయిన ఆత్మహత్యలు గమనాన్ని గురించి ఇన్‌స్పెక్టరుముందు సాక్ష్యము యివ్వడం జరిగింది. ఆ సాక్ష్యము ఏమైనది? రికార్డు కాలేదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇక్కడ రెండు కేసులు వున్నవి. శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి బాలామణి. శ్రీమతి రాజేశ్వరి కేసులో 20-12-1984 రాత్రి ఆమె ఆత్మహత్య చేసుకున్న సమయములో ఆమె ముందు 5 లీటర్ల కిరసనాయిలు దబ్బా, అగ్గిపెట్టె వున్నాయి. ఆమె కిరసనాయిలు మీద పోసుకుని చనిపోయినట్లు దర్యాప్తులో తేలింది. ఎందుకు అని ఆరా తీస్తే ఆమెను అప్పుడప్పుడు కట్నము ఎక్కువ తెచ్చారని ఆమెను ఆమె అత్తమామలు వేధించేవారని, 14,000 రూపాయలకు బదులు 10,000 రూపాయలే కట్నము తెచ్చిందని వేధించేవారు. ఆమె మామ పేరు శర్మగారు, ఆయన ఎదురుగా వున్న దేవాలయంలో పూజారి. ఆమె అత్తపేరు శారదగారు. ఆమెను కట్నము తేలేదని సూటిపోటి మాటలతో వేధించిన కారణంగా ఆమేరకు 174 సెక్షనుక్రింద కేసు పెట్టడం జరిగింది. వేధింపు చర్యక్రింద పెట్టినా ఆత్మహత్య గురించి ప్రత్యేక సెక్షను క్రింద ఆరోజున ఆ కేసులోనే సెక్షను 498 ఎ క్రింద కూడా కేసు పెట్టడం జరిగింది 20-12-1984 రాత్రి ఆమె భర్తను, అత్తగారిని, మామగారిని రిమాండుకు పంపడం జరిగింది. రెండవ ఆమె శ్రీమతి బాలమణి కేసులో ఆమె బట్టలుతుకుతూ నీటిలో మునిగి చనిపోయిందని, నీటిలో మునిగిపోయినట్లుగా డాక్టరు సర్టిఫికెట్ వుంది. తల్లి, అన్న దమ్ములు కూడా వారు యస్.పి.గారికి యిచ్చిన వాంగ్మూలములో తెలియచేయడం జరిగింది. పూర్తిగా దర్యాప్తు జరుగుతున్నది. పోలీసులు కేసును రిజిష్టరు చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేయడం జరిగింది. వెనుకాడడం అనే విషయం ఉన్నట్లు కాదు.

శ్రీ సి విఠల్‌రెడ్డి (వర్ధన్నపేట) :— అరెస్టు చేయడం జరిగిందని మంత్రిగారు తెలియచేశారు. కాని అక్కడున్నటువంటి స్థానిక పోలీసులు సాక్ష్యాధారణ విషయములో సరియైన సాక్ష్యాధారణ ఈ కేసు విషయములో చేయడం లేదని అనుమానంగా ఉంది. 20-12-1984 తేది నాడు ఆమెను చంపి పడేశారు. ఆమె చాతిపైన, ముఖము పైన దెబ్బలున్నాయి. అది ఆత్మహత్య కాదు. ఆమెను చంపివట్లు అర్థమవుతున్నది. కనుక హోంశాఖామాత్యులు సి బి సి ఐ డి చేత ఈ కేసును విచారణ చేయిస్తారా? సాక్ష్యము దొరికే అవకాశం ఉంటుంది కాబట్టి వెంటనే సి బి సి ఐ డి చేత విచారణ చేయించేందుకు తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ సంచర్భములో కేసు దర్యాప్తు జాగ్రత్తగా జరుగుతున్నది. ఆత్మహత్య అని డాక్టరు యిచ్చిన సర్టిఫికెట్‌లో తెలుస్తున్నది. గౌరవ సభ్యులు కోరినట్లు సి బి సి ఐ డి చేత దర్యాప్తు చేయించితే కేసులోని పూర్తి వివరాలు దొరుకుతాయి అని ఎప్పుతున్నారు కాబట్టి గౌరవ సభ్యులు కోరినట్లుగా ప్రభుత్వం ఖచ్చితంగా సి బి సి ఐ డి ఎంక్వైరీ అంగీకరిస్తుంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఇప్పుడు శ్రీమతి రాజేశ్వరి కేసులో మాత్రం మంత్రిగారు శలవిచ్చిన సమాధానములో స్పష్టముగా తెలుస్తున్నది ఆమెను కట్నము పూర్తిగా లేలేదని కొట్టి చంపినట్లు ఆత్మహత్య కాదని క్లియరుగా తెలుస్తున్నది. ఏ మాత్రము లా తెలిసిన వారైనా క్లియరుగా ఉన్నటువంటి ఈ కేసును 306 ఐ పి సి సెక్షనుక్రింద రాజేశ్వరి భర్తమీద కేసుపెట్టి ఉండవలసింది. కాని అక్కడున్నటువంటి స్థానిక పోలీసులు లంచము తీసుకుని కేసు పెట్టకుండా దీని సప్రెస్ చేయడం జరుగుతున్నది. 409 ఐ పి సి క్రింద కేసు పెట్టడం జరిగిందని, వరకట్నము క్రింద బాధ పెట్టినటువంటి కేసు అని మంత్రిగారు చెప్పారు. ప్రైమా ఫేసియా ఉంది కాబట్టి ఇది ఆత్మహత్య కాదని పంటనే సెక్షను ఆల్టరుచేసి కేసుపెట్టి తగినటువంటి చర్యలు తీసుకోవచ్చు కదా.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— సి బి సి ఐ డి చేత దర్యాప్తు చేసిన తరువాత కేసుకు సంబంధించిన సెక్షను మార్పు చేయడం జరుగుతుంది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— సి బి సి ఐ డి చేత ఎంక్వైరీ చేయించమని పార్శియల్‌గా సభ్యులు సూచించారు. As a matter of fact, there is a prima facie case. It is a case of harrassment by the husband for want of dowry. If the Home minister announces like this, the investigation could be ....

Mr. Speaker :— The investigation deparment will not be guided by the Home minister's statement .

(Interruptions)

డా॥ ఆర్. రవీంద్రనాథరెడ్డి :— ఆత్మహత్య అని మీరు అంటున్నారు. ఆమె బాడీ పోస్టుమార్టం రిపోర్టు చూస్తే అనుమానంగా ఉంది. బంగ్ చూస్తే ప్రూలిక్ అయి ఉంది. ఆటాగ ఉండదు కాలిపోయిన తరువాత లంగ్స్‌లో కార్బన్ పార్టికల్స్ లంగ్స్‌లో ఉండి పోయినవి. లంగ్సుకు కెమికల్ ఎనాలిసిస్ చేయించారా?

re : Demise of Sri A. Ramachandra Reddy, former member of A.P. legislative Asembly.

మిస్టరు స్పీకర్ :— వారు సి. బి. సి. ఐ. డి. వారిచేత విచారణ చేయిస్తానని అన్నారు. అలా చేయిస్తే సరిపోతుంది.

శ్రీ బాల్‌రెడ్డి (కారవాన్) :— హోంమంత్రిగారు మొదటనే లేదు అన్న విషయం చెప్పారు. సభ్యులు పట్టు పట్టిన తరువాత సి. బి. సి. ఐ. డి. కి, రిఫర్ చేస్తామని అన్నారు సంతోషం. ఒక్క విషయము, డాక్టర్సు, లాయర్సు, ఆక్కడి పోలీసు అధికార్లు, వీరంతా వరకట్న పిశాచానికి గురియయి చనిపోయిన అమ్మాయియొక్క అత్తమామలకు శరణ్యం ఇచ్చారు. 302 సెక్షన్ క్రింద బుక్ చేయకుండా కేవలం అరెస్టు చేశారని చెప్పడం మంచిది కాదు. అక్కడి సబ్ ఇన్‌స్పెక్టరును, పోస్టుమార్టం చేసిన డాక్టర్‌ను: బాధ్యులైన వారిని ట్రాన్స్‌ఫర్ చేస్తే తప్ప సి.బి.సి.ఐ.డి. వారు సరిగా ఎంక్వయిరీ చేయడానికి అవకాశం వుండదు. వాగ్మూలం ఎవరూ చెప్పలేదని అంటున్నారు. 60 సంవత్సరాల చాకలి వనిత పోలీస్ స్టేషన్‌కో వాగ్మూలం ఇచ్చినా పోలీసులు సహకరించకుండా, పుండడం ఏమి బాగా లేదు- అతని ఇంట్లో పెళ్ళి సందర్భంగా రాత్రి అంతా జాగరణ చేసే విషయం పోలీస్ స్టేషన్‌లో చెప్పినా పోలీస్ వారు, మిరు దీన్ని తప్పుగా మొదలుపెడుతున్నారు. అత్త మామలు గొంతు పిసికి చంపాక....

మిస్టర్ స్పీకర్ :— ఇందువల్ల వంచితులకు లాభం కలుగుతుంది. ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు రాకుండ యిక్కడ మాట్లాడానికి వీలు లేదు,

శ్రీ బి. బాల్‌రెడ్డి :— సి.బి సి.ఐ.డి. ఎంక్వయిరీలో జరగడానికిముందే వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలి.

మిస్టరు స్పీకర్ :— సి. బి సి. ఐ. డి. ఎంక్వయిరీలో సబ్ ఇన్‌స్పెక్టర్ పొరపాటు చేసినట్లు లేలితే ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగుతుంది. Short Notice Question No. 110 B, at the request of the Hon'ble Member, is postponed. Question and Answers are over.

CONDOLENCE MOTION

re : Demise of Sri A. Ramachandra Reddy, former Member of A. P. Legislative Assembly.

మిస్టరు స్పీకర్ :— ఒక ముఖ్య సూచన. మాజీ విధాన సభ సభ్యులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి మరణం పట్ల సంతాప ప్రతిపాదన ముఖ్యమంత్రిగారు చేసెదరు.

శ్రీ యన్.పి. రామారావు :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విధాన సభ మాజీ సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి గారి మరణం పట్ల ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబ సభ్యులకు మన సానుభూతిని తెలుపుచూ. తీర్మానమును ప్రతి పాదిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ .— తీర్మానము ప్రతిపాదించబడినది.

శ్రీ యన్. టి. రామారావు -- అధ్యక్షా, శ్రీ ఆరుట్ల రామచంద్రరెడ్డిగారి సంగతి తెలియని వారు అంటూ లేరు, మన అంధ్రప్రదేశులో. వారు తమ జీవితం అంత కూడా ప్రజా సంక్షేమానికి, స్వాతంత్ర్య పోరాటానికి అంకితం చేశారు. అంతటి ధన్య జీవి. మహానుభావులు. కామ్రేడ్ ఆరుట్ల రామచంద్రరెడ్డి. ఈ విషయం అందరికి విదితమే, వారిని అత్మీయతా భావంతో అందరూ కామ్రెడ్స్ ఏ. ఆర్. అనేవారు వారు ఏ విధంగా ప్రజా స్వాతంత్ర్య సమరానికి సేవ చేశారో, ఎంతవరకు తెలంగాణా విమోచనం గురించి పాటుపడ్డారో ముఖ్యంగా అందరూ గమనించారి. 1947 ఆగస్టు 15వ తేదీన మనకు స్వాతంత్ర్యం సిద్దించింది అంటే పూర్తిగా మన దేశానంతటికి సంబంధించిందా, లేక కొంత ప్రదేశానికే సంభవించినదా అని ఆలోచిస్తే, ఆనాడు తెలంగాణాలో నిజాం పరిపాలనలో వున్న నిరంకుశ, నియంకృత్వ పరిపాలనా విధానాన్ని చూస్తే, ఆనాడు స్వాంత్ర్యం సామాన్య ప్రజలకు రాలేదు. ఈ యొక్క నిజాం పరిపాలనలో యింకా బలహీన వర్గాల వారు ఆ విధమైన దోపిడి విధానానికి గురిఅయిన వారందరికి స్వాతంత్ర్యం కావాలనే నినాదాలతో ఆయన ఉద్యమం నడిపారు. ముఖ్యంగా శ్రీ రామచంద్రరెడ్డిగారు వారి యొక్క శక్తియుక్తులను సాయుధపోరాటంతో, సామాన్య ప్రజానీకంయొక్క విముక్తిని గురించి, సాయుధులుగా, వీరులుగా ఆయన ఆ పోరాటానికి అండదండలుగా నిలచి పోరాడి, అది సఫలీకృతం కావాడానికి, అంతేకాదు సువిశాలమైన మన రాష్ట్ర స్థాపనకు ఎంతో సెవ చేశారు. వారికి నేను నివాళులు అర్పిస్తున్నాను. వారు ఈనాడు ఈ విధంగా కన్ను మూయడం దురదృష్టకరం, తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్య క్రమాలనుగురించి సమాలోచిస్తూ, పేద ప్రజానీకాన్ని ఉద్ధరించాలని, స్వాతంత్ర్యం మనకు లభింపజేస్తున్న ఫలాలను ప్రతి ఒక్కరూ పంచుకునే అవకాశం కలిగించాలని మనకు అంతా ప్రయత్నం చేస్తున్న ఈ తరుణంలో వారు మన విధానాలను

గురించి ప్రస్తావిస్తే ఎన్నో కోల్పోయామే అనే నా విచారాన్ని పరిపూర్ణంగా వ్యక్తం చేస్తున్నాను వారి జీవితం ఆదర్శం. వారిమార్గం అనుసరణీయం. జైలులో నిర్బంధంగా వుండడమే కష్టం అటువంటిది చేతులకు కాళ్ళకు సంకెళ్ళు వేసి నిర్బంధంలో పెట్టినప్పుడు, వారు పూర్తిగా నిజమైన త్యాగబుద్ధితో, మన స్వాతంత్ర్యసముపార్జనకు ఏ విధంగా ఆత్మార్పణ చేశారో మనం అంతా గమనించదగిన విషయం. అందరూ సుహృద్భావంతో, ఆదర్శప్రాయమైన ఉద్యోగంతో ఆదర్శప్రాయంగా తీసుకోవాలని నేను నా అభిప్రాయాన్ని మనవి చేస్తున్నాను వారి సతీమణి శ్రీమతి కమలమ్మ ఆయనకు చేదోడు వాదోడుగా వున్నారు. తన భర్త విలో ఆవేశంతో ముందుకు నడవడానికి ఆవేశం యిచ్చిన లలనామణి ఆడపడుచు ఆ మహానుభావురాలు. ఇంతటి దురదృష్టకరమైన నష్టం వారికి సంభవించినందుకు వారికి, వారి కుమారులకి ఈ ప్రభుత్వం తరపున నా హృదయపూర్వకి నా సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారికి నా హృదయపూర్వకమైనటువంటి భక్తిశ్రద్ధలతో అంజలులు సమర్పిస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ఈ రోజు మనతో లేకపోవడం, దివంగతులు కావడం, ఈ రాష్ట్రంలో వున్నటువంటి అభ్యుదయ భావాలు కలవారికి, రైతు కూలీలకు, పోగ్రెసివ్ ఐడియాస్ వున్నవారికి అందరికి ఎంతో పెద్ద నష్టం అని నేను భావిస్తున్నాను. మా పార్టీలో వారు లేకున్నా, నేను వారి పార్టీలో లేకున్నా వారు 15 సంవత్సరాలు ఈ శాసనసభలో సభ్యులుగా వున్నారు. 10 సంవత్సరాల కాలం ఆయన, నేను కలిసి వుండే అవకాశాలు కలిగాయి. వారు మా మెదక్ జిల్లానుండి శాసన సభ్యులు అయిన విషయం. వారు వారి సతీమణి యిద్దరూ శాసనసభకు ఒకేసారి ఎన్నిక అయిన సంగతి మాకు తెలుసు. వారు ఎప్పుడు చూసినా వుత్సాహంగా వుండేవారు. హోలీ పండుగ వస్తే రంగు సీసాలు పట్టుకొని భార్యాభర్తలు యిరువురూ మా ఇళ్ళకు వచ్చి రంగులు చల్లి ఎంతో వుల్లాసంగా అందరికి కలుపుకునే వారు. వారికి నాకు తెలిసినంతవరకు ఒకే కుమారుడు. మా కాంగ్రెస్ (ఐ) పార్టీ తరపున వారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలుపుతూ, కామ్రేడ్ రామచంద్రారెడ్డిగారి ఆత్మకు భగవంతుడు శాంతిని కలిగించాలని ప్రార్థిస్తూ విరమించుకుంటున్నాను.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు :— అధ్యక్షా, కామ్రేడ్ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ప్రియతమ నాయకుడుగా కామ్రేడ్ ఏ.ఆర్.గా పేరు ప్రఖ్యాతి గాంచిన

నాయకుడు. మొన్నటితో ఆంధ్ర దేశ ఆకాశంలో దేదీప్యమానంగా వెలుగుతున్న ప్రకాశాన్ని ఆరిపోవడం నిజంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరపురాని ఘట్టము. అనేక మంది రాజకీయ త్యాగ మూర్తులు మన ఆంధ్ర రాష్ట్రములో పుట్టారు, గిట్టారు. కాని ఆతని ప్రత్యేకత ఆతనికే దక్కుతుంది. అరు దశాబ్దాల నిరంతర పోరాటం తరువాత కన్నుమూశాడు. కన్నుమూయక ముందు కొన్ని గంటల వరకు కూడా తాను తెలంగాణా సాయుధ పోరాటం గురించి తెలంగాణా ప్రజల సమస్యల గురించి చరిత్ర గురించి మరో పుస్తకం వ్రాయాలని సంకల్పముతో వ్రాస్తూనే ఉన్నాడు. తన కోడలు సహాయంతో ప్రజల విషయాలు చదువుకుంటూ వ్రాస్తూ కన్ను మూశారు. ఆయన త్యాగాలు ప్రత్యేకించి నైజాము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరెత్తి మాటాడడానికి అవకాశం ఏమీలేని సందర్భాలలో ఆయన నల్లగొండ జిల్లాతో ప్రారంభించి వీరుడుగా రణరంగంలో దూకి అనేక కష్ట నష్టాలకు గురి అయి అనేక త్యాగాలు చేసి భూస్వాములకు వ్యతిరేకంగా భూస్వాములు పెట్టే కష్టాలను ఎదిరిస్తూ ప్రజలను ఆదుకొని ప్రజా నాయకుడుగా రూపొంది విప్లవ వీరుడుగా పరిణామం చెంది 46, 47, వచ్చేసరికి స్వతంత్ర్య సమర యోధుడుగా చాల పెద్ద గౌరవ ప్రతిష్టలు సంపాదించుకున్నటువంటి మహానాయకుడు, ఆయనను నైజాము ప్రభుత్వము కాళ్ళకు చేతులకు సంకెళ్ళు వేయడమే కాదు. జైలులో పోలీసుకస్టడిలో పెట్టిన చిత్రహింసలు ఈనాటికి తెలంగాణా ప్రాంతంలో ప్రజలందరికి తెలుండరీ ఫిగరుగా ఆయన కథలు ఆన్ని బుర్ర కతలలో వేరే కథలలో చెప్పి పాడుతు ఆయనను కీర్తిస్తూ ఉంటారు. ఆ తరువాత రైతు నాయకుడుగా కౌలుదారి పోరాటాలు నడిపించే బంజరుభూములు పంపకం చేయించి ఆక్రమించిన భూములు, భూస్వాముల భూములు. తిరిగి భూస్వాములు లాక్కోకుండా నల్గొండ వరంగల్లు జిల్లాలలో 8, 10 లక్షల ఎకరాల వరకు ఆక్రమించుకున్న భూములు కాపాడుకొనేటటువంటి మహత్తరమైన ఉద్యమంలో నిరంతరం అనేకమంది విప్లవవీరులతో కలసి మెలసి పని చేసే నాయకత్వ పాత్ర నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శిగా చాల ఆవిరళ కృషి చేసి రాష్ట్ర రైతు సంఘానికి నాయకుడుగా ముందుకు వచ్చారు. అటువంటి మహా నాయకుడు మొన్న కన్ను మూయడం నిజంగా మన రాష్ట్ర రాజకీయాలకు రాష్ట్ర ప్రజా జీవనంలోనే పెద్దవెలితి సృష్టించ బడింది. నిన్నసాయంకాలం అంత్యక్రియలు జరిగినాయి. ఆయన స్వగ్రామం కొలనుపాకలో, అక్కడిదాకా వెళ్ళి రావడం జరిగింది. అశేష ప్రజానీకం ఆయనకు అశ్రు తర్పణం చేసి వేలాది ప్రజలు ఆయనకు వీడుకోలు ఇచ్చారు. అటువంటి మహా నాయకుడు ఈనాడు మన మధ్య లేకపోవడం ఆయన సృష్టించిన సాంప్రదాయాలను మనకు అప్పజెప్పి పోయిన ఆయన మిగిల్చి

re :Demise of Sri A. Ramachandra Reddy, former member of A.P. Legislative Assembly.

పోయిన కార్యక్రమాలను పూర్తిచేసే సంకల్పముతో విప్లవకారులు ఏ పార్టీకి చెందినప్పటికిని జండాను చేత పట్టుకొని పేద ప్రజల సమస్యలను సంపూర్ణ పరిష్కారం కొరకు అంకితము కావలసినటువంటిది ఒకటి మిగిలినది తప్ప మరొకటి లేదు. భారత కమ్యూనిస్టు పార్టీ తరపున వారికి మా హృదయ పూర్వకమైన సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబానికి మా సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు తెలంగాణా ప్రాంతంవారు. నాకు బాగా తెలిసినటువంటివారే. నల్గొండ జిల్లా వాని. ముఖ్యంగా సహచరుడు కూడా. మాకు నాయకుడుగా కూడా వున్నాడు. తెలంగాణా ప్రాంతంలో నైజాము కాలమునాడు వాళ్ళ ఇంటిలో వాళ్ళు భోజనం యిచ్చి మామూలుగా పెట్టిగొట్టము కొరకు దొరల గడియలముందు కూర్చుని దొర కచ్చడం బండిమీద పోతూ వుంటే మూటలు పెట్టకుని కొరడా దెబ్బలు తింటూ ఉరుపుతున్నటువంటి పెట్టిగొట్టానికి ఉరుకుతున్నటువంటి మూగజీవులకు రక్షణగా నిలబడి ఆసలు నైజాము పోలీసుయంత్ర చిత్ర హింసలను రుచిచేయబడి, ఆయ్యా నీ కార్మొక్కుతా బాన్శ్చను అనే పద్ధతిని మాన్పించాలని వెట్టిగొట్టము పోగొట్టాలని నానా అవస్థలుపడి ప్రభుత్వం పెట్టే అన్ని చిత్రహింసలు భరించి జైలుశిక్ష అన్ని కూడా ఆనాడు భరించాడు, ఆంధ్ర మహాసభ కాలంలో. ఆ తరువాత నైజాముకి వ్యతిరేకంగా వచ్చినటువంటి పోరాటంలో సాయుధులై ఆసలు రజాకార్లను వ్యతిరేకంగా అప్పుడు రేడియంటు దాడిలో మరియు దళాల దొరవారు తీసుకువచ్చినటువంటి దాడిలో అన్ని దాడులలో ఆయన స్వయంగా పాల్గొని తమ దళాల ద్వారా పాల్గొని ఆసలు వాటిని త్రిప్పికొట్టి చేసినటువంటివి చాలా వున్నాయి. దానితో బాటుగా గ్రామాలలో వుండే పేదవారిని ఉత్తేజపరచి వాళ్ళనికూడా పోరాటంలోనికి దింపి వాళ్ళద్వారా కూడా పోరాటం చేయడానికి ఆనాడు ప్రయత్నించినటువంటి వారిలో ఒకరు. ఆ విధంగా పేదవాళ్ళ పక్షాన వుండి, పేదల కష్టాలు ఎక్కడ వుంటే అక్కడ నేను పోరాడుతాను అని వాళ్ళను ఉత్తేజపరచి పోరాటానికి దింపుతాను అనే పద్ధతిలో పోరాడారు. మూడుసార్లు శాసనసభకు ఎన్నిక అయినారు. శాసనసభలో ఒక సభ్యుడుగా వుండి తనయొక్క పాత్రను నిర్వహించారు. ఆ విధంగా వారు ఏదయితే పేద జనం సముద్ధరణకొరకు, వెట్టిగొట్టమునకు వ్యతిరేకంగాను దొరలయొక్క దౌర్జన్యాలను అరికట్టడానికి పనిచేసిన మార్గము ఏదయితే వుందో ఆ మార్గం ఇప్పటికి బలహీనవర్గాలపైన జరిగే దాడులుగాని, అన్యాయంగాని, అక్రమాలుగాని అరికట్టడానికి మనం ప్రతిన పూనడమే వారికి సంతాపం తెల్పడం అని పేదవర్గాలకు వీలైనంతవరకు వారి కష్టాలను తీర్చేదాంట్లో పూర్తిగా మేము అంకితము అవుతాము. వారి కుటుంబానికి మా పార్టీ

తరపున సంతాప సానుభూతును తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు జోహార్లు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి నైజాముయొక్క నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిపాడు. దాని తరువాత ఎన్నో రైతాంగ పోరాటాలు ముఖ్యంగా స్వతంత్ర పోరాటంలో వారు పాల్గొని స్వాతంత్ర పోరాట చరిత్రలో వారుకూడా పాలుపంచుకున్నారు. తరువాత ప్రజాస్వామ్యాన్ని నమ్మి మన ఆంధ్ర రాష్ట్రంలో శాసనసభలో ఎన్నో సంవత్సరాలు వారు గణనీయమయిన పాత్రను వహించారు. మా భారతీయ జనతాపార్టీ తరపున మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— అధ్యక్షా, కామ్రేడ్ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు తెలంగాణా సాయుధ పోరాటంలో అగ్రగామిగా పోరాటం సల్పినటువంటి వ్యక్తి. ఆయనకు ఎంతో అనుకూలంగా ఆయన సతీమణి ఎ. కమలాదేవిగారు ఈ సాయుధ పోరాటంలో చేదోడువాదోడుగా ప్రతి అడుగున వున్నటువంటి, సమాజంలో అడుగుస వున్నటువంటి వ్యక్తుల గురించి నైజాముకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి మహా నాయకుడు. తెలంగాణా సాయుధ పోరాటంలో ఆయన ప్రజలకు ఎనలేని సేవచేశాడు. వారు ప్రజాస్వామ్యవాది. ప్రజా పోరాటంలో అగ్రగామిగా పోరాటం చేశారు. వారు నా నియోజకవర్గంలోని చిక్కడపల్లిలో వుండే వారు. వారు శ్రీవాదిగా ప్రజలయొక్క కష్టసుఖాలలో అడుగడుగున పోరాటం చేసినటు వంటి వ్యక్తి కాబట్టి వారియొక్క అడుగుజాడలలో వారి కృషిలో భాగముగా మేము ఇకముందుకూడా కొనసాగుతాము అని చెప్పి మా జనతాపార్టీ తరపున వారికి సంతాపాన్ని సానుభూతిని తెల్పుతూ ముగిస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, కీర్తిశేషులు అయిన కామ్రేడ్ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి జీవిత చరిత్ర చాలా ఉత్కృష్టమయినది. మీరు మామూలు సాంప్రదాయాన్ని దృష్టిలో వుంచుకుని ప్రముఖముగా, ప్రత్యేకంగా అందరు పార్టీ నాయకుల అభిప్రాయాలను తెల్పడానికి సమయం ఇచ్చినదాంట్లోనే వారి వ్యక్తిత్వము దానియొక్క మహత్తర విశేషము కనబడుతోంది. కామ్రేడ్ రాజేశ్వరరావుగారు వారి జీవిత విశేషాలు అన్నికూడా వివరించారు. బహుశః చాలామందికి ఆనాటి నైజాము ప్రభుత్వము అంటే ఏమిటో ఆనాడు జమీందారులు అంటే ఎటువంటివారు అనేది అర్థము

కాదు. ఈనాడు చూసే పెద్ద భూస్వాములుకారు అప్పుడు వున్నటువంటి జమీందారులు. ఈనాడు వున్నటువంటి పోలీసు యంత్రాంగము, ఈనాటి మంత్రులు, ఈనాటి ప్రభుత్వ వ్యవస్థ కాదు ఆనాడు వున్న ప్రభుత్వ వ్యవస్థలు. కనీసం ఇద్దరు మనుషులు ఒకచోట కూర్చుని మాట్లాడుకోడానికి వీలుచేని రోజులు. ఏదయినా తిరుగుడు మాట్లాడడానికి వీలులేని రోజులు. తెలుగు మాట్లాడేవాడిని ఎగతాళిగా దాల్ ఖానేవాలా అని ఎగతాళి చేసిన రోజులు. తెలుగు భాషకుగాని, తెలుగు జాతికిగాని ఆత్మగౌరవానికిగాని రాజకీయ కార్యకలాపాలకుగానీ ఎలాంటి వీలులేని పరిస్థితి రైతులు ఎలాంటి హక్కులు లేనటువంటి వారు, ఉన్న భూములు అన్నిటికిమించి ఆ భూస్వాములక్రింద ఉండుకుని కేవలము దాసులు మాదిరిగా అవస్థ పెట్టినటువంటి వ్యవస్థ అది అలాంటి వ్యతిరేకంగా ప్రభ్యాం 10-30 a.m.
డమైన రైతాంగ సాయుధ పోరాటం వచ్చింది. హైదరాబాదు సంస్థానంలో, తెలంగాణా ప్రాంతంలో అలాంటి ప్రజా ఉద్యమాన్ని నిర్మించి, దానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, ఖద్దం ఎల్లారెడ్డి, రామనాధం, దేవులపల్లి వెంకటేశ్వరరావు వంటి కొద్దిమంది ప్రముఖులలో రామచంద్రారెడ్డిగారు ఒకరిగా ఉన్నాడు. ఆయన గొప్ప ఉపన్యాస కర్త, ప్రజలను ఉద్భోధించగలిగినవారు. ఆయన గొప్ప ఆందోళన కారుడు. అటువంటి కాలంలో జాతీయ భావంతో, అవిచ్ఛిన్నంగా సోవియట్ యూనియన్‌లో వచ్చిన మహత్తర విప్లవంయొక్క పుండేశంతో ఉత్తేజం పొంది కమ్యూనిజంవైపు ఆకర్షించబడి, ఆయన సంపన్న కుటుంబానికి చెందినవాడైనా, బి. ఏ చదువుతున్న సందర్భంలో రంగంలోకి రావడం అనేకమంది యువకులలాగా, ప్రజలపట్ల ఉత్తేజపరచడానికి కారణభూతమైంది. ఆ తరువాత తన జీవితం చివరి వరకూ నిత్యం తనకు తోచిన పద్ధతులలో ప్రజా ఉద్యమాలకు సేవ చేస్తూనే వచ్చారు అలాంటి విప్లవకారుడు మరణించడం మనకు చాలా నష్టదాయకం. మన రాష్ట్ర అభివృద్ధికి కూడా ఇది తీరని లోటు. వారి మరణంపట్ల మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా కరచున సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఆ అమర మూర్తికి మా జోహార్లు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. నరసింహులు (ఆలేరు) :— అధ్యక్షా, ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు నా నియోజక వర్గానికి చెందిన త్యాగమూర్తులు. అలాంటి వారు నా నియోజక వర్గానికి చెందిన వారు కావడం మాకు అదృష్టకరమైన విషయం. వారు మరణించిన విషయం తెలియగానే వ్యక్తిగతంగా నేను ఎంతో బాధపడ్డాను తెలంగాణా ప్రాంతంలోనే

కాకుండా మా నియోజక వర్గంలో కూడా ఆయనగురించి ప్రస్తావన వచ్చినప్పుడు ఆయన చేసిన త్యాగాలగురించి ఈనాటికీ గర్వంగా చెప్పుకొంటారు. ఆయనవంటి త్యాగధనులు చాలా తక్కువగా ఉంటారు. ఆయన మా నియోజక వర్గం రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో తోడ్పడ్డారు. ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఈనాటికీ ఉన్నాయి. వాటన్నింటినీ ప్రజలు మరచిపోలేదని తెలియజేస్తున్నాను. మా పార్టీ తరపునా, ఈనాడు ఒక లెజిస్లేటర్‌గా నాకు ఉన్న ఈ అవకాశాన్ని ఒట్టి వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, కామ్రేడ్ ఏ. ఆర్. తెలంగాణాలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అగ్రగణ్యుడుగానూ, ఆంధ్ర మహసభను స్థాపించిన వారిలో ఒకరిగానూ, తెలంగాణా ప్రజాశీకాన్ని, ఆంధ్ర మహసభ నాయకుడిగా సమైక్యంచేసి ఆనాడు నిరంకుశంగా పరిపాలన చేస్తున్న నిజాము నవాబుకు వ్యతిరేకంగా పోరాడి, ఆ పోరాటం ప్రత్యేకరూపం దాల్చేందుకూ ఆ పోరాట రూపాలను తీర్చిదిద్దడానికి కృషిచేసారు. కమ్యూనిస్టు పార్టీక్రింద వ్యవసాయ కార్మికులను ఏకం చేసి, వారికి నాయకత్వం వహించి తెలంగాణాలో చరపిన చెరగని మహోజ్వలమైన పోరాటాన్ని నడపి-అందులో ఐదు వేల మంది అమరులైనప్పటికీ ఆ పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి సారధ్యం వహించిన వారిలో ఒకరు రామచంద్రారెడ్డిగారు. వారిని పోలీసు యాక్షన్ తదనంతరం జైలులోపెట్టినప్పుడు మేమంతా వారి సహచరులుగా వారితోపాటుజైలులో ఉన్నాం. ఇరుకు గదులలో కాళ్ళకూ, చేతులకూ ఇనుప గొలుసులు వేసి పెట్టారు. ఎత్తుకు తగిన గదిని ఇవ్వకుండా నెలలు, సంవత్సరాల తరబడి ఆ నికృష్టమైన కారాగారంలో ఉండవలసిన పరిస్థితిని కల్పించారు. ఆ తరువాత సాధారణ ఎన్నికలు వచ్చిన విషయం తమకు తెలుసు. ఆ ఎన్నికలలో ప్రజలు గౌరవ ప్రపత్తులతో ఆయనను నిలబెట్టి గెలిపించారు. ఎన్నికలలో మిగతా పక్షాలవారు పునాదులు లేకుండా ఓడిపోయారు. శాసన సభలో ప్రజావాణిని వినిపించడానికి ఆయనకు ప్రజలు అవకాశం కల్పించారు. అలాంటి విప్లవ వీరుడు ఈనాడు లేకుండా పోయినందుకు సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ సందర్భంలో మిగిలిపోయిన మా కర్తవ్యాన్ని నెరవేరుస్తామని శపథం పూనుతూ, కామ్రేడ్ ఏ. ఆర్. కు విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి సతీమణి కమలాదేవిగారికి మీ ద్వారాసానుభూతిని తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

re : Demise of Sri A. Ramachandra Reddy, former Member of A. P. Legislative Assembly.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— అధ్యక్షా, ఆరుట్ల రామచంద్రారెడ్డి గారు మెదక్ జిల్లాకు సంబంధించినవారు కాకపోయినా హైదరాబాదు శాసన సభకు మొదటిసారిగా మెదక్ జిల్లా నుంచి ఎన్నికయ్యారు. వారి పోరాట ఆక్టివిటీస్ మెదక్ జిల్లాలోని సిద్ధిపేట,గజ్వేల్‌లలో కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆయన చిన్న వయసులోనే శాసన సభకు పోటీచేసినప్పుడు మేము కాంగ్రేస్ కార్యకర్తలుగా ఆయనకు వ్యతిరేకంగా ప్రచారానికి వెళ్ళినప్పుడు ఆయనపట్ల ప్రజలు చూపిన ప్రేమ, అభిమానం నాకు ఇప్పటికీ జ్ఞాపకం వస్తోంది. చివరిదాకా కూడా ఆయన ఎంతో ఉత్సాహంతో పట్టుదలతో పని చేసారు. వారూ, వారి భార్యా వ్యక్తిగతంగా మాకూ తెలుసు. వారు మాతో సన్నిహితంగా ఉండేవారు, వారు చనిపోయినప్పుడు నేను చనిపోయానుకొని మొన్న అర్ధ రాత్రి అనేకమంది నాకు టెలిగ్రాములు పంపారు. ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు అనారోగ్యంగా ఉన్నారని నాకు తెలియదు. తరువాత తెలిసింది. ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు అంటే నేనేమోనని భ్రమకొని అనేకమంది టెలిగ్రాములు పంపారు. మొన్న రాత్రి సుమారు 200 టెలిగ్రాములకు ఆరుట్ల రామచంద్రారెడ్డిగారంటే నేను కానని రిప్లయి ఇవ్వవలసినచ్చింది. దీనివల్ల కాంచెం కన్‌ఫ్యూజన్ ఏర్పడింది. ఏది ఏమైనప్పటికీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు ప్రజలకు ఎనలేని సేవ చేసారు. ఒక నెల రోజులు క్రితం ల్యాండ్ రిఫామ్స్ విషయం నాతో చర్చించి బలహీన వర్గాల ప్రజలకు ఈ విధంగా చేస్తే బాగుంటుందని గంటసేపు సమైక్య కమ్యునిస్టు పార్టీ పోయాక అంతకుముందు ఉన్న పార్టీ కార్యక్రమాలను వదలివేసిపోయారని అనేవారు. అప్పటి హైదరాబాదు లాండ్ సెనెస్సి ఆక్టును ఇప్పటి ఆక్టుతో పోల్చి పదే పదే వారు నాతో చర్చించేవారు. వారికీ, నాకూ సభ్యత్వం ఉన్న కాసిసంస్థలు, స్కూల్స్, హస్టల్స్ విషయాలగురించి ఒక నెలరోజుల క్రింద మేము చాలసేపు కూర్చుని మాట్లాడుకొన్నాం. ఇంత త్వరగా హార్ట్ ఎటాక్ వచ్చి పోతారని నేను అనుకోలేదు. వారు పోత హైదరాబాదు రాష్ట్రంలో తెలంగాణా ప్రజలకోసం వారు చేసిన కృషి మనందరికీ మార్గ దర్శకంగా వుంటుంది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక. వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియజేస్తుసెలవు తీసికొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారు కాకలుతీరిన రాజకీయ నాయకులు అనాడు నైజాము ప్రభుత్వాన్ని ఎదిరించి తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్నారు. ఆయన రైతు నాయకుడు; ఆంధ్ర మహసభ నాయకుడు

శ్రీ రామచంద్రారెడ్డిగారు మూడుసారు విధాన సభకు ఎన్నికయ్యారు; ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. ఆయన వయసు 75 సంవత్సరాలు, ఆయన గుండెపోటుతో మరణించారు. వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ గౌరవ సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

ఆంధ్ర ప్రదేశ్ మాజీ విధాన సభ సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి మరణం పట్ల ఈ సభ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు లోన సానుభూతిని తెలియజేస్తున్నది.

The motion was adopted nem con all the Members standing in silence for two minutes.

BUSINESS OF THE HOUSE

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— వి. ఆర్. కాలేజి మెనేజిమేంటుకు వ్యతిరేకంగా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవలసించిగా 829 నోటీసు యివ్వడం జరిగింది. అక్కడ మొత్తం నెల్లూరు పట్టణంకూడా బందు చేయడం జరిగింది. విద్యార్థులు ఆమరణ నిరాహారదీక్ష కూడా చేస్తున్నారు. అయితే, దాన్ని పురస్కరించుకుని డిప్యూటీ స్పీకరుగారు ప్రామీస్ చేశాను. యీరోజు వస్తుందని చెప్పారు. అది చాలా ప్రధానమైన విషయం. దాని గురించి వెంబనే చర్చించాలని మినిష్టరుగారు కూడా వున్నారు. ఒక స్టేటుమెంటు యిస్తే బాగుంటుందని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— వాస్తవమే—అది ఎడ్మిట్ చేయాలా? వద్దా? డిస్కస్ చేయాలి. లిస్టులో లేదు కాబట్టి....

శ్రీ ఎ నరేంద్ర :— మొన్న జరిగిన చర్చ సందర్భంగా తీసుకుంటా మన్నారు. యీ మధ్య ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చారు. దానివల్ల నిన్న ఎజిటేషన్ నిలుపుదల చేయడం జరిగింది. ఏమి ఎస్యూరెన్సు యిచ్చారు. స్టేటుమెంటు యిస్తే సరిపోతుంది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— స్పెషల్ ఆఫీసర్లను ఎపాయింటు చేస్తామన్నారు. వారి వివరాలు వున్నాయండి.

మిస్టర్ స్పీకరు :— ఎజెండాలో లేనిది ఎట్లా చేంబరులో మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దీనికి (829కు సంబంధించి) ఏ మంత్రిగారు సమాధానం యిస్తారు సార్. లేబరు మినిష్టరుగారు లేరు.

re : Hardship Caused to the Farmers
due to agitation by
The Staff of Nagarjuna
Grameena Bank.

మిస్టరు స్పీకరు :— ఫైనాన్స్ అండ్ పవరు మినిస్టరుగారు యిస్తారు.

శ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— 28న తెలుగు గంగ గురించి డిస్కస్ చేయడానికి ఒప్పుకున్నారు. యీ రోజు 28 అండి....

Mr. Speaker :— We are having Business Advisory Committee meeting at 11-00. There, we will decide the date.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— 329—నోటీసు యిచ్చాను. దాని ఆవశ్యకతను ఎమర్జెన్సీకి ఉద్దం చేసుకోపడంలేదు. చాంబరులో కలిసాము. మీరు ఎడ్మిట్ చేసుకోకుండా మేము ఉన్నది ఎందుకండి. మిగతా వారు యిస్తే వస్తుంది. 40 మంది ఆరెస్టుఅయ్యారు. దాదాపు 40 రోజుల నుంచి ఎరుగుచున్నది. మమ్మల్ని బయటకు పంపండి. ఆ క్వచ్చన్ రావాలి, దానికి సమాధానం చెప్పాలి. 329లో చేస్తారా లేదా? మార్షల్స్‌తో బయటకు పంపించండి.

Mr. Speaker :— Ultimately, I am the person here to decide. You cannot insist.

శ్రీ ఎన్ నర్సింహారెడ్డి :— మీరు ఎడ్మిటు చేయకుంటే మేము ఏమిచేయాలి ?

Mr. Speaker :— I will not answer. I will not allow. Please do not exceed your limits. You come and discuss this in my chamber. I will let you know.

MATTER UNDER RULE 329

re : Hardship caused to the Farmers due to agitation by the staff of Nagarjuna Grameena Bank.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— యిప్పుడు యీ సమస్యను తీసుకువచ్చి చాలా రోజులు అయింది. అసలు వారు హంగర్ స్ట్రైకు చేస్తున్నప్పుడు యిలాంటి అర్జెంటు మాటరు పెంటనే వస్తే బాగుంటుంది. దొంగలు పడిన ఆరు నెలలకు వస్తే ఏమిలాభం? లేఖరు మినిస్టరుగారికి లేటరు వ్రాశాను, మొత్తం జిల్లాలో బ్యాంకులు బందు వున్నాయి. వారిని పిలిచి మాట్లాడండని చెప్పాను. రిప్రజెంటేషన్ చేశాను. మీకు నోటీసు యిచ్చి కూడా 15 రోజులు దాటిపోయింది. అసలు దీనివల్ల వచ్చే ప్రయోజనం ఏమి వుంటుంది ? కనీసం ఏమైనా పరిష్కారం చేశారా చెప్పమనండి ?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :—

అధ్యక్షా, నాగార్జున గ్రామీణ బ్యాంకును 1976, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం క్రింద స్థాపించారు. ఇది ఖమ్మం ప్రధాన కార్యస్థానంగా 30-4-1976 నుండి పనిచేయడం ప్రారంభించింది. ఖమ్మం, నల్గొండ జిల్లాలు ఈ బ్యాంకు పరిధి క్రిందకు వస్తాయి. ఆ బ్యాంకు డైరెక్టర్ల బోర్డులో చైర్మనుతోసహా ఈ క్రింద తెలిపిన 9 మంది సభ్యులు వున్నారు :

1. నాగార్జున గ్రామీణ బ్యాంకు చైర్మను.

(కేంద్ర ప్రభుత్వ నామినీలు)

2. డెప్యూటీ మేనేజరు, ఇన్స్పెక్షను డిపార్టుమెంటు,
జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు, హైదరాబాదు.

3. గ్రామీణ పరపతి అధికారి, భారతీయ రిజర్వు బ్యాంకు,
గ్రామీణ ప్రణాళిక, పరపతిశాఖ, హైదరాబాదు.

4. శ్రీ టి. సత్యం, ఖమ్మం.
స్పాన్సరు బ్యాంకు నామినీలు (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) :

5. ప్రత్యేక అధికారి, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు,
స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా, లోకల్ హెడ్ ఆఫీసు, హైదరాబాదు.

6. పర్సనల్ ఆఫీసరు, స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా.
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాదు.

7. డాక్టర్ ఎ. గోపాల్ రెడ్డి, గడ్డిపల్లి.
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.

రాష్ట్ర ప్రభుత్వ నామినీలు :—

8. ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ, ఖమ్మం.

9. ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజెన్సీ, నల్గొండ.

re : Hardship Caused to the Farmers due to agitation by the Staff of Nagarjuna Grameena Bank

ఈ బ్యాంకు జారీ చేసిన మూలధనం రూ. 25 00 లక్షలు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 50 శాతాన్ని విరాళంగా ఇవ్వగా, రాష్ట్రప్రభుత్వం 15 శాతాన్ని, స్పాన్సరు బ్యాంకు మిగతా 35 శాతాన్ని ఇచ్చాయి. ఈ బ్యాంకు కార్యకలాపాలను జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు క్రమబద్ధీకరిస్తుంది. బ్యాంకు యాజమాన్యానికి సిబ్బందికి మధ్య తలెత్తే పారిశ్రామిక వివాదాలు కేంద్ర ప్రభుత్వ కార్మికశాఖ కమీషనరు అధికార పరిధిలోకి వస్తాయి.

విజయవాడలోని కేంద్ర కార్మికశాఖ అసిస్టెంటు కమీషనరు సమక్షంలో కుదిరిన ఒప్పందం అవగాహన ప్రకారం 20-8-1985 నుండి నాగార్జున గ్రామీణ బ్యాంకు అధికార సంఘంవారు, తమ నాగార్జున గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘంవారు తమ ఆందోళనను విరమించుకున్నారు. యాజమాన్యం, బ్యాంకు అధికార్ల సంఘం మధ్య కుదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకుని, 15-8-85 నుండి నాగార్జున గ్రామీణ బ్యాంకు అధికార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. సత్యపాల్‌రెడ్డి ప్రారంభించిన నిరాహారదీక్షను కూడ విరమించుకోవడమయింది.

తమ శాఖలు రుణాలు మంజూరు చేయడం లేదనే విషయానికి సంబంధించి ఎట్టి ఫిర్యాదులు అందలేదని నాగార్జున గ్రామీణబ్యాంకు చైర్మను తెలియజేయగా, బ్యాంకు అవసరమైన పేద రైతులకు వాటిని ఇవ్వనట్లయితే వారు ఇబ్బందులకు గురి అవుతారు కాబట్టి రుణాలు ఆపివేసేందుకు తాము చెనుకాడుతున్నట్లు బ్యాంకు ఉద్యోగులు అధికార్లు తెలియజేశారు.

శ్రీ ఆర్ చెంగారెడ్డి :— సుప్రీం కోర్టుతీర్పుకు సంబంధించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు యిస్తారని చెప్పారు. ఎపుడు యిస్తారు ?

(ఇంటరప్షన్)

శ్రీ పి. మహేంద్రనాథ్ :— రాజీపడ్డారు అధ్యక్షా, యిపుడు ఏమీ జగడాలు లేవు. నిజానికి యీ వ్యవహారం మన రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదు. కేంద్ర ప్రభుత్వ కమీషనరు సమక్షంలో ఉభయులూ కూర్చుని సంధి కుదుర్చుకున్నారు. రాజీ పడ్డారు. యిపుడు ఏమీ డిస్ప్యూట్ లేదని మనవిచేస్తున్నాము.

re : Hardship Caused to the Farmers due to agitation by The Staff of Nagarjuna Grameena Bank

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సంబంధం లేదని మంత్రిగారు అంటున్నారు. లేబరు డిపార్టుమెంటు దీనికి సంబంధం వుంది. మన రాష్ట్రంలో యీ బ్యాంకులు వున్నాయి. రైతాంగానికి లాభం కలుగుతుంది. డబ్బు యిస్తున్నది. రైతుల జీవితాలకు సంబంధించినది కనుక మనకు సంబంధం లేదంటే ఎట్లా ? వారి డిమాండ్లు ఏమిటి? మళ్ళి సమ్మెకు దిగే పరిస్థితి వుంది. వీరు ఏమైనా ఎప్పుడు పెట్టింది? వీరు మెంబర్లు అండి....అని సమాధానం చెపుతున్నారు.

మిస్టరు స్పీకరు :— ఎపుడు సంప్రదింపులు జరిగినవి? ఫర్‌దర్‌గా ఏమైన సంప్రదింపులు జరిగాయా? ఆడగదలచుకున్నారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పెండింగులో ఆగింది. వారి డిమాండ్లు 20-30 వరకు వున్నాయి. అసలు పర్మనెంటుగా ఏమి నేరు? మళ్ళి రాకుండా చేసుకున్న ఒప్పందం ఏమిటి చెప్పండి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— దాదాపు 12 డిమాండ్లు చేశారు అండి. దాంట్లో వీరు, వారు కలిసి రాజీ పడ్డారు. వివరాలు కావాలంటే, తమరు అనుమతి యిస్తే టేబుల్ పైన పెడతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పెట్టమనండి సార్.

మిస్టర్ స్పీకరు — టేబుల్ పైన పెట్టండి?

శ్రీ ఎమ్. రామకృష్ణరావు (ఖమ్మం) :— గత12 సంవత్సరాలుగా పరిష్కారం కాలేదు. ఎన్నో సంవత్సరాలు పరిష్కారం కాకుండా వున్నాయి. అసలు ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి? ఎన్ని సమస్యలు పరిష్కారం కావాలి ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 5 పేపీలో వున్నాయి. అన్ని చదవమంటే చదువుతాను. టేబుల్‌పైన పెట్టండి అంటే పెడతాను

మిస్టరు స్పీకరు :— టేబుల్ పైన పెట్టండి.

(2) re : Closure of Number of Industries in Cuddapah District.

(2) re : Closure of number of Industries in Cuddapah District.

శ్రీ పి. శివారెడ్డి (జమ్మలమడుగు) :— అధ్యక్షా, కడప జిల్లాలో పారిశ్రామిక శాంతి కొరవడిందని, పారిశ్రామిక శాంతి కొరవడడం మూలంగా పరిశ్రమలు మూత పడ్డాయని, కొన్ని పరిశ్రమలు మూతపడే ప్రమాదం పుందని నేను మనవి చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా తీవ్రంగా ప్రబలి వున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పరిశ్రమలే ప్రత్యామ్నాయం అని ఆలోచించే ఈ తరుణంలో ఈ రకంగా పారిశ్రామిక అశాంతి నెలకొనడం మిక్కిలి శోచనీయం, దారుణం అని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా కడప జిల్లాలో పారిశ్రామిక అశాంతి కలగడం వల్ల మూతపడిన, మూతపడనున్న పరిశ్రమల గురించి నేను వివరాలను సభ దృష్టికి తేదలచుకున్నాను. అధ్యక్షా, ప్రొద్దుటూరు ఇండస్ట్రియల్ బెల్టులో ఇంటర్నేషనల్ ప్యాకేజ్ అనే ఒక జూట్ బ్యాగ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ వున్నది. ఈ ఫ్యాక్టరీ యొక్క మేనేజింగ్ పార్టనర్ అయిన శ్రీ జె. ఎ. కృష్ణమూర్తి అనే వ్యక్తిని 29.9.82 వ తేదిన హత్య చేయడం జరిగింది. ఈ హత్య మూలంగా ఈ ఫ్యాక్టరీ మూతపడిందని సవినయంగా మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఈ ప్రశ్నకు సంబంధించిందికాకపోయినా పక్క జిల్లా అయిన కర్నూలు జిల్లాలో మోడరన్ ప్రొడక్ట్స్ అనే ఆగ్రో బెస్టు ఇండస్ట్రీ కూడా శాంతి భద్రతల కారణంగా మూతపడిందని మనవి చేస్తున్నాను. కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలో కోరమాండల్, సి. సి ఐ. ఓక్సాంకో అనే మూడు సిమెంట్ పరిశ్రమలు నెలకొని వున్నాయి. ఈ కోరమాండల్ సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి కొందరు వ్యక్తుల యొక్క స్వార్థ, దౌర్జన్యపూరిత చర్యల వల్ల పారిశ్రామిక అశాంతి నెలకొన్నది. ఈ పారిశ్రామిక అశాంతి కారణంగా పరిశ్రమలను స్థాపించిన యాజమాన్యం వారు అక్కడి పరిశ్రమలను మూసివేసే అవకాశం వున్నది. కాని స్థానిక పరిస్థితుల దృష్ట్యా పరిశ్రమలను మూసివేసినా మెషినరీని తరలించే అవకాశం లేదు కనుక విధిలేని పరిస్థితులలో వారు వీటిని కొనసాగిస్తున్నారని మనవి చేస్తున్నాను, ఈ కోరమాండల్ ఫ్యాక్టరీని స్టార్ట్ చేసినప్పటినుంది అక్కడి అధికారులను కొట్టిన ఉదంతాలు తమకు మనవి చేస్తున్నాను. శ్రీ యం. యస్. అన్సారీ అనే ఎంప్లాయ్‌మెంటు రిలేషన్స్ అధికారిని 9-8-1983 వ తేదిన 2-30 గంటలకు ఆఫీస్‌లో కొట్టడం జరిగింది. అంతే కాకుండా చంద్రశేఖర్ అనే వ్యక్తిని (ఈయన ఎంప్లాయ్‌మెంట్ రిలేషన్స్ ఆఫీసర్‌కు పర్సనల్ అసిస్టెంట్) 9-8-1983 వ తారీకు 2-30 గంటలకు ఆఫీస్‌లోనే కొట్టడం జరిగింది. వారిని కొట్టిన తరువాత ఆరాత్రే వాళ్ళు ఫ్యాక్టరీని వదలి వెళ్ళడం జరిగింది. వాళ్లు వెళ్ళిపోయిన తరువాత కె. నారాయణరావు అనే ఎంప్లాయ్‌మెంట్ రిలేషన్స్ మానేజర్ పదవీ బాధ్యతలు చేపట్టడం జరిగింది, ఈ పదవీ బాధ్యత

(2) re : Closure of Number of Industries in Cuddapah District.

లను చేపట్టిన నారాయణరావుగారిని 29-12-1983 వ తేదిన ఇంటివద్దనే కొట్టడం జరిగింది. ఇటువంటి భయోత్పాదక పరిస్థితులు నెలకొని వున్న సమయంలో కోరమాండల్ ఫ్యాక్టరీలో 468 మంది కార్మికులు పని చేస్తున్నారు. వారిలో దాదాపు 192 మంది నా దగ్గరకు వచ్చి 2వ ప్రత్యామ్నాయ యూనియన్ స్థాపించవలసిందిగా కోరడం జరిగింది. నేను దురుద్దేశంతో కాకుండా కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలని స్థాపించడం జరిగింది. కోరమాండల్ ఫ్యాక్టరీ నా నియోజకవర్గం అయిన కమలాపురానికి కొన్ని వందల గజాల దూరంలో వుంది. ఫౌండేషన్ మొదలుకొని ప్రొడక్షన్ వరకు నా నియోజకవర్గానికి చెందిన ప్రజలే తోడ్పడ్డారు. లేబర్ పని చేశారు. లేబర్ తీసుకున్న డబ్బును డిపాక్టు చేసి యివ్వకుండా యాజమాన్యం వారు లేబర్‌కు అన్యాయం జరుపుతున్నారు. ఈ లేబర్‌కు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలనే ఉద్దేశ్యంతో యూనియన్‌ను స్టార్ట్ చేసిన 5, 6, రోజుల్లోనే యూనియన్‌ను బలపరుస్తున్న కార్మిక సోదరులను కొట్టడం జరిగింది. కార్మిక సోదరులు రిబెల్ కావడం వల్ల కొన్ని ఇన్‌సిడెంట్స్ జరిగినవి. ఇంతే కాకుండా కెక్సాంకోలో మహేశం అనే మేనేజర్‌ను కొట్టడం జరిగింది. ఈ విధమైన పారిశ్రామిక అశాంతి నెలకొని వుండడం వల్ల సి. సి. ఐ. ఫ్యాక్టరీని ఎక్స్‌పాండ్ చేయదలచుకొని కూడా విరమించుకున్నట్లు తెలుస్తున్నది. అంతే కాకుండా సీబాగ్‌గైబిక్ అనేవారు కూడా సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించదలచుకొని కూడా అక్కడి పరిస్థితుల దృష్ట్యా ఆ ప్రయత్నం విరమించుకున్నట్లు తెలుస్తున్నది. పారిశ్రామిక అశాంతిని పారద్రోలి పారిశ్రామికంగా కడప జిల్లాలో ప్రశాంత వాతావరణం సృష్టించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని పరిశ్రమలను నెలకొల్పడానికి ఏర్పాట్లు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. సీబాగ్‌గైబిక్ అనే వారు కూడా పారిశ్రామిక శాంతి నెలకొంటే పరిశ్రమను స్థాపించడానికి అవకాశం వుంది. పరిశ్రమల స్థాపన ముఖంగా జిల్లాలో నెలకొని వున్న తీవ్రమైన నిరుద్యోగసమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంది కనుక ప్రభుత్వం శ్రద్ధతో దీన్ని గమనించి పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

చిన్నతరహా పరిశ్రమల మంత్రి (శ్రీ యస్. రామచంద్రారెడ్డి) :— అధ్యక్షా ఇటీవలి కాలంలో పరిశ్రమల శాంతిభద్రతలకు సంబంధించి కడప జిల్లాలో కొన్ని సంఘటనలు జరిగిన మాట వాస్తవం. ముఖ్యంగా ఇంటర్ నేషనల్ ప్యాకింగ్ కంపెనీకి సంబంధించి కృష్ణమూర్తి అనే మేనేజింగ్ డైరెక్టర్‌ను 29. 9. 1982 తేదీ నాడు హత్య చేయడం జరిగింది. ఆ కేస్‌కు సంబంధించి 28 1 1984 న వారిని

(2) re: Closure of Number of Industries in Cuddapah District.

అడ్జెస్ట్ చేయటం ఆ కేస్‌ను కొట్టి వేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో 13. 6. 1985 నుండి పోలీస్ రక్షణతో సంస్థ నిర్విఘ్నంగా నడపబడుతోంది. అదే విధంగా సి. పి. ఐ. కి సంబంధించి కోరమాండల్‌కు సంబంధించి, మిగిలిన ఫ్యాక్టరీలలో కొంత అశాంతి జరిగిన మాట వాస్తవమే. దానికి కారణం కార్మిక వర్గాల మధ్య ఘర్షణ, అక్కడి స్థానిక రాజకీయ వాయకుల మధ్య. కొంతమంది రైవల్ యూనియన్స్‌కు సంబంధించి, తేడాలు ఉపయోగించుకొని తమ గుత్తాధిపత్యం కోసం. స్వార్థ స్వప్రయో జనాలకోసం మేనేజ్‌మెంటు మీద గుత్తాదిపత్యం వహించి వాళ్లే శాసిస్తు వుండా లనే ప్రద్వేషంతో బెదరింపులు జరిపిన సందర్భాలు వున్నాయి. ఈ కేస్‌కు సంబంధించిన వారందరిపైన పోలీస్ కేస్‌లు పెట్టడం జరిగింది. ముఖ్యంగా 13.6. 1985 నుండి పోలీస్ రక్షణతో పని చేస్తున్న కర్మాగారంలో బలరాం అనే వ్యక్తి అతనికి సంబంధించిన 60 మంది పైన కేస్ పెట్టడం జరిగింది. ఆప్పీల్ హైకోర్టులో పెండింగ్ లో వుంది. వేరే పరిశ్రమలకు సంబధించి గొడవలు జరిపే వారి పైన పోలీస్ వారిని నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవడానికి. కార్మికవర్గానికి, యాజమాన్యానికి మధ్య శాంతి, సహకారం, సుహృద్భావం పెంపొందించే కార్యక్రమాలు జరపడానికి ప్రభుత్వం కావలసిన చర్యలు తీసుకుంది. ఇంతవరకు కడప జిల్లాలో దాదాపు 1700 స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, మరియు మధ్యతరగతి పరిశ్రమలు వున్నాయి. ఈ అశాంతి, గూండా యిజం. రౌడీయిజం కారణాలుగా ఏ ఒక్క పరిశ్రమ కూడా స్థంభించబడలేదు పరిశ్రమలకు సంబంధించిన కార్యక్రమాలు పూర్తిగా జరుగుతున్నాయి.

(Mr. Dy. Speaker in the Chair)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :— ఆధ్యక్షా, మంత్రిగారు జవాబులో 11-00 a.m. ఇప్పుడే శెలవిచ్చారు ఫేషనలిజమ్ అనేది అక్కడ స్పష్టంగా కనపడుతూ ఉంది. వారి యొక్క ప్రాముఖ్యత కోసం, గ్రూపిజం కోసం, పొలిటికల్ ఫేషన్స్ కారణముగా అక్కడి అలజడి ఉందని చెపుతున్నారు. అదే కాకుండా అక్కడ పరిశ్రమలకు కావలసిన రామెటిరియల్ మినరల్స్ ఎక్కువగా లభించడం వల్ల పరిశ్రమలు స్థాపించిన మేనేజ్‌మెంట్స్ లో ఫాషనల్ ఇంటర్‌ఫియరెన్స్. ఒత్తిడి తీసుకువచ్చి వారి వారికి ఉద్యోగాలు కలుగచేయాలని ఒత్తిడి తీసుకురావడం కారణంగా అక్కడ ఇండస్ట్రీస్ పెట్టాలని ప్రయత్నం చేస్తున్నవారు ఈ భయాందోళనల కారణముగా పెట్టడం లేదనే వాస్తవం తెలియ వస్తున్నది. ఈ ఫేషనలిజమ్ ఈ పరిశ్రమలలో ఇంటర్‌ఫియర్ కాకుండా ఉండడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోడానికి సిద్ధముగా ఉందా అని అడుగుతున్నాను.

(2) re : Closure of Number of Industries in Cuddapah District.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— పైవల్ యూనియన్స్ యొక్క సహకారాన్ని పొంది వారితో ప్రత్యక్ష సంబంధం చేసుకున్నా వారి సహకారసానుభూతుల ద్వారా హింసాత్మక రాజకీయాలు ప్రవేశపెట్టి బినామి కంట్రాక్టు కావాలని తమకు సంబంధించినంత వరకు కార్మికులకు ఉద్యోగాలు ఇప్పించుకోవాలనే ఉద్దేశముతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న మాట వాస్తవమే. ఆ ఎటువంటి కార్యక్రమాలు జరగకుండా చూడమని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వడం, వారిపైన పోలీసు ఆక్టు ప్రకారంగా కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు కార్యక్రమాలు సాపీగా జరుగుతున్నాయి. భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకొనే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వపరంగా రక్షణ కల్పించడానికి మేము సిద్ధముగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య (కడప) :— రాయలసీమ ప్రాంతానికి దేవుడు శాపం పెడితే దురదృష్టవశాత్తు మా స్థానిక నాయకులు కూడా అంతకన్నా పెద్ద శాపాలు పెడుతున్నారు. మాకు స్కాంటి రెయిన్‌ఫాల్ ఉన్నా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు మా కడప జిల్లాలో 800 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ రిజర్వ్స్ దేవుడు ఒక ప్రసాదంగా ఇచ్చారు, దాని వల్ల మూడు మేజర్ ఇండస్ట్రీస్ ఒకటి సెంట్రల్ గవర్నమెంట్ తరపున సి సి.ఐ. అలాగే రెండు పైవేటు సెక్టరులో నెలకొల్పిన తరువాత మా స్థానిక నాయకులు ఇండస్ట్రీస్‌ను స్మూత్‌గా రన్ చేయించే అవకాశం ఇవ్వడం లేదు. మా జిల్లాలో ఆవి ఒక రీహెబిలిటేషన్ సెంటర్స్‌గా తయారు అయ్యాయి. వీరికే కంట్రాక్ కేరేజెస్, వీరికే ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టు కెండర్స్, సివిల్ వర్క్స్ వీరికే, పేకింగ్ కంట్రాక్టస్ వీరికే. లేకపోతే ఆఫీసర్స్‌ని కొడతారు. ఇప్పటికే 8 మంది పెద్ద ప్రాజక్టు ఆఫీసర్సు దెబ్బలు తినిపోయారు. కోట్ల రూపాయలు ఇన్‌వెస్టు చేసి స్థానిక నాయకుల మీద ఆధారపడవలసి వస్తోంది. ఆక్కడినుంచి ఇన్‌వెస్ట్‌మెంట్‌ను తీసుకుపోయే దానికి నానా ఆవస్థలు పడుతున్నారు. రాంకా కేబుల్స్ అనేవి కడప జిల్లాలో పెద్ద పరిశ్రమ, మొత్తం జిల్లాకు 50 శాతం మొత్తం ఎన్.ఎ. ఇన్‌కంటాక్స్‌లు వారే కడతారు. అటువంటి ఆతనిపైన లేని పోని స్టంక్స్ జరిపించడంవల్ల ఆక్కడి నుంచి వారి యూనిట్స్‌ని పటుంచెరువుకు షిఫ్టు చేశారు. కడప జిల్లాలో కొత్తగా పెట్టుబడి ఉండే అవకాశం లేకుండా వేరే ఏరియాలకు మైగ్రేట్ అయిపోతుంది ఈ పరిస్థితులలో ప్రభుత్వంకు బాధాకరంగా చెపుతున్నాను. **Law of the land is not prevailing while law of the jungle is prevailing in Cuddapah District.** కాని ఒక ఆరు నెలల క్రితం నుంచి దాదాపు చాలావరకు శాంతి భద్రతలను కాపాడగలిగారు. ఈ ఇండస్ట్రీయల్ లేబరు అన్‌రెస్టుఫుల్

(2) re : Closure of Number of Industries in Cuddapah Distriet.

స్థానిక నాయకుల ప్రేరణవల్ల జరిగిందే కాని నిజముగా లేబర్‌లో అశాంతి వల్కింగు కండిషన్స్, ఎమాల్యుమెంట్స్ తక్కువ కాదు. కాబట్టి ఈ పరిస్థితులలో ప్రభుత్వం స్ట్రెంజెంట్ పీషన్ తీసుకొని ఇండస్ట్రీస్ ప్లెగేట్ కాకుండా ఇంకా ఏక్కువ అక్కడ స్థాపించే దానికి అవకాశాలు కల్పించే దుకు తగిన ఏర్పాట్లు చేయాలని తమ ద్వారా మినిస్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి (రాపూర్) :— ఈనాడు వ్యవసాయ రంగముగా పారిశ్రామిక రంగముగా రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు తీసుకుపోవాలన్న ఆలోచన చేస్తున్న తరుణంలో ఎన్నో అవకాశాలు ఉండి కడప బేసిన్ ఒక ప్రత్యేకమైన విధానముతో ఈనాడు రాయలసీమ ప్రాంతములో అక్కడ మినరల్స్‌తో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోడానికి అవకాశం ఉన్నప్పటికి స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడితో స్థానిక మైన వారి యొక్క ప్రతిష్టను పెంచుకోడానికి చేసూ అక్కడ ఉన్న పరిశ్రమల మీద గుత్తాధిపత్యాన్ని ఏర్పాటు చేసుకోడానికి కార్మిక వర్గాలలో వైషమ్యాలు, కక్షలు రేకెత్తించి ఈ విధమైన పారిశ్రామిక అశాంతిని రేకెత్తించడం చాలా బాధాకరమైన విషయం. ఈనాడు మంత్రిగారు చెప్పినటువంటి జవాబులో అక్కడ స్థానిక నాయకుల ఒత్తిడివల్ల పారిశ్రామిక అశాంతి కారణమని చెప్పడం వారి జవాబులో ఉంది. ఈనాడు సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి యొక్క ఫ్యాక్టరీ స్థాయిని పెంచే దానికి ఎక్స్‌పాన్సన్ యూనిట్‌ను మొట్టమొదట అక్కడ ఏర్పాటుచేయాలని వారు నిర్ణయించడం కాని ఈనాడు అక్కడ ఉన్న అశాంతి కారణంగా అక్కడ ఉన్న నాయకులు గుత్తాధిపత్యం కోసం కక్షలు కారణంగా ఆ ప్రాంతంలో ఎక్స్‌పెన్సన్ యూనిట్ పెట్టకుండా వేరే ప్రాంతానికి తరలించాలన్న ఆలోచన ఆ యాజమాన్యానికి ఉందని చెప్పి మా అందరికి తెలుస్తున్నది. అటువంటి చర్యలు వారు తీసుకుంటే ప్రభుత్వ పరంగా వారికి అన్ని రకాల హామీలు ఇచ్చి ఆ ప్రాంతములో సి.సి.ఐ. ఎక్స్‌పెన్సన్ యూనిట్ పెట్టే దానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు సీఫా అండ్ గేజీ అనేది మల్టి నేషనల్ ప్రాజక్టు అన్నది మనందరికి తెలుసు. వారు కొత్తగా ఈనాడు ఫ్యాక్టరీ పెట్టాలని అనుకున్నప్పుడు ఈ అశాంతి కారణంగా ఆ యూనిట్‌ను అక్కడ పెట్టకుండా వేరే చోటికి తరలించాలని చెప్పి ఆ యాజమాన్యం ఆలోచిస్తున్నదని చెప్పి మా అందరికి సమాచారం అందినది. వీటి అన్నిటి మీద ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆ ప్రాంతములో పారిశ్రామిక అభివృద్ధి జరిపాలి. రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని అందరికి తెలుసు.

పరిశ్రమల ద్వారా కొంతవరకు ప్రజానీకాన్ని ఆదుకోవాలని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఈ రకమైన ఆటంకాలు, ఆవాంతరాల వల్ల కార్యక్రమం ఆగిపోకూడదు, స్తంభించకూడదు అనే సదాలోచనతో బలరామ్ అనే వ్యక్తితో పాటు హత్యా కార్యక్రమంలో పాల్గొనిన 60 మందిని 107 సి ఆర్‌పి సెక్షన్ క్రింద అరెస్టు చేయడం, పారిశ్రామిక వేత్తలకు కావలసిన ప్రయోజనాన్ని ఇచ్చేందుకు ఎప్పటినుంచో మూతపడి ఉన్న ఆ కార్యక్రమాన్ని 1984 వ సంవత్సరములో తిరిగి పోలీసు రక్షణతో ప్రారంభించిన అన్ని రకాల పారిశ్రామికవేత్తలను ఆకర్షించి, వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చి పారిశ్రామిక ఉత్పాదనను పెంచాలనే ఉద్దేశముతో ప్రభుత్వం ఉంది. స్థానికంగా ఉన్న వాటి వివరాలు కూడా నేను చెప్పాను. స్థానిక గా రాజకీయ ప్రాబల్యం కోసం, స్వార్థంకోసం కార్మికనాయకులం అంటూ భుజకీర్తులను తగిలించుకొని యాజమాన్యంపైన ఒత్తిడి తెచ్చే వ్యక్తులలో మానసిక పరివర్తన కల్గిగి వారు ప్రాంతీయ అభివృద్ధికి కావలసిన ఉత్సాహాన్ని ప్రదర్శించి ప్రభుత్వంతో చేతులు కలిపి సహకార సానుభూతులు అందించగలిగినప్పుడు ఈ సమస్య పెద్ద పరిష్కారం కానిదని నేను ఆనుకోను. ఇంతరకు అక్కడ పరిశ్రమలను స్థాపించాలనుకొని స్థలాన్ని తరలించాలి అనుకొనే మాట కాని, రాజకీయంగా ఆ రకంగా ఇబ్బంది గురించి పారిశ్రామికవేత్తల నుంచి ప్రభుత్వానికి రిపోర్టు అందలేదు. అందిన విషయాలలో పరిష్కారం కోసం జిల్లాయంత్రాంగానికి కావలసినటువంటి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎ. రామనారాణరెడ్డి :— ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్ చేన్సన్ యూనిట్ గురించి చెపుతున్నాము. రిలవెంట్ సమాచారం రాలేదన్నారు. ఈ స్పెసిఫిక్ ఇనెస్టెన్స్ మంత్రిగారికి తెలియపరుస్తున్నాను. ఆ యాజమాన్యాన్ని పిలిపించి మాట్లాడి తరలించే విధానానికి స్వస్తిచెప్పించాలని ఇది ప్రభుత్వ పరంగా చేయాలని కోరుతున్నాను. ఈనాడు కర్నూలు జిల్లాలో మోడరన్ ప్రొటిన్స్ ఇండస్ట్రీస్ కాని ఇంటర్నేషనల్ పేకేజ్‌స్ కాని కార్మికులకు యాజమాన్యానికి మరి స్థానిక నాయకుల మధ్య ఉన్న తగాదాల వల్ల మూసి వేయడం జరిగింది. వాటిని తెరిపించి కార్మికులకు సరయిన విధానం చేసి ఆ ప్రాతంములో ఇండస్ట్రీస్ బాగా ఫని చేస్తే దానికిప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇందుకు ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నదో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(2) re : Closure of Number of Industries in Cuddapah District.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఈ రకమైన అశాంతి కలిగినప్పుడు, ఆ విషయం పారిశ్రామిక వేత్తలు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, జిల్లా కలెక్టరు. లేబర్ కమీషనర్ వగయిరాల ద్వారా ప్రభుత్వానికి తెలిసినప్పుడు ప్రభుత్వం రంగంలోకి దిగి ఇద్దరి మధ్యా రాజీకి ప్రయత్నించడం, కావలసిన రక్షణ సదుపాయాలు కలుగచేయడం జరుగుతుంది. కాని ప్రభుత్వానికి ఇంతవరకూ ఎవరి నుండి మాకు ఈ విధమైన ఇబ్బంది వుంది. ఈ కారణాల వల్ల నిర్విఘ్నంగా మా కార్యక్రమాలు జరుపలేకపోతున్నాము. మాకు రక్షణ కావాలి అని విన్నపం రాలేదు, కొత్త పరిశ్రమలు స్థాపించటానికి లెబర్ ఆఫ్ ఇంటెడ్ లార్డు అండ్ మీడియం ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఎనిమిది వున్నాయి. వారు అనేక కారణాల వల్ల ఇంతవరకూ ప్రారంభించినట్లు లేదు. ఎక్కడ్డయినా పారిశ్రామికవేత్తలు గుండాయిజం, రౌడీయిజం వల్ల మేము యీ కార్యక్రమాలను ఖర్చపలేక పోతున్నామని తెల్పిన సందర్భంలో వారికి కావలసిన అన్ని సదుపాయాలూ కల్పుగచేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను.

Sri K. Vidhyadhara Rao :— Ciba & Giegy is hesitant to put up its unit at Yerraguntla, Cuddapah where there are large scale reserves of limestone. Is the Government prapared to discuss with them and see that this unit is located at Yerraguntla ? The international package has got three units, but only one unit is started now. Will the Government discuss with them and see that the whole unit comes into production ?

Sri S. Ramachandra Reddy :— If they are interested in discussing with the Government, Government absolutely no objection and we are prepared to discuss with them.

Sri K. Vidhyadhara Rao :— Since Ciba & Giegy is a multi-national unit with huge capital investment , in the interest of the State Government should take the initiative and have a dialogue with them to see that the plant is not shifted from Cuddapah.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— వారికి వీవిధమైన భయం కాదన లేకుండా వారికి కావలసిన కార్యక్రమాలు ప్రారంభించడానికి వారికి కావలసిన సన్నాహాలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను.

(2) re : Closure of Number of Industries in Cuddapah District.

An Hon. Member :— Is the Goverument prepared to start Industrial Security Force at Yerraguntla ?

Sri S. Ramachandra Reddy ;— If necessary, there is no objection to start.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ పి. శివారెడ్డి :—అక్కడ వున్న కార్మికనాయకులు వారి సహకారం అందిస్తే చేస్తామని చెప్పారు. వారు అంటుకోపోతే పరిశ్రమలను స్థాపించడంమానుకుంటుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— కార్మిక నాయకులు చెప్పినా, పారిశ్రామిక వేత్తలు చప్పినా. వారి సమస్యలను పరిష్కరించటానికి, ప్రభుత్వ పరంగా వారికి కావలసిన సహాయాన్ని అందించటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— ఈ అశాంతి వల్ల ఈ ప్రాంతంలో ఎందుకు ఇండస్ట్రీస్ పెట్టుకోవాలి. ఎందుకు భవిష్యత్తులో ప్రమాదానికి గురి కావాలి అనే ఉద్దేశంతో చాలామంది పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా కడప జిల్లాకు సంబంధించిన వారు ఇతర జిల్లాలకు, లేక ఇతరరాష్ట్రాలకు ఎళ్ళి పరిశ్రమలకి స్థాపించాలనే ఉద్దేశ్యంలో వున్నాయి. కనుక రాయలసీమ ప్రాంతంలో వున్న అశాంతిని తొలగించటానికి, అక్కడ పరిశ్రమలను ప్రోత్సహించటానికి. పునరుద్ధరించటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :— మీడియం ఆండ్ స్మాల్ స్కేల్ ఇంవస్ట్రీస్ 1700 కడపలో వున్న సందర్భంలో గుండాయిజం, రౌడియిజం హత్యలు వల్ల మూడు పరిశ్రమలు కుంటుపడటం జరిగింది వాటని తిరిగి ప్రారంభించటానికి చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భయోత్పాదం. రాక్షస హింసాకాండ వున్న సందర్భాలలో పారిశ్రామిక వేత్తలను పిలిపించి. సాంకేతిక పరంగా కాని, ఆర్థిక పరంగా గాని రక్షణ పరంగా గాని పూర్తి సౌకర్యాలు కలుగచేయటానికి సిదంగా వున్నాము. వారితో చర్చిస్తాము, వారికి కావలసిన సర్వ సదుపాయాలూ కలుగచేస్తామని మనవిచేస్తున్నాను.

(1) re : Large scale smuggling of rice with forged permits in East Godavari and Krishna Districts during August, 1985.

CALLING ATTENCTION MATTERS

re : Large scale smuggling of rice with forged permits in East Godavari and Krishna Districts during August, 1985.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లా మండపేట మండలం ద్వారపూడికి చెందిన శ్రీ రామకృష్ణ రైస్‌మిల్ కంట్రాక్టర్లు శ్రీ సత్తి వెంకట రెడ్డి, ఇంకా కొందరు కలసి కడియం రైల్వేస్టేషను నుండి మహారాష్ట్ర రాష్ట్రానికి బోగస్ పర్మిట్ల మీద బియ్యం రవాణా చేస్తున్నట్లు 3-6-85 న తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుకు పిర్యాదు అందింది. ఆ విషయాన్ని గురించి విచారణ జరపవలసిందిగా కలెక్టరు నిమూఎిభాగాన్ని చెంటనే ఆదేశించాయి. తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు ఇచ్చినట్లుగా దొంగ సర్టిఫికెట్ సృష్టించి, వాటి మీద పైన పేర్కొన్న రైస్ మిల్లర్స్ వాడు వ్యాగన్ ఒక్కంటికి 240 క్వింటాల్స్ చొప్పున 7 వ్యాగన్స్‌లో ముడి బియ్యాన్ని కడియము రైల్వేస్టేషన్ నుండి మహారాష్ట్రకు చెందిన వాడిబందరుకు అక్రమంగా రవాణా చేసినట్లు పై విచారణలో తేలింది. కలెక్టరు కార్యాలయంలోని రికార్డులతో సరిచూడగా ఈ నెంబర్లతో పున్న ధాన్యం రిలీజ్ సర్టిఫికెట్లు నిజానికి రోడ్డు ద్వారా రవాణా చేసుడం కోసం వేరే రైస్ మల్లర్స్‌కు జారీ చేసినవని తెలిసింది. తూర్పుగోదావరి జిల్లా చేములపల్లికి చెందిన ఉదయభాస్కర రైస్ మిల్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ చర్ల రామకృష్ణారెడ్డి అనే అతను అయిదు దొంగ రిలీజ్ సర్టిఫికెట్స్ ఆధారంగా కడియం రైల్వే స్టేషన్ నుండి కేరళరాష్ట్రానికి చెందిన కాలికట్‌కు రవాణా చేయటానికి గానూ వ్యాగన్ ఒక్కంటికి 240 క్వింటాల్స్ చోప్పున అయిదు వ్యాగన్స్‌లో ఉప్పుడు బియ్యాన్ని బుక్ చేసినట్లు పై విచారణలో తేలింది. ఈ రిలీజ్ సర్టిఫికెట్లను సరిచూడగా ఇవి లప్పుడు సర్టిఫికెట్స్ అని, ఈ నెంబరు గల రిలీజ్ సర్టిఫికెట్స్ వాస్తవానికి వేరే రైస్ మిల్లర్స్‌కు ఇచ్చినవని తేలింది. ఈ సమాచారం ఆధారంగా నిమూ విభాగం వారు యీ మిల్లుల మీద 13-6-1985 నుండి 15-6-1985 మధ్య కాలంలో దాడి జరిపారు. అనేకమయిన ఉల్లంఘనలకు గాను ఆ మిల్లుల నుండి మొత్తం 81 లక్షల 98 వేల 180 రూపాయల విలువ గల 12841.25 క్వింటాల్స్ వడ్లు, 2812.24 క్వింటాల్స్ బియ్యము, 527.80 క్వింటాల్స్ నూకలు స్వాధీనం చేసుకున్నారు. నిమూ విభాగం తాలూకూ

(1) re : Large scale smuggling of rice with forged permits in East Godavari and Krishna Districts during August, 1985.

పోలీసు డిప్యూటి ఇన్స్‌పెక్టర్ జనరల్ దాఖలు చేసిన నివేదిక ఆధారంగా 1980 నిత్యవసర వస్తువుల అక్రమ వ్యాపార నివారణ సరఫరాల నిర్వహణ చట్టం క్రింద సత్తి వెంకటరెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి అనే ఇద్దరినీ నిర్బంధములోకి తీసుకోవల సిందని పౌర సరఫరాల కమీషనరు 25-6-1985 వ తేది నాడు ఆదేశించారు. సత్తి వెంకటరెడ్డిని 27-6-1985 నాడు, రామకృష్ణారెడ్డిని 28-6-1985 నాడు నిర్బంధంలోకి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. నిర్బంధితులు ఈ నిర్బంద ఉత్తరు వును సవాలు చేస్తూ సంహా మండలి ముందు విజ్ఞాపన పత్రం దాఖలు చేసుకున్నారు. సలహా మండలి ఈ కేసులోని వాస్తవ అంశాలను, అందుబాటులో వున్న సాక్ష్యాధారాలను పరిశీలించి పౌర సరఫరాల కమీషనర్ జారీ చేసిన ఉత్తరువును ధృవ పరుస్తూ నిర్బంధి తులు పెట్టుకున్న విజ్ఞాపన పత్రాన్ని త్రోసిపుచ్చారు. నిర్బంధితులు హైకోర్టులో దాఖలు చేసుకున్న హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్స్ అదే సమయంలో విచారణకు వచ్చి లీస్టు వెలుపడింది. రామకృష్ణారెడ్డి దాఖలు చేసుకున్న రీట్‌ను హైకోర్టు త్రోసిపుచ్చి అతని నిర్బంధాన్ని ఆమోదించింది, అయితే సత్తి వెంకటరెడ్డిని విడుదల చేయవలసిందిగా హైకోర్టు ఆదేశించింది. ఇటువంటి ఆక్రమ చర్యలను అచూకి లీసి వాటిని మూలంగా అంతం చేయటానికి వీలుగా రోడ్డు రవాన్, రైలు రవానాకు సంబంధించిన జారిచేసిన రీలీజ్ సర్టిపికెట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించవలసి దిగా కలెక్టర్లు, నిఘావిభాగం డిప్యూటి ఇన్స్‌పెక్టరు జనరల్‌కు పౌర సరఫరాల కమీషనర్ ఆదేశాలు జారి చేశారు. కలెక్టర్లు, పౌర సరఫరాకు చెందిన నిఘ విభాగము రిలీజ్ సర్టిపికెట్స్ పరిశీలనను చేపట్టారు. తూర్పు గోదావరి జిల్లా ద్వారపూడికి చెందిన శ్రీ రామకృష్ణ రైస్‌మిల్ 18 తుడుపుడు దిద్దుడు తప్పుడు పర్మిట్ల ఆధారంగా రాష్ట్రేపు వెలుపల ప్రాంతాలకు 4180 క్వింటాళ్ళ బియ్యం రవానా చేసినట్లు తూర్పు గోదావరి వేములపల్లికి చెందిన ఉదయభాస్కర రైస్ మిల్స్ 18 తప్పుడు దిద్దుడు పర్మిట్స్ ఆధారంగా 3120 క్వింటాల్స్ బియ్యాన్ని రాష్ట్రేం వెలుపలకు రవాణా చేపినట్లు పై పరిశీలన సమయంలో విజయవాడలోని నిఘ విభాగం ఈ క్రింది విషయాలను తెలుసుకున్నది గుడివాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర అయిల్ ఆండ్ బాయిల్డ్ రైస్ మిల్ కంట్రాక్టు కంపెని ఒక ముడి బియ్యం వ్యాగన్‌కు కేరళకు 8 వ్యాగన్‌ల ఉప్పుడు బియాన్ని తప్పుడు రీలీజ్ సర్టిపికిట్స్ ద్వారా ఎగుమతి చేసింది. అలాగే ప్రభాకర మొదరన్ రైస్ మిల్ కంట్రాక్టు కంపెని మహారాష్ట్రికు ఒక ముడి బియ్యం వ్యా న్‌ను, కేరళకు 3 ఉప్పుడు బియ్యం వ్యాగన్‌లను తప్పుడు రీలీజ్

(1) re : Large scale smuggling of rice with forged permits in East Godavari and Krishna Districts during August; 1985.

సర్టిపికెట్ ద్వారా ఎగుమతిచేసింది వెంటనే నిఘ విభాగం వారు ఆ రెండు మిల్లులమీదా దాడి జరిపి మిల్లులను తనిఖీ చేసినది. 1650 క్వింటాళ్ళ పండ్లు 1758.16 క్వింటాళ్ళ ఉప్పుడు బియ్యం, 1010.52 క్వింటాళ్ళ ఉప్పుడు బియ్యం నూకలు, 117.66 క్వింటాళ్ళ ముడి బియ్యం 140.60 క్వింటాళ్ళ ఉప్పుడు బియ్యం నూకలు మిశ్రమాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటి అన్నిటి విలువ 12 లక్షల 66 వేల 718 రూపాయల 50 పైసలని తేలింది. తనిఖి సమయంలో హాజరైన గుడివాడలోని దుర్గామల్లేశ్వర రైస్ మిల్ లోని గుమాస్తా అయిన త్రిపురనేని సత్యనారాయణను, గుడివాడలో వున్న ప్రభాకరమొదరస్ రైస్ మిల్ గుమాస్తా అయిన పోలపరపు కోటేశ్వరరావును అరెస్టు చేయడం జరింది. 1958వ నిత్యవసరవస్తువుల చట్ట-క్రింద చిట్టచివరకు యాజమానులే భాద్యవహించవలసి వుంటుంచె కాబట్టి విజయవాడలోని నిఘవిభాగం ఆ రెండు మిల్లుల మేనేజింగు పార్టనర్స్ పై చర్య తీసుకోటానికి కృష్ణా జిల్లా కలెక్టరుకు నివేదిక సమర్పించింది. దానిమీద 1950 నిత్యవసర వస్తువుల ఆక్రమ వ్యాపార నివారణ సరఫరాల నిర్వహణ చట్టం నిబంధనం క్రింద దుర్గా మల్లేశ్వర మిల్ మేనేజింగుపార్టనర్ తుమ్మల రామబ్రహ్మాంను, ప్రభాకర రైస్ మిల్ మేనేజింగు పార్టనర్ దుగ్గిరాల జగన్మోహనరావును నిర్బంధంలోకి తీసుకోవలసిందిగా కృష్ణా జిల్లా కలెక్టరు 31-7-85 న ఉత్తరపు జారి చేశారు. ఆ ఇద్దరు వ్యక్తులు పరారీలో వున్నందు వల్ల ఇంకా నిర్బంధంలోకి తీసుకోలేదు. వారిని పట్టుకోవటానికి కృషి చేస్తున్నాము ఈ లోగా కృష్ణా జిల్లా కలెక్టరు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని నిబంధనల ప్రకారం 82,85 విభాగాల క్రింద వారి వారి ఆస్థులమ. జప్తు చేయడానికి తదుపరి చర్య తీసుకోవడం జరిగింది. రైలు రికార్డులు సంబంధిత కలెక్టరేట్‌రికార్డులకు అనుకూలముగా వున్నాయా లేదా అనేది క్షుప్తంగాపరిశీలించాలని ఆదేశాలు జారి చేయడం జరిగింది అందుచేత రెవి ఉత్తరువులోని వివిధ నిబంధనలను ఉల్లంఘించిన దోషులందరి పైన చర్య తీసుకోవడం జరుగుతున్నది. 9 జిల్లాల విచారణలు ఇప్పటివరకూ పూర్తి అయ్యాయి ఈ జిల్లాలతో దొంగ రిలీజు సర్టిఫికెట్స్ ద్వారా రవాన చేసినట్లు మా దృష్టికి రాలేదు. మిగిలిన జిల్లాలలో దర్యాప్తు కొనసాగుతున్నది. దొంగ రవాన, ఆక్రమ

(1) re : Large scale smuggling of rice with forged permits in East Codavary and Krishna Districts during August, 1985,

వ్యాపారము ఆక్రమ నిల్వల బెదదను సమూలంగా అంతమొందించటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని, పని చేస్తుందని మనవిచేస్తున్నాను.

-20 a.m. శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— ఇప్పుడు తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలో భారి ఎత్తున ఫోర్జరీ పర్మిట్లతో దొంగరావాణా జరిగిన కేసుల గురించి విన్నాము. ఎన్. జి. వో. ల సమ్మె సందర్భంలో ఇంతకంటే పెద్ద ఎత్తున ఫోర్జరీ పర్మిట్లతో తమిళనాడు మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు బియ్యం తరలించడం జరిగింది. దానిలో అధికారుల పాత్ర వున్నట్లు తెలుస్తున్నది. గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసర్స్ యొక్క అసమర్ధత వల్ల, లోపాల వల్ల ఇది జరిగింది కనుక పరిమిట్ సిస్టమ్‌ను మార్చ వలసివుంది. బ్యాంకులలో చెక్స్ ఒక సిస్టమాటిక్ కోడ్ నిర్ణయించి ఇచ్చినట్లుగా అటు వంటి విధానం ఈ పర్మిట్లు ఇచ్చేచోట అవలంబించి సంతకాన్ని చెరిపై చేసే పద్ధతి వుండి, తగిన చెక్ వుండే పద్ధతిని ప్రవేశపెట్టాలి. ఈ పర్మిట్లు ఇచ్చే విధానంలో కట్టుదిట్టమైన విధానం తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యుల సూచనను ప్రభుత్వం పూర్తిగా ఆమోదిస్తున్నది. దీనిని ఆరికట్టాలనే ఉద్దేశ్యంతోనే పర్మిట్స్ గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ చేయించి ఒక కాపిని యే యే రైత్వేస్టేషన్స్‌కు రావాణా చేయటానికి నిర్దేశించబడ్డాయో ఆక్కడకు పంపించడం, ఏవిధంగా రావాణా చేయబడతాయో ఆ వివరాలు కలెక్టరు తెలియపర్చడం చెయాలని నిర్దేశించడం, అలాగే గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసర్ స్పెసిమన్ సిగ్నేచర్ రైత్వేస్టేషన్స్‌కు, చెక్‌పోస్టులకు పంపించి ఆక్కడ వారు ఆ సిగ్నేచర్‌ను వెరిపై చేసి చూడాలని ఆలా నివారించటానికి ప్రభుత్వం ఆలోచించి ప్రవేశపెడుతుందని, దొంగ నిల్వలను, ఆక్రమ రావాణాను ఎవరు ఆచూకీ ఇస్తారో వారికి ప్రభుత్వం ప్రకటించినట్లుగా డబ్బు ఇవ్వటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఈ విషయంలో బహుమతులు సకాలంలో ఇస్తే ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆ ద్రోహుల వివరాలు అందచేయటానికి వీలుంటుందని, ఇటువంటి చర్యలన్నీ ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— మిల్లుల యొక్క భాగస్వాములు, మేనేజింగ్ పార్టనర్స్ అందరూ తప్పుడు పనులలో వచ్చే డబ్బులో వాటలు పంచుకుంటున్నారు కాని

(1) re : Large scale smuggling of rice with forged parmits in East Godavary and Krishna Districts during August, 1985.

కేసులలో మేనేజింగ్ పార్టనర్స్‌తో పాటు ఇతర పార్టనర్స్ మీద కూడా చర్యలు తీసుకుంటే ఇలాంటి తప్పుడు పనులు జరుగవు కనుక మొత్తం అందరి పార్టనర్స్‌పై చర్యలు తీసుకునే విధానం చేపడతారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— కొంతమంది బినామీదార్ల పేరుతో అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. మేనేజింగ్ పార్టనర్స్‌ను నామమాత్రంగా పెట్టి వెనుకవుండి ఇలాంటి అక్రమ రవాణా చేయిస్తున్నవారు వున్నారు. మొత్తం అందరు పార్టనర్స్ బాధ్యత వహించాలనే భావనను గౌరవసభ్యులు వ్యక్తపరిచారు. నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తూ అందుకు తగు నిర్ణయం కూడా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యు. కృష్ణారావు (నాగారం) :— ఇందులో ఎంతమంది ఆఫీసర్లు ఇన్‌వాల్వ్ అయ్యారు ? పట్టుకున్న రైస్‌మిల్స్ లైసెన్సులు కాన్సిల్ చేశారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— జిల్లా కలెక్టరు యీ విషయాలు విచారణ చేయడం జరుగుతున్నది. ఏ అధికారులకు ప్రమేయం వున్నదో వారందరినూ బయటకు లాగి సక్రమమైన చర్య తీసుకొవడం జరుగుతుంది. ఆ రైస్ మిల్స్ లైసెన్స్ వెంటనే కాన్సిల్ చేయడం కూడా జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటకృష్ణారావు (కొవ్వూర్) :— అధ్యక్షా, రైస్ మిల్లులను 11.30 a.m కాన్సల్ చేశారని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ కాన్సిల్ చేసిన మిల్లుల పేర్లు వారి వద్ద వుంటే చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏ మిల్లుల నుండి అయితే దొంగ సరుకును పట్టుకోవడం జరిగిందో, ఎవరైతే దొంగ రవాణా చేస్తున్నారని తేలిందో వారికి వెంటనే నోటీసులు యిచ్చి లైసన్సులను రద్దు చేసే విషయములో ప్రభుత్వం తీవ్రమైనటువంటి చర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

(2) re : Damage of procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in Prakasam district

2. re : Damage of Procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in Prakasam district.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో రాష్ట్రీ పౌర సరఫరాల సంస్థకు చెందిన రూ. 2 కోట్ల విలువగల బియ్యం సేకరణలో లోపాలవల్ల పాడై పోయాయన్న విషయం గురించి, ఆ సంస్థ మేనేజింగు డైరెక్టరు, ప్రకాశం జిల్లా కలెక్టరుతో కలిసి స్వయంగా విచారణ జరిపారు. పౌరసరఫరాల సంస్థ గోదాములను తాలూకా స్థాయి స్టాకిస్టు పాయింట్లను తనిఖి చేశారు. నిల్వచేసిన బియ్యం బస్తాలలో చుట్టూ వున్న బస్తాల నుండే కాకుండా, వాటి మధ్య వున్న బస్తాల నుంచి కూడా విశ్లేషణ కోసం మచ్చులను తీసుకోవడం జరిగింది. నిల్వలు ఏ మాత్రం పాడై పోలేదని తనిఖిలో వెల్లడ యింది. నిల్వల నాణ్యతను కాపాడి, వాటిని భద్రపరచడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవలసిందిగా కలెక్టర్లను, సంస్థ అధికార్లను ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆంతేకాక, వినియోగదారులకు సగటు నాణ్యత గల బియ్యాన్ని మాత్రమే సరఫరా చేసేటట్లు చూడవలసిందిగా జిల్లా అధికారులకు కూడా ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ వి.వి. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఆక్కడేమో బియ్యం చెడిపోలేదు. మేనేజింగు డైరక్టరు, కలక్టరు. వెళ్ళి చూశారు. బాగానే వున్నవి అంటున్నారు. అక్కడ హాస్టల్స్‌కు సప్లయి చేసిన బియ్యం, పురుగులు పట్టి వాసన వేస్తున్నందున, వాటిని వుపయోగించడం వల్ల అక్కడ వున్న విద్యార్థుల కొంత మంది ఆరోగ్యం చెడిపోయిందన్న విషయం అక్కడ వున్న జాయింటు కలక్టరు కన్‌ఫర్మ్ చేశారు. హాస్టలుకు యిచ్చిన బియ్యం మాత్రం చెడిపోయినవి, మిగతా వున్నటువంటివి బాగానే వున్నవి అని వారు అంటున్నారు. ఇది కాంట్రడిక్టింగుగా వుంది. ఈ కార్పొరేషనువారు కొనడములోనే నాణ్యత లేని ముక్కిపడిన బియ్యాన్ని కొన్నారు. అలాంటి వాటిని సప్లయి చేయడంవల్ల హాస్టలు విద్యార్థులకు రోగాలు రావడం జరిగింది. ఇప్పుడేమో ఏమీ చెడిపోలేదంటున్నారు. దానిమీద సమగ్రమైనటువంటి విచారణ జరిపి తిరిగి తెలియజేస్తారా? ఎండి. కలక్టరు వెళ్ళి చూశారంటున్నారు. కాని అక్కడి జాయింటు కలక్టరు స్టేటుమెంటు యిచ్చారు—హాస్టలుకు యిచ్చిన బియ్యం తప్ప మిగతా అన్ని బాగా

(2) re : Damage of procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in prakasam district.

వున్నవి అన్నారు. హాస్టలుకు ఎక్కడి నుండి సప్లయి చేశారు. ఎవరు సప్లయి చేశారు? అవి చెడిపోవలసిన అవసరం ఏమి వచ్చింది.

శ్రీ ఎన్. టి. రామారావు :— కందూరులో మూడు హాస్టళ్ళు వున్నవి. నెంబరు 1, 2, 3 అని యీ దురదృష్టకరమైనటువంటి సంఘటన మూడవ హాస్టలులో జరిగింది. ఆవే గనుక మురిగి పోయిన బియ్యం. పురుగు పట్టిన బియ్యం అయితే మిగతా హాస్టల్స్‌లో కూడ యిటువంటి సంఘటన జరిగి వుండవలసింది. కాని జరుగలేదు. దీని విషయములో చేసిన దర్యాప్తులో తేలిందేమంటే ఆక్కడ వంట వండేటప్పుడు ఆ వంట మనిషి బియాన్ని శుభ్రంగా నీటితో కడగనందువల్ల ఆటువంటిది జరిగింది. దానివల్ల విరోచనాలు, వాంతులు ఆబిడ్డలకు సంభవించడం జరిగిందని తేలింది. హాస్టలు వార్డెను టూర్‌లో వున్నందువల్ల యీ అజాగత్తకుకారణభూతులగుటవల్ల వారిద్దరిని కూడ, వంట మనిషిని, వార్డన్‌ను పనిలోనుండి తొలగించడంజరిగించని మనవిచేస్తున్నాను. అది కేవలం రిపోర్టులో తేలిన విషయం. వారి అజాగ్రత్తవల్ల ఇది జరిగిందిగాని బియ్యములో పురుగులు వుండడం వల్లగాని ముక్కిపోవడం వల్లగాని కాదు మిగతా బియ్యము విషయములో చక్కగా స్ప్రేయింగు చేసి శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. నష్టం మాత్రం ఏమీ జరుగలేదు బియ్యము విషయములో — రెండు కోట్లు పెట్టి కొన్నవి — ఒక హాస్టలులో మాత్రమే ఆజాగ్రత్తవల్ల యీ దురదృష్టకరమైనటు పరిణామం సంభవించిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కార్పొరేషను యం.డి. ఆక్కడి కలక్టరు వెళ్ళి తనిఖి చేశారంటున్నారు. కాని వారి ఆఫీసర్సు నాణ్యత లేని బియ్యాన్ని కొన్నారని ఖచ్చితంగా తెలియవచ్చింది. వారిని గాకుండా వేరే వారిని పంపించి ఎంక్వయిరీ చేయించి, బియ్యం నాణ్యతను పరీక్షించి తిరిగి చెబుతారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— నేనే ఆ బియ్యాన్ని ప్రత్యేకంగా చూడడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ విషయములో సబ్‌స్టాండర్డు క్వాలిటీని కొనడం జరుగలేదు. కొంత నిర్లక్ష్యం వల్ల అజాగ్రత్తవల్ల యిటువంటి ప్రమాదం సంభవించింది. దాని విషయములో చర్య తీసుకోవడం జరిగింది. తాలూకా లెవలు స్టాకిస్టు తనిఖి చేయడం, యీ బియ్యం విషయములో జాగ్రత్త స్ప్రేయింగు చేయించి శుభ్రపరచవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది.

(2) re : Danmage of procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in prakasham district.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇంకొకసారి ఎవరినైనా పంపించి వేరిఫై చేయించండి. ఎందుకంటే అక్కడ వున్నటువంటి బియ్యం పురుగుబట్ట వున్నవి క్వాలిటి లేనటువంటి బియ్యాన్ని కొన్నారు, అది ఆలోచించవలసిన విషయం. ఒకసారి ఎంక్వయిరీ చేశారు. దానిని కప్పిపుచ్చడానికి అక్కడ వారు ఏదైనా చేసి వుంటారు. ఇంకొక సారి ఆఫీసర్సును పంపించి ఎంక్వయిరీ చేయించుమని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషను ప్రభుత్వపరంగానే జరుగుతోంది. అక్కడ ఏమైనా అవకతవకలు వున్నాయనే అనుమానం వస్తే మరొక సారి కలక్టరు గారికి ఆదేశాలు యివ్వడం జరుగుతుంది—ప్రత్యేకంగా మరొకసారి తనిఖి చేసి మిగతా హాస్టల్సు విషయములో కూడ రిపోర్టు పంపించుమని

శ్రీ కె. ఆదెన్న (సంతకూతలపాడు) :— పురుగులు పట్టిన బియ్యం కందుకూరు హాస్టలు నెం. 1కి సప్లయి చేయడంవల్ల, వాటిని వాడడంవల్ల అచ్చట విద్యార్థులు అనారోగ్యానికి గురి అయినారు. అచ్చటి వార్డన్ ఒంగోలులో ఉంటున్నాడు, కందుకూరులో ఉండడం లేదు. ఈ సంఘటన జరిగిన రెండు రోజులవరకు ఆ వార్డెన్ కందుకూరు వెళ్ళలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆ వార్డెన్‌ను, దీనికి బాధ్యులైన వంట మనిషిని సస్పెండు చేయడం జరిగింది. ఇటువంటి నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం మన్నించదని మనవి చేస్తున్నాను. ఇటువంటి సంఘటనలు ఇకముందు జరుగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనడం జరుగుతున్నదని. మనవిచేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— సివిల్ సప్లయి కార్పొరేషనులో....

మిస్టరు డిప్యూటి స్పీకరు :— నాకు ఇచ్చిన పేర్లలో మీ పేరు లేదు. ఒక ప్రొసీజరు ప్రకారం కాసనసభను నడిపించవలసిన అవసరం ఉంటుంది. మీరు అనుభవజ్ఞులు. మీకు బాగా తెలుసు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అండర్ ప్రోటెస్టు నేను విరమించుకొంటున్నాను.

శ్రీ జి. ఐచ్చయ్యచౌదరి :—కందుకూరు కోఆపరేటివ్‌నుంచి వచ్చిన ఐస్తాలో ఒక ఐస్తా అటువంటిది వచ్చినట్లు తెలుస్తున్నది. మంత్రి వచ్చిన స్టాకును అంగుంచి

(2) re : Damage of procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in prakasham district

వెనుకాల వచ్చిన స్టాకును వాడుతున్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే ముందు వచ్చిన స్టాకులో కొన్ని బస్తాలు వాడిన తరువాత మరల స్టాకు వస్తే ముందు వచ్చిన స్టాకు పైన వేస్తున్నారు. అందుచే వెనుకాల వచ్చిన స్టాకును ముందు వాడడం, ముందు వచ్చిన స్టాకు నిల్వ అయిపోవడం జరుగుతున్నది. అందుచేత పాత స్టాకుకు ముందు ఇచ్చి తరువాత వచ్చిన స్టాకును తరువాత ఇచ్చే పద్ధతి అవలంబిస్తారా ? కందుకూరులో హాస్టలి నెంబరు 8తో ముందు వచ్చిన స్టాకును తరువాత వాడడంవల్లనే ఆ విధంగా జరిగింది. అందుచేత ఆ విధంగా జరగకుండా చేస్తారా ? ఆ గొడౌన్సులో పురుగు మందులు సరిగా కొడుతున్నారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవసభ్యుల సూచనతో నేను ఏకీభవిస్తున్నాను. అటువంటి చర్యలు తీసుకోవడం జరిగింది. తాలూకా లెవెల్ స్టాకు సెంటరునుంచి 179 సెయిడ్ ప్రయిస్ షాపులకు బియ్యం సరఫరా చేయడం జరుగుతున్నది.

ఈ సంఘటన కందుకూరు హాస్టలు నెంబరు 8లో సంభవించింది. ఇటువంటి సంఘటనలు ఎక్కడా సంభవించకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నది. ఆయా హాస్టల్సుకు ఎంతవరకు బియ్యం కావాలో అంతవరకే తాలూకా లెవెల్ స్టాకు సెంటర్సు నుంచి సప్లయి చేయడం జరుగుతున్నది. ఎంతవరకు కావాలో అంతవరకు సప్లయి చేస్తాము. ఉన్నటువంటి స్టాకును మందులు చల్లే విధానం అవలంబించుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. అచ్యుతకుమార్ (కొండపి) :— కందుకూరు తాలూకా సివిల్ సప్లయిస్ గొడౌన్సు లో .....

మిస్టరు డిప్యూటి స్పీకరు :— గౌరవసభ్యులు నాతో కోఆపరేట్ చేయాలి. పేర్లు ఎవరివైతే ఉన్నాయో వారే అడగాలి.

శ్రీ జి. అచ్యుతకుమార్ :— నేను ఆ తాలూకాలోని శాసనసభ్యుడిని.

మిస్టరు డెప్యూటి స్పీకరు :— అటువంటప్పుడు మీరు పేరు ఇవ్వాలి కదా.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరి) :— డెమోక్రటిక్ సిస్టంలో అలాగ స్టిఫ్‌గా ఉంటే హౌసును పడుపలేము. కొంచెము లిబరల్‌గా ఉండాలి.

(2) re : Damage of procured rice worth two crores of rupees due to negligence of the concerned officials in Prakasham district

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— మొదట ఇచ్చినవారి పేర్లు ప్రింటు అవుతాయి తరువాత ఇచ్చినవారి పేర్లు ప్రింటు కావు. అందుచేత అందులో పేర్లు లేకపోయినా ఇదివరకు అనుమతి ఇచ్చేవారు. అది వారి ఏరియా కనుక వారికి అనుమతి నిస్తే బాగుంటుంది. ఎవరి పేర్లు ఉంటే వారే అడగాలని మనం బిఎసి లో అనుకున్న మాట నిజమే. ఇది ఒక పార్టీ సమస్య కాదు. ఆ లోకల్ శాసనసభ్యునికి ఆ సమస్య గురించి తెలుస్తుంది కనుక ఆయన పేరు లేకపోయినా మాట్లాటటానికి అనుమతి ఇస్తే బాగుంటుంది. ఇదివరకు ఆ విధంగా పర్మిషను ఇచ్చారు. ఇప్పుడు ఆయనకు పర్మిషను ఇస్తే ఇరెగ్యులర్ పర్మిషను కాదు.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :— అచ్యుతకుమార్ గారు పేరు ఇచ్చారా ?

శ్రీ ఎ. నరేంద్ర :— లేదు. పేర్లు ఇచ్చినవారం ఉన్నాము. మాకు అవకాశం ఇవ్వడం లేదు. మా హక్కులను హరించి వేస్తున్నారు.

(ఇంట్రప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి :— సివిల్ సప్లయిస్ కార్పొరేషనువాళ్ళు రైతుల దగ్గర కాని మిల్లర్ల దగ్గర కాని ప్రొక్యూర్‌చేసే రైసును భద్రం చేయడానికి గొడౌన్ ఫెసిలిటీసు లేవు. అందుచేత యీ సరుకు పాడయిపోతున్నది. వాటిని భద్రం చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. ఇది నా సలహా.

(ఇంట్రప్షన్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు అనుభవజ్ఞులు, మీకు ప్రొసీజరు తెలుసు. మీరు యీ విధంగా మాట్లాడితే ఎలాగ ?

శ్రీ సి. నర్సిరెడ్డి :— మీరు నాకు అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదు. నేను ఒక సలహా ఇచ్చాను. ఆ సలహా కావాలని అనుకుంటే ప్రభుత్వం తీసుకుంటుంది లేకపోతే లేదు.

శ్రీ కె. బాపిరాజు :— నాకు ఒక క్లారిఫికేషను కావాలి. నేను డిప్యూటీ స్పీకరుగారికి రిమైండు చేస్తున్నాను. ఆ లిస్టులో పేరు లేకపోయినా ఆ ఎరియా శాసన సభ్యుడు మాట్లాడుటకు పర్మిషను ఇచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుచే అచ్యుతకుమార్ గారిని మాట్లాడుటకు పర్మిట్ చేయాలని కోరుతున్నాను.

(3) re : Misappropriation of nearly one lakh rupees dy Sri Chippa Narayana. Chairman p. A. C. Cs. of pedda Kadapagal Village in Nizamabad district

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఆ ఏరియా శాసనసభ్యుడు అంటున్నారు కనుక వారికి పర్మిషను ఇస్తున్నాను

శ్రీ జి. ఆస్యుతకుమార్ :— కందుకూరు గోదాములలో యీనాటికి వురుగులు 11-50 a.m ఉంటున్నాయి. ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చాము అన్నారు. అక్కడ ఎవరూ పాటించడం లేదు. కలెక్టరు, జాయింట్ కలెక్టరు వెళ్ళినప్పుడు అంతా కరక్టుగా ఉందని చూపుతున్నారు. డీప్‌గా వెళ్ళి చూస్తే కనిపిస్తుంది. డీలర్స్ వెళ్ళినప్పుడు చెక్కర, బియ్యం చూస్తే వంటి నిండా పురుగులు పడుతున్నాయి-విచారకరమైన విషయం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది ?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఎప్పటికప్పుడు నిర్దీత కాలంలో మందులు స్ప్రే చేయడం జరుగుతున్నది. ఎప్పటికప్పుడు సకాలంలో ఇలా చేయడం జరుగుతున్నది. ఈ హాస్టల్ విషయంలోనే ఇలా జరిగింది. ఏమైనా పరిశీలిస్తాము.

(3) re : Misappropriation of nearly one Lakh Rupees by Sri Chippa Narayana, Chairman, P. A. C. Cs. Of Pedda Kadapagal Village in Nizamabad District.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఆధ్యక్షా, పెద్ద కొడపగల్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక అందలేదు. చైర్మన్ గాని సొసైటి మేనేజింగు కమిటీ గాని నిధులు దుర్వినియోగం చేసినట్లు లేదా ఆవకతవకలకు పాల్పడినట్లు జిల్లా కోపరేటివ్ అధికారికి గాని డివిజనల్ కోపరేటివ్ అధికారికి గాని ఏవిధమైన విన్నపాలు అందలేదని రిజిస్ట్రార్, కోపరేషన్ తెలిపారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు కూడా ఈ సొసైటిలో అవకతవకలు జరిగినట్లు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. నిధుల దుర్వినియోగం ఏమైనా జరిగిందేమో పరిశీలించడానికి రికార్డ్సు తనిఖీ చేయడానికి తాలూకా సహకార అధికారిని పంపవలసిందిగా

జిల్లా కోపరేటివ్ అధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అవకతవకలు జరిగినట్లు యీ తనిఖీలో తెలిస్తే ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుంది.

శ్రీ బి. పండరి (జక్కల్) :— మంత్రి చెప్పింది కరక్టు కాదు. నేను సంబంధిత జిల్లా అధికారులకు చెప్పినా ఇంతవరకు చర్య తీసుకోలేదు—రెండు సంవత్సరాలు అయింది మిస్‌ఆప్రాప్రియేషన్ జరిగి. ఇది నా జక్కల్ నియోజకవర్గంలోనిది. మాది చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ హరిజనులు. గిరిజనులు ఉన్నారు. చైర్మన్ చిప్ప నారాయణ ఎవరికి లోన్సు గానీ పెర్మిట్స్ గానీ ఇవ్వలేదు. వారికి చదువు రాకపోవడం వల్ల వేలిముద్రలు తీసుకుని, వారికి ఏమీ ఇవ్వకుండా చిప్ప నారాయణ దుర్వినియోగం చేస్తున్నారు. ఆయన ఇల్లు, భూమి కొనుక్కోవడం జరిగింది. వారి పై కఠిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడు :— 26-8-85 న డి. సి. ఓ. సూమోటోగా 56 సెక్షన్ ఎంక్వైరీ వేయడం జరిగింది. అధికార దుర్వినియోగం జరిగితే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

(Sri H. B. Narsa Gowd in the Chair.)

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Certain rules issued under sub-section (2) of section 69 of the A.P. Panchayat Samithis & Zilla Parishads Act, 1959.

1. Srt K. Ramachandsa Rao :— Sir, I lay on the Table :

"Copies of the following notifications with which certain rules have been made, as required under sub-section (2) of Section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959."

Sl. No.	G. O. Ms. No. and Date	Dt. of publication in the Gazettee
(1)	(2)	(3)
1.	G.O.Ms. No. 159, P.R., (Sam I) Department, D/ 2-4-1985	6-4-1985

2.	G.O.Ms. No. 160, P.R., (Sam.I), Department, D/ 2-4-1985.	6-4-1985
3.	G.O.Ms. No. 227, P.R., (Sam); Department D/ 4-5-1985.	23-6-1985
4.	G.O.Ms. No 260. P.R., (Sam.I), Department D/ 16-5-1985	17-5-1985
5.	G.O.Ms. No. 269, P.R., (Sam.I), Department D/ 18-5-1985	21-5-1985
6.	G.O.Ms. No. 279, P.R., (Sam.I), Department D/ 25-5-1985	13-6-1985
7.	G.O.Ms. No. 294, P.R., (Sam.I), Department D/ 5-6-1985	1-8-1985
8.	G.O.Ms. No. 309, P.R., (Sam.I), Department D/ 17-6-1985	22-6-1985
9.	G.O.Ms. No. 311, (Sam.I), Department D/ 21-6-1985	11-7-1985
10.	G.O.Ms. No. 325, P.R., (Sam.I), Department D/ 28-6-1985	11-7-1985
11.	G.O.Ms. No. 346, P.R., (Sam.I), Department D/ 10-7-1985	11-7-1985
12.	G.O.Ms. No. 347, P.R., (Sam.I), Department D/ 10-7-1985	11-7-1985
13.	G.O.Ms. No. 360, P.R., (Sam.I), Department D/ 22-7-1985	23-7-1985

G.O.Ms. No. 8, IU & CAD (vi) Dept., d/ 2-2-1985.

(2) Sri P. Padmanabhan :— Sir, I re-lay on behalf of Minister for Agriculture and Animal Husbandry on the Table :

A copy of the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Rules, 1985 issued in G.O.Ms- No. 8, IU & CAD (VI) Department, dated 2-2-1985, and published in Rules supplement to part-I Extraordinary of the Andhra Pradesh Gazettee, d/ 6-2-1985, as required under sub-section (2) of Section 47 of the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Act, 1984.

G.O.Ms. No. 141, F&A (Agri. I) Departmcnt D/ 6-3-1985.

3. Sri P. Padmanabhan :— Sir, I lay, on behalf of Minister for Agriculture and Animal Husbandry on the Table :

A copy of the Special Order issued in G. O. Ms. No. 141, F & A (Agri.I) Department dated 6-3-1985, annulling the orders of the Andhra Pradesh Admsnistration Tribunal, required under clause (6) of Article 371-D of the Constitution of India.

Amendments to A.P. Silk Worm Seed and Cotton (control) Rules, 1983, in G.O.Ms. No. 171, 191 and Com. & Power (SPS) Dept d/ 3-11/4/85.

4. Sri S. Ramachandra Reddy:— Sir, I lay on the Table :

Copies of Amendments to the Andhra Pradesh Silk Worm Seed and Cocoon (Control) Rules, 1983, issued in G.O.Ms. No. 171, Ind. Com. & Power (SP&S) Department, dated 3-4-1985 and G O.Ms. No. 191, Ind. Com. & Power (SP&S) Department d/ 11-4-1985, as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh Silk Worm Seed Cocoon (Control) Act, 1956.

A. P. regulation of admission to super Specialities in the Medical Colleges Rules 1983 in G.O.Ms. Nos. 740 & 741, Med.& Health Dept: d/ 22-11-1983.

5. Dr. M. S. S. Koteswara Rao :— Sir, I lay on the Table : Copies of the Andhra Pradesh Regulations of Admission

re : Disapproval of the Andhra pradesh general sales tax (Second and Third Amendments Ordinance, 1985

to Super Specialities in the Medical College Rules, 1983, issued in G.O.Ms. No. 740, Medical and Health dated 22-11-1983 and the Andhra Pradesh Regulation of Admission to the M. D. S. Course in the GovernmentDental College and Medical Hyderabad Rules, 1983, issued in G.O.Ms. No. 741, Medical and Health dated 22-11-1983, as required under sub-section (2) Section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and prohibition of Capitation Fee) Act, 1983.

Chairman .— papers laid.

STATUTORY RESOLUTION

re : Disapproval of the Andhra Pradesh general sales Tax (second and third Amendrrents) Ordinance, 1985

Sri M. Baga Reddy :— Sir, I move : that

1. "This House disapproves the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Ordinance, 1985, (Andhra Ptadesh Ordinance No. 9 of 1985, Promulgated by the Governor on 10th June, 1985"

2. "This House disapproves the Andhra Pradesh General Sales Tax (Third Amendment) Ordinance, 1985 (Andhra Pradesh Ordinance No. 16 of 1985) promulgated by the Governor on 30th June, 1985."

Chairman :— Resolutions moved.

GOVERNMENT BILL :

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1985 (L.A. Bill No. 21 of 1985).

Sri P. Ashoka Gajapathi Raju :— Sir, I move :

"The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1985, be taken into consideration."

Chairman :— Motion moved.

శ్రీ ఆర్. రామయ్య (అదోని) :— అధ్యక్షా, ఈ బిల్లులో సర్చింగ్సు ఆఫ్ బిల్డింగ్సు అన్నారు–ఇది వ్యాపార స్థలాలా, ఇళ్ళా క్లియర్ చేయాలి. వ్యాపారస్తులు ప్రభుత్వానికి రావలసిన పన్నుల వసూలు చేసి ఇస్తున్నారు. ఇందుకు గాను వీరికి ఇన్‌ప్రిజిన్‌మెంట్ సెక్షన్ 33 క్రింద ఇస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల హెరాస్‌మెంట్ ఉంటుంది. ఇన్‌ప్రిజన్‌మెంట్ బదులు పెనాల్టీ వేయడం బాగుంటుంది. సెక్షన్ 39 సబ్ సెక్షన్ 4 లో కమీషను ఏజంట్స్ వ్యాపారులుగా భావించాలని అన్నారు కమీషను మధ్యవర్తులుగా ఉంటారు గానీ వ్యాపారులుగాఉండరు, వీరికి సేల్స్ టేక్స్ నుంచి ఎగ్జంప్షన్ ఇవ్వాలి. దీని బదులు కొత్త చట్టం తెస్తే బాగుంటుంది,

శ్రీ పి రామయ్య :— అధ్యక్షా, ఈ సేల్స్ టేక్స్ అనేది పరోక్ష పన్నులలో భాగం. సామాన్య ప్రజానీకం మీద వేసే పన్ను ఇది. అంటే పిక్ పాకెటింగు లాంటిది–వారికి తెలియదు- తెలికుండానే వసూలు చేస్తారు. వసూలు చేసినవారు ప్రభుత్వానికి కడతారు. మొత్తం వసూలయ్యే పన్నులలో నూటికి 84 శాతం ఈ పరోక్ష పన్నుల ద్వారానే వసూలు చేస్తున్నారు. 16 శాతం మాత్రమే ప్రత్యక్ష పన్నుల ద్వారా వసూలు చేస్తున్నారు. క్రమక్రమంగా ఈ పరోక్ష పన్నులను తగ్గించుకుంటూ రాకపోతే ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా తయారయ్యే పరిస్థితి ఉంది.

12-00 noon ఆది ప్రభుత్వం, మంత్రివర్యులు కూడా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. రెండవది యీ బిల్లులో సవరణను బట్టి చూస్తే పన్ను ఎగవేసే వారి దగ్గర నుంచి వసూలు చేసేందుకనే అనే పేరుతో ఇది తీసుకురాబడింది. ఆ పన్నులు వసూలు చేసే యంత్రాంగానికి యిది ఒక పెద్ద పండుగగా తయారయిందనేది యీ బిల్లును చదివిన తర్వాత అర్థం అవుతున్నది. ఎందుచేతనంటే సాధారణంగా ఉండే పన్నులు 100కి 70 మంది టాక్సు పేయర్స్ చెల్లించేది మొత్తం పన్నులో 3 పర్సంటు ఉంటుంది. మిగతా 30 పర్సంట్ మంది టేక్స్ పేయర్స్ 97 పర్సంటు పన్ను చెల్లిస్తున్నారు. అందువల్ల ఆ 3 పర్సంటు చెల్లించేటటువంటి 70 మంది మీద కేంద్రీకరించవలసి వస్తోంది.

ఎక్కువ భాగం యిచ్చేటటువంటి 80 మంది మీద తక్కువ కేంద్రీకరణ కావడంవల్ల ఎక్కువ మొత్తాలు సేకరించి వారి దగ్గరి నుంచి వసూలు చేయలేకపోయే పరిస్థితి వచ్చి యూ 70 మందిని హెరాస్‌మెంట్ చేయకుం మన్నగునవి చెక్కువగా జరుగుతున్నదనేది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మూడవది యెమిటంటే సరుకులను వివిధ పెడ్యూలుగా నిర్ణయించినప్పుడు అవి కూడా ఆఫీసర్స్‌కు బోజనం చేసే దానికి ఉపయోగిస్తుంది. కనుక ఎందా పెడ్యూల్ యెందుకు? మల్టీపాయింట్ యెందుకు? ఎప్పుడంటే మల్టీ పాయింట్ అనేది పెడతామో అప్పుడు టాక్స్ పేయర్స్‌ను చిన్నవారి దగ్గరనుంచి కూడా ఆఫీసర్స్ జులుమ్ జరిపిదానికి అవకాశం వస్తుంది. కనుక నా మనవి యేమిటంటే మల్టీ పాయింట్ అనేది తీసివేసి సింగిల్ పాయింటు అనేది పెట్టండి అవసరం అయితే ఒకటి, రెండు పైసలు పెంచండి. కాని మల్టీ పాయింటు అనేది పెట్టడం వల్ల నష్టం వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ పన్నులు వేసేటప్పుడు కూడా ఆలోచించవలసిందేమిటంటే మన రాష్ట్రంలో ఉన్నటువంటి చిన్న పరిశ్రమలను మనం తప్పకుండా అభివృద్ధి చేసుకోవాలనేది దృష్టిలో పెట్టుకొని పన్నులు వసూలు ఉండాలి. మన రాష్ట్రంలో చెప్పులు తయారు చేసే పరిశ్రమ ఉంది. ఈ పరిశ్రమకు కావలసిన రబ్బరు షీట్స్, టేనరీలు మన రాష్ట్రంలో లేవు. అవి సరిగా జరగక మూతపడి ఉన్నాయి. అని మహారాష్ట్ర, నుంచి తెచ్చుకోవలసి వస్తున్నది. నీటికి కావలసిన యూ రబ్బరు షీట్స్ పైన 12 పర్సంటు పన్ను ఉంది. అట్లాగే చెప్పులు తయారయిన తర్వాత 8 పర్సంటు పన్ను వేస్తున్నారు. మొత్తం 21 పర్సంటు చెప్పులు మీద పన్ను వేస్తున్నాము. కాని మధ్య ప్రదేశ్‌లో రూ. 12లు విలువ కల్గిన చెప్పులు మీద పన్ను లేదు. గుజరాత్‌లో కూడా లేదు. కర్ణాటకలో రూ. 30లు విలువ కట్టిన చెప్పులకు పన్ను లేకుండా చేసినారు. మహారాష్ట్రలో రూ. 50లు ఎలువ కల్గిన చెప్పులు మీద పన్నులు లేకుండా చేసినారు. మనము 21 పర్సంటు పన్ను వేయడం వల్ల అక్కడ ఉండె సరుకు యెక్కువగా చిగు మతి అవుతుంది. కావడం, వారిక్కడకు వచ్చి చౌకగా అమ్ముకొనడానికి అవకాశం కల్గుతోంది. ఇక్కడ ఉత్పత్తి చేసుకోవడానికి వీలులేకుండా పోతుంది. మన పరిశ్రమలు పెంచుకొనేదానికి వీలుగా కనీసం రూ. 50 లకు మినహాయించాలని కోరుతున్నాను. మూడవది వారు చెప్పిన సూచనలనీ ఆమోదించదగిన సవరణలే పెట్టినారు. 1 లక్ష రూపాయలు ఒర్నోవరు వరకు మినహాయించే పరిమితి ఉండే బాగుంటుందనేది సూచించినాము. దానిని కూడా అంగీకరించినారు. సంతోషము. అది పెట్టకపోతే యూ హెరాన్‌మెంటు, యెక్కువ వసూలు చేసే పరిస్థితిని కాని అధికారులు జులుం చేసే దానికి అవకాశం యేర్పడుతుంది. పెద్ద వారు ఉన్నారు. వారి మీద యెక్కువ చేయండి, బ్లాక్ మార్కెటీర్లు, కోటాను కోట్లు పడగలెత్తినవారు, అట్లాగే ఇల్లు స్థాట్లు మీద కోటాను కోట్లు సంపాదించిన వారు ఉన్నారు. వారి మీద వేయండి. కాని ఈ సైకిళ్ళు పెట్టుకొనే వారు, మతతమంచాలు అద్దెకు యిచ్చుకొనేవారు దొరికితారా? వీరంతా ఆ పరిధిలోకి

రాకుండా మినహాయించబడతారని లక్ష రూపాయలు పరిమితి పెట్టినాము. ఆ సవరణ ఒప్పుకున్నందుకు చాలా సంతోషం కాని ఒకటి మాత్రం. ఉంది. ఆడేమిటంటే యీ 30 సవరణ బి లో యీ యాక్ట్ క్రింద నేరం చేయని ఆ టే దొంగ లెక్కలు వ్రాయమని, దొంగ సమాచారం యిమ్మని ప్రేరేపించిన సంబంధిత అధికారులను చేర్చాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే యెవరూ అధికారుల ప్రోత్సాహం లేకుండా వాడు దొంగ లెక్కలు వ్రాయడానికి వీలుపడుతుందా? ఆ విధంగా ప్రోత్సహించిన అధికారిని వదిలి వీరిని శిక్షించడం అన్యాయం. కనుక ఆ సంబంధిత అధికారులను కూడా చేర్చాలనేదిమా సవరణ. పన్నులు చక్కగా వసూలు చేయడానికి ఆ అధికారుల మీద శిక్ష వేయండి. జనవాక్యం ఒకటి ఉంది. సాధారణంగా యీ పన్నులు రూ. 100 కోట్లు వసూలు చేస్తున్నారని అనుకుందాము ఇంకొక రూ. 100 కోట్లు అనధికారికంగా యీ అధికారులు తమ జేబులో వెసుకుంటున్నారనే అపవాదు ఉంది. ఆ అపవాదు పోగొట్టాలి. అందువల్ల ఈ అధికారులలో ఉండే పద్ధతిని మార్చాలి. ఈ పన్నులు సక్రమంగా వసూలు కావాలంటే ఈ పన్నులు ఎగవేసేవారిలో పాటు ఆ అధికారులకు శిక్షలు లేకుండా పోతే సక్రమంగా పన్నులు వసూలు చేయలేరని తెలియజేస్తున్నాను

శ్రీ యు. రామచంద్రరావు :— అధ్యక్షా, యీ సింగిల్ పాయింటు బార్స్ అయినా లేదా ఎక్సిసికక్లుడ మార్చుకునప్పుడల్లా విధించే టాక్స్ అయినప్పటికి యీ పన్నులన్ని చల్లించే వారు వినిమయదారులు యెవరయితే వస్తువులు ఉపయోగించుకుంటున్నారో ప్రజల నుండి తమకు తాముగా సెల్ఫ్ అప్పాయింట్‌మెంటర్స్‌గా వర్తక విభాగాలు యీ పన్నులు వసూలు చేస్తూ ఉన్నారు. ఎ. సి. టి. ఓ. లేదా సి. టి. ఓ. యెవరయినా కావచ్చును యీ పన్నులు ఎసెస్ చేసేటువంటి అధికారులు, ప్రజల దగ్గర నుంచి వర్తకులు వసూలు చేసే పన్నులు మొత్తం ప్రభుత్వానికి చెల్లించే విధంగా వ్యవహరిస్తున్నారా ? లేదా ? అనేది పరిశీలిస్తే రూ. 2 లక్షలు టర్నోవర్ ఉన్నటువంటి వర్తకుడు సంవత్సరానికి ఎసెస్‌మెంట్‌లో ముందు వారికి మామూళ్ళయివ్వాలనే స్పష్టమైన రేట్లు ఉన్నాయి. అట్లాగే ఆ టర్నోవర్‌ను బట్టి యీ వర్తకుడు యెంత మామూలు చెల్లించినాకో, యే రకంగా ప్రజలు చెల్లించినటువంటి పన్నులు యేవైతే ఉన్నాయో ఆ పన్నులు ప్రభుత్వానికి అందకుండా రెవెన్యూ 50 పర్సంటు పైన యీ ఆఫీసర్స్ పుచ్చుకుంటున్నారనే విషయం అందరికీ తెలిసినదే. అట్లా అప్ యియర్లీ స్టాక్ వెరిఫికేషన్ అనే పేరుతో జరుగుతున్నదేమిటి ? వర్తకుని దగ్గర ఉన్నటువంటి సరకు మొత్తం యెంత నిల్వ ఉందో, ఆ వర్తకుడు యిచ్చే అంకెలమీద సంతకాలు పెట్టడం, అలా సంతకాలు పెట్టేందుకు గాను యింత అని యియర్లీ మామూళ్ళు ఉన్నాయి.

అట్లా కాకపోతే వర్తకుడు తన స్టాకు నంతా రెండు రోజులు దుకాణం మూసుకుని హమాలీలను పెట్టుకుని స్టాకు తూకము వేయించాలంటే కాలా భారమతో కూడుకున్న

పని రెండు రోజుల వ్యాపారము పోతుందని తలంచి ఆ అధికారికి ముట్టచెప్పి తనకు రావలసిన కాంట్రాక్టు మీద సంతకము చేయించుకుంటాడు. ఇది అచరణాత్మకమైన పని. వర్తకుడు ప్రజల దగ్గర కొంత మొత్తాన్ని వసూలు చేస్తూ ఉంటే వర్తకుల దగ్గర నుంచి అధికారులు పెచ్చు మొత్తాన్ని వసూలు చేసి ప్రభుత్వానికి రావలసిన సొమ్ము రాకుండా స్వాహా చేస్తున్నారని, ప్రభుత్వానికి దక్కనివ్వడం లేదని మనవి చేస్తున్నాను ఈ హౌస్‌లో చాలామంది శాసనసభ్యులకు తెలుసు. నాగపూరు నుంచి ఒక లారీ కనుక బయలుదేరితే ప్రతి చెక్ పోస్ట దగ్గర 10 రూపాయలు అని. 15 రూపాయలు అని రేటు ఫిక్స్ చేసుకొని ఆ ప్రకారం లారీ డ్రైవరు చెక్ పోస్టు అధికారులకు అందచేసుకుంటూ పోతాడు. ఈ పరిస్థితిని అరికట్టడం కొసము, చెక్‌పోస్టులు పకడబందిగా పని చేయడం కోసము రాష్ట్ర ప్రభుత్వానికి సొమ్ము దక్కేందుకు ఏ సరుకు బిల్లుతో పాటు కూడా పే బిల్లు కూడా పెడితే ఏ పట్టణానికి ఎంత సరుకు పోతున్నది, అనేది తేలిపోతుంది. వర్తకుడు వివిధ ప్రాంతాలకు పంపే సరుకును పంపుతున్నప్పుడు పే బిల్ డ్రిప్లికేట్ పెట్టుకుని ఒక పే బిల్‌ను చెక్‌పోస్టులో అందచేసినట్లయితే సరుకు ఏ విజయవాడకు పంపినా, ఒంగోలు పట్టణానికి పంపినా ఆ పే బిల్లు తెచ్చుకుని సత్సంబంధిత అధికారులు ఎంత సరుకు ఏ పట్టణానికి ఏ వర్తకుడు పంపినది. తెలుసుకోవచ్చు. సంవత్సరము ఆఖరిలో లెక్కలు తేల్చుకున్నప్పుడు లోకల్ బిల్స్. బయటకు పంపిన బిల్స్ దగ్గర పెట్టుకున్నప్పుడు అమ్మకం పన్ను ఎంత అనే విషయం తేల్చుకోవడానికి వీలుగా చెక్‌పోస్టులో యిచ్చినటువంటి బిల్స్ తెప్పించుకుని పెరిస్తే చేసినప్పుడు మెజర్సు సరిపోతున్నవా లేదా అనే విషయం కూడా ఘన నిర్ధారించుకోవచ్చు. ఏదైనా ఎవరు ఉంటే వర్తకుడుని ధండించవచ్చు. ఈవిధంగా చేస్తే దీనిని నివారించవచ్చును. వర్తకులు వర్తకసంఘాలు, వర్తక విభాగాలు లక్ష రూపాయలు టర్నోవరుకు మార్చితే మంచిది అని విజ్ఞప్తి చేశారు. ఈ రోజున కిల్లీ కొట్లు వాడు కూడా లక్ష రూపాయలు టర్నోవరు లేనిదే సేల్సు నడపలేడనేది అసాధారణమైన విషయం. సి టి ఓ గాని వీరి మీద టాక్సు ఎసెస్ చేసి పెనాల్టీ వేసేటప్పుడు గాని, వారిని పనిష్ చేసేటప్పుడుగాని వర్తకుల మీద ఆ విషయంలో వీరికి అధికారము యిచ్చినట్లయితే వర్తకులతో బేరసారాలు చేయడానికి, వర్తకులను యిబ్బందుల పాలు చేయడానికి అస్కారము కలుగుతుంది. కాబట్టి టాక్సు

ఎసెస్ చేసే అధికారము వీరికి ఉన్నా వసూలు చేసే అధికారము వీరికి ఉండకూడదు. వీరికి వారిని దండించే అధికారము గాని టాక్సు చార్జి అధికారము గాని ఉండ కూడదు.

దండన విధించే అధికారి వేరే ఉండాలి. ఆయా వస్తువుల మీద చేసినటువంటి టాక్సుపరిశీలించినప్పుడు నాముందు మాట్లాడిన గౌరవ సభ్యులు రామయ్య గారు చెప్పిన విషయాలు గమనించదగ్గవి. భారతదేశంలో కేరళ, మద్రాసు, రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి హవాయి, రబ్బరు షీట్సు వస్తున్నవి. దాని మీద అక్కడ 10 పర్సంటు టాక్సు కలెక్టు చేస్తున్నారు. వస్తువు తయారయిన తరువాత 7 పర్సంటు మనం వసూలు చేస్తున్నాము. మొత్తం మీద 17 పర్సంటు టాక్సు పడుతున్నది. ఇప్పుడిప్పుడే చెప్పులు తయారి నిమిత్తం కొన్ని కంపెనీలు విస్తృతం అవుతున్నవి. స్క్రాప్ పౌడరు చేసే పరిస్థితులు ఉన్నాయి. షీట్ తయారు చేసే పరిస్థితులు ఉన్నప్పుడు 10 పర్సంటు టాక్సు పెట్టవలసిన అవసరము ఉన్నప్పుడు టాక్సు చెల్లించాలంటే షీట్ విషయంలో పోటి పడాలంటే ఆచరణలో సాధ్యం కాదు. రావలసినటువంటి టాక్సు రాకుండా పరిస్థితి ఉంది. హమాలీ కార్మికుల గురించి కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాతు రాష్ట్రాల వారు 15 రూపాయల వరకు టాక్సు ఎగ్జంప్షను యిచ్చారు. మన రాష్ట్రములో కూడా 30 రూపాయల వరకు టాక్సు వేయకుండా ఉంటే బాగుంటుందని ఆ విధంగా టాక్సు ఎగ్జంపును యివ్వాలని కోరుతున్నాను. అల్యూమినియం మీద 5 పర్సంటు వరకు టాక్సు పెంచారు. ఈ అల్యూమినియంను అట్టడుగున ఉన్న బీద ప్రజానీకము ఆంధ్రదేశములో వాడుతారు ఆ అల్యూమినియం వంట పాత్రలు ఆరు మాసాలకు మించి పని చేయవు. కాబట్టి క్రొత్తవి కొనేటప్పుడు పాతవి తీసుకొని పోయి వారు అమ్మి క్రొత్తవి తీసుకుంటూ ఉంటారు. వర్తకులు పాతవి కొనేటప్పుడు కిలో 22 రూపాయలు కొని క్రొత్తవి 32 రూపాయలను అమ్ముతూ ఉంటారు. అల్యూమినియం మన ఆంధ్ర దేశములో చాలా మంది పేదవారు వాడుతూ ఉంటారు. ఆంధ్రదేశములో అన్ని చోట్ల స్క్రాప్ మీద టాక్సు పడుతున్నది. రూపాంతరం చెందిన తరువాత కూడా వాటి మీద టాక్సు పడుతుంది. కాబట్టి పాత పాత్రల మీద పన్ను రద్దు చేయాలని కోరుతూ మే ఆవకాశం యిచ్చినందులకు అధ్యక్షులకు ధన్యవాదాలు చెప్తూ శలవు తీసుకుంటున్నాను.

Chairman :— Before we proceed with discussion, let us correct a printing mistake in the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill 1985, page 9, Section 5D ;

(Following are the wordings of Section 5D)

Assessment and re-assessment in certain areas

5D (1) Notwithstanding anything in any judgement decree or order of any Court or any may assess or reassess the amount of tax other authority, the assessing authority.- payable by—"

(It should read as follows) :

Assessment and re-assessment in certain areas.

"5D (1) Notwithstanding anything in any judgement, decree or order of any Court or any other authority, the assessing authority may assess or reassess the amount of tax payable by—"

Now, let us start discussion.

శ్రీ ఎన్. చంద్రమౌళి (చీరాల) :— అధ్యక్షా, సేల్స్ టాక్స్ అమెండ్ మెంట్ బిల్లును తీసుకొని రావడంలోని ముఖ్యోద్దేశ్యము మన రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోడానికి, అవసరమున కొన్ని వర్గాల వారికి రాయితీలు యివ్వవలసి అవసరముందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చేనేత పరిశ్రమకు సంబంధించి వాళ్ళు వుపయోగించే రసాయినాలు గాని, రంగులు గాని ఇతర్రా ముడిసరుకులు గాని వీటిని సింగల్ పాయింట్ టాక్స్ పరిధి నుండి తీసివేయాలని కోరుతున్నాను. 1984 సంవత్సరంలో చేనేత పరిశ్రమ హాండ్లూమ్ సంవత్సరముగా పరిగణించడం జరిగింది. చేనేత పారిశ్రామికులు అనేక వత్తిడిలకు గురవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం మిల్‌మేడ్ క్లాత్ కాంపిటీషన్ రావడం. పవర్ లూమ్స్, హాండ్లూమ్స్ చాలా దెబ్బతింటున్నాయి. ముడిసరుకులకు సెంట్రల్ ఎక్సయిజ్ డ్యూటీ తీసివేయవలసిన అవసరం ఎంతయినా వుంది. 45 శాతం ఎక్సయిజ్ డ్యూటీని తతిమ్మా ముడిసరుకుల మీద వేయవలసిన

అనుభవం వుంది, వివిధ టాక్సేషన్‌లో కూడా హోంస్టామ్‌కు కంప్లీటుగా రగిన రక్షణ యివ్వవలసిన అవసరం వుంది చేనేతకు పనికివచ్చే రంగులు, ఇతర రసాయనాలు బిగ్ డీలర్లను (రిటెయిలర్స్ కాటాగరీలోకి వేర్చడంవల్ల రెండవసారి కూడా సేల్స్‌టాక్స్ వేయడం జరుగుచున్నది జనతా వీరంపై టాక్స్ ఎక్కువ చేస్తే, ఇపుడు అది రు.2లు సబ్సిడీపై ఆమ్మే పద్ధతి వున్నపుడు, టాక్సు వేసినందున, ఎక్కువ రేటుకు అమ్మవలసి వస్తున్నది. దీనివల్ల సేల్స్ తగ్గే అవకాశాలు వుంటాయి. టాక్సు ఎక్కువ చేసుకోవలెనన్న, రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోలెనన్న, చాలా మార్గాలున్నాయి. రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు రు. 15 లు వసూలు చేస్తారు. ఏదయినా ఎకౌంట్సులో ప్రాడీ జరిగినపుడు దానిని ఆఫీసరు పట్టుకొన్నప్పుడు మీకు ఇంత పెనాల్టీ పడుతుంది, ఈ ప్రాడ్ జరిగినందుకు, మిమ్ములను బ్లాక్‌లిస్టులో వేయవలసి వస్తుంది. మాకు కొంత డబ్బు యిస్తే అది లేకుండా తీసివేస్తాము. అని చెప్పి, కొంతమంది ఉద్యోగస్తులు తమ జేబులను నింపుకొంటున్నారు. ఈ విధంగా స్టేట్ ఎక్సుచెక్కర్‌కు ఆదాయం తగ్గుతున్నది. కొన్నిటి మీద సేల్స్‌టాక్సు సరిగ్గా లేదు. ఎక్సయిజ్ సేల్స్‌టాక్సు వేయవలసిన అవసరముంది. సరిగ్గా సేల్స్‌టాక్సు వేసినట్లయితే మనకు 35 కోట్ల రూపాయలు ఆదాయం అదనంగా వచ్చే అవకాశముంది. సింగిల్ పాయింట్ టాక్సు 75 శాతం వరకు వేస్తే ప్రాడ్ జరుగకుండా వుంటుంది. స్టేట్ ఎక్సైచెక్కర్‌ను నింపుకోడానికి అవకాశముంటుంది అటు అధికారులతోను, ఇటు వ్యాపారస్తులతోను ఎం. ఎల్. ఎ. లతోను ఒక మంత్రి అధ్యక్షతన ఇంప్లిమెంటేషన్ కమిటినొకదానిని ఏర్పాటు చేసినట్లయితే, తప్పనిసరిగా ఎక్కడ ఏ లోపాలున్నాయో, ఎవరెవరికి కష్ట-నష్టాలున్నాయో విచారించి, సాధ్యమైనంతవరకు మన ఎక్సు చెక్కర్‌ను బాగు చేయటానికి వీలుంటుంది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) — అధ్యక్షా, సేల్స్‌టాక్సులో ఇపుడు తీసుకొని వచ్చిన మార్పువల్ల కేవలం కొందరు వ్యక్తులు బాగుపడడమేతప్ప, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశము లేదు, సెక్షన్ 14(బి)లో టాక్సును ఎపుడయినా తిరగదోడడానికి కమ్మర్షియల్ ఆఫీసర్లకు అధికారాతిచ్చారు. ఆఫీసర్లు బాగుపడడానికి ఇది తోడ్పడేటట్లు కనబడుతున్నది. ఎడాది అయిపోయిన తరువాత లెక్కల్లో లోపాలున్నాయనీ, టాక్సు వసూలు చేయాలని వేదించుకొని. బ్లాక్‌మనీ సంపాదించడానికి వీలుంది. జుడీషియల్ ప్రొవిజన్స్ పెట్టడం తగిగింది. ఎ. సి. టి. ఒ.లకు, సి. సి. ఒ.లకు యిచ్చిన తీరు, పద్ధతి బాగులేదు డిక్టటోరియల్‌ని వ్యాపారస్తుల మీద క్రియేట్ చేస్తున్నారు. మూలైలో 100 కేసులు బుక్ చేస్తే, 1-2 కేసులలో మాత్రమే పెనాల్టీ వేశారు. మిగతా కేసులలో వ్యాపారస్తులను భయపెట్టి డబ్బు లాగడంతప్ప వేరే ఏమీ వుండదు. జుడీషియల్ పవర్స్‌ని తీసుకొనే పద్ధతి మంచి పద్ధతి కాదు. వాస్తవంగా పేద వాడు వాడే

వస్తువుల మీద పన్నును రీసిపేయాలి. సైకిల్సుకు ప్రపంచ పుర్ణ మద్రాసు, కర్ణాటక రాష్ట్రాల్లో పన్ను లేదు. మిగతా రాష్ట్రాలలో కూడా లేదు మన ఆ ధ్ర రాష్ట్రానికి వ్యాపారస్తులు హర్యాన నుండి సైకిళ్ళను లేవాలంటే వాళ్ళ ఎల్లంబల్లి కర్ణాటకలో ఒక కంపెనీ పేరుమీద పుంటాయి. హైదరాబాదుకు, వరంగల్లు రీసుకొని వచ్చే లారీలు మాత్రం అక్కడే దిగుతాయి. ఎందుకంటే టాక్సు అక్కడ వసూలు చేయడం లేదు. అటేవిధంగా మిగతా రాష్ట్రాల నుండి మంచి కొనుగోలు చేసినపుడు లేదా వ్యవసాయానికి సంబంధించినవి కొన్నప్పుడు, మన రాష్ట్రము యొక్క బార్డరులో మద్రాసు నుండి వచ్చే గేదెకు బార్డరు జిల్లాలో టాక్సు వేస్తే, ఒక పేద వాడు ఒక మంచి బర్రెను కొనాలంటే ఎంత కష్టమో ఆలోచించండి. పేదవాడు ఉపయోగించే బర్రెగాని, ఓక సైకిల్ గాని ఇంకా ఏమయినా గాని, వాటి మీద మల్టిపుల్ టాక్సు పడుతున్నది. దీన్ని తీసిపేయాలని కోరుతున్నాను. యీ అమెండ్‌మెంట్‌లో సింగిల్ పాయింట్ టాక్సు పడే కొన్ని వస్తువులను షెడ్యూలులో చేర్చారు. సెక్షన్ 7(ఎ) సింగిల్ పాయింట్ టాక్సు పోయి మల్టిపుల్ పాయింట్ టాక్సు అయ్యే ప్రమాదం వుంది. ఒక వస్తువు కొన్న తరువాత మొదటి టాక్సు దానికి కట్టిన తరువాత అది ఎన్ని సార్లు బదిలీ అయితే అన్నిసార్లు టాక్సు కట్టాలి. మొట్టమొదటసారిగా టాక్సు క్వ్యనాడా లేదా అనేది వ్యాపారస్తుడు రుజువు చేసుకోవాలి. ఆవిధంగా ఆ సెక్షన్‌లో పెట్టారు. ఇది చాలా అన్యాయం. మొట్టమొదటిసారిగా పన్ను కట్టిన పిమయం. అంచలవారిగా అమ్మడం కొనడం వాటి గురించి వ్యాపారస్తుడు రుజువు చేసుకోవడం మంచిది కాదు. అసెసర్లు చేసుకోవాలి. గతంలో పున్న పద్ధతి బాగా వుంది. సింగిల్ పాయింట్ టాక్సుకు బదులు మళ్ళీ టాక్సు వసూలుచేసే అవకాశముంది ఇక్కడ దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను టాక్సు లేకుండా ప్రభుత్వానికి ఏవిధంగా ఆదాయం వస్తుందనే దానిపై, ఎ.పి. చాంబర్ ఆఫ్ కామర్స్ నుండి ఒక కమిటీని వేశారు. అయ్యపురెడ్డిగారు వారు సమర్పించిన కమిటి రిపోర్టులో సిఫారసు చేశారు. ఆ రిపోర్టులను చూస్తే వివరంగా తెలుసుకొనుటకు వీలు దీర్పడుతుంది. డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌తోను, సేల్స్‌టాక్సు ఆఫీసర్లతోనూ, చాంబర్ ఆఫ్ కామర్స్ నుండి ఆఫిషియల్స్‌తోను, టాక్సుకు సంబంధించిన అడ్వకేట్స్‌తోనూ అందరి ఎక్స్‌పర్ట్స్‌ను సమన్వయం చేసి. ఒక కమిటీని ఏర్పాటు చేస్తే, ఎలా రాష్ట్రి ఆదాయం, పన్నులు లేకుండా, పెరగడానికి అవకాశాలున్నాయో వాటి సలహాలు తీసుకొనే దానికి అవకాశముంటుంది. కనుక ప్రభుత్వ విధానము. మార్చుకొని ఎక్స్‌పర్టు కమిటికి ఒప్పుకుంటే మంచిది ఈ కమిటీలో రాజకీయ ప్రతిపక్ష పార్టీలను కూడా కలపాలని మనవి చేస్తున్నాను. నేను చెప్పిన విధంగా యాక్టును సరిదిద్దాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

12-30p. m. శ్రీ ఆర్. శోభనాద్రి చౌదరి (గుడివాడ) :— అధ్యక్షా, చాల మంది పెద్దలు మాట్లాడారు. అయితే ఈ సేల్స్‌టాక్స్ గవర్నమెంట్‌లో మన రాష్ట్రానికి చాల తక్కువ రావడం చాలా నష్టమే పోవడం జరిగింది. అయితే ఈ ఆర్డినెన్సులో కొత్తగా జుడీషియర్ పవర్సు ఇచ్చారు. అందువల్ల హెరాస్‌మెంటు ఎప్పుడు వచ్చిందో అప్పుడు అధికారులు వారి ఆవేశం ఎక్కువ అవుతుంది అనేది ఎక్కువ మందికి అభిప్రాయము ఉన్నది. అధికారుల లోను మంచి వారు ఉన్నారు. వ్యాపారస్తులో కూడా మంచి వారు ఉన్నారు అనేది అందరికీ తెలిసినదే. అందరూ చెడ్డవారు అనడంలేదు అందువల్ల ఎప్పుడైతే జుడీషియల్ పవర్సు ఉన్నాయో ఇద్దరికి సమానంగానే ఉండాలి గాని ఒక వ్యాపారస్థుడి మీదనే హెరాస్‌మెంటు అనేది ఉండకూడదని మనవి చేస్తున్నాను. ఒక్క వ్యాపారస్థులే దొంగలు కాదు. అధికారులు కూడా కొందరు ఉంటారు, అందులో కొందరు ఉండరు. ఇందులో కొందరు ఉంటారు అనే అభిప్రాయంతో నేను ఉన్నాను. ప్రభుత్వం ఈ బిల్లులో వ్యాపారస్థుల మీద తీసుకుపోవడమే వారిని అనిసిలిపరులుగా చూపుతున్నారు అన్నది ఉన్నది అది మంచి పద్ధతి కాదు అని మనవి చేస్తున్నాను. అలాగే మహారాష్ట్ర నుంచి గేదేలను తీసుకువస్తూ ఉంటారు. గతములోనే ఒకసారి టక్సు కట్టడానికి 5, 6 చోట్ల టాక్సు కట్టడం జరిగింది. ఒకసారి కట్టినట్లయితే అది మన అందరికి తెలుసును. అటువంటిది జరగకుండాను ఈ ఎక్సు ఇంతకు ముందు మనము సినిమా థియేటరులో కూడా స్లాబ్ సిస్టమ్‌లో చేసాము. ఎన్నో కోట్ల రూపాయలు అవినీతి జరిగేది. దీంట్లో స్లాబ్ సిస్టమ్ రావడంవల్ల 7, 8 కోట్ల దాకా సిబ్బంది ఖర్చు లేకుండా ఈ వేళ ఎక్కువ వస్తున్నది అనేది మన అందరకు తెలుసును. మూసి ఉన్న థియేటర్సు కూడా, 22 పర్సంటు టాక్సు ఉంచే అది 10 పర్సంటుకు వస్తే అవి కూడా తెరవడానికి అవకాశం ఉంటుందని మనం మొన్ననే మాట్లాడుకున్నాము. హెరాస్‌మెంటు తగ్గించి వ్యాపారస్థుడి నుంచి ఎక్కువ టాక్సు వచ్చే మాట నిజం. అయితే హెరాస్‌మెంటు అనేది ఎలా తగ్గించాలి అనేది నేను మనవిచేస్తున్నాను చిన్న వ్యాపారస్థులకు పచ్చళ్ళు మరమరాలు అమ్ముకొనేవారు ఒన్ను చిన్న షామియానాలు అద్దెకిచ్చేటటువంటి వారిని ఎగ్జంప్టు చేయాలి. ఇటువంటి చిన్న చిన్న వాటివల్ల అయివేజు కూడా చాల తక్కువ వస్తుంది. అందువల్ల చిన్న వ్యాపారస్థులకు ఎవరికి కూడా ఇబ్బంది కలగకుండా ఎగ్జంప్టు చేస్తూ ఈ హెరాస్‌మెంటు తగ్గించాలని ఇది అందరు ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తు శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. జయరాం బాబు (గుంటూరు II) :— అధ్యక్షా, ప్రభుత్వము ప్రవేశ పెట్టినటువంటి ఈ సేల్స్‌టాక్సు ఆర్డినెన్సులో బిల్లును ఇప్పటికే అనధికారికంగా

ఈ సేల్స్ టాక్స్ ఉద్యోగస్తులు 15 పర్సంటు లాభాలు వ్యాపారస్థులనుంచి తీసుకుంటున్నారు. మీరు పెట్టిన ఈ చట్టమువల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. కాని వాళ్ళ యొక్క ఉద్యోగస్తుల ఆదాయం పెరుగుతుంది. వాళ్ళు 60 శాతము ధనస్తులు అవడానికి మార్గమే ఉపయోగపడుతుంది. ఈ సర్వీసెస్ మీద ఆంక్షలు పెట్టడానికి ఎక్సైజ్‌టువంటి డెంట్ వంటిసెస్ అటువంటివాటిమీద టాక్స్ వేస్తూ వాటిని టాక్స్ పరిధిలోనికి తీసుకు వచ్చారు. ఇట్లా సర్వీసెస్ క్రిందకు వచ్చే వాటి మీద పన్నులు వేయడానికి వీలువేదు. ఆని చెప్పి ఒక ఆర్టికల్ ఉన్నది. ఈవేళ ముఖ్యంగా గ్రామాల ప్రాంతాలలో కూడా కెంటు హవుసులు ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది. వీటి పైన టాక్స్ వెయ్యడంవల్ల ప్రభుత్వ ఉద్యోగస్తులు హెరాస్‌మెంటు పెరిగి వారు వ్యాపారాన్ని ఆపివేసే పరిస్థితి ఏర్పడుతుంది. అట్లాగే మనం గ్రామోదయ పథకాలు ఏర్పాటు చేసి చాలా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పన కొనం చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొడానికి లోన్సు ఏర్పాటు చేయడం జరుగింది. అలాగే బ్యాంకు ద్వారా కూడా రుణాలు ఇస్తున్నారు. కాని వాళ్ళు వ్యాపారం చేయాలి అంటే వాళ్ళకి ఇటువంటి హెరాస్‌మెంటువల్ల ఈ చట్టాల వల్ల వారికి చాల ఇబ్బంది కలుగుతుంది. కనుక ఇటువంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. అలాగే వ్యాపారస్తులు ఎవరైనా ఈ సేల్స్ టాక్స్ ఉన్నవాళ్ళకి ఉన్న వాళ్ళకి నోటీసు ఇవ్వ చేయగానే వాళ్ళు ఆస్తి అమ్మకోవాలి అని అనుకున్నప్పుడు వాళ్ళు కూడా ఎసెస్‌మెంటు అధారిటీ నుంచి అనుమతి రీసర్టిఫికేట్ కోరాడు. ఇది ఎట్లా ఉంది అంటే ఆర్బన్ సీలింగు చట్టంలాగానే ఉంది. ఈనీళ్ళ ఆర్బన్ సీలింగు పర్మిషన్ తీసుకోవాలి అంటే ఎంతెంత ఖర్చు అవుతుంది అనేది అందరికి తెలుసు. అట్లాగే వీరు వెయ్యి బాకీ ఉండవచ్చు లేదా రెండువేలు ఉండవచ్చు లక్ష బాకీ ఉండవచ్చు కాని 4 లక్షల రూపాయలు ఆస్తిని అమ్మకోవాలి అంటే వీళ్ళ దగ్గరికి పర్మిషన్‌కి వెళ్ళారి అంటే వాళ్ళ పరిస్థితి ఎలా ఉంటుందో మీరే చూడాలి. అలాగే పాత ఎసెస్‌మెంటు ఆర్డర్సును తిరగతోడమని ఏక్టులో పెట్టారు. మూడు సంవత్సరాల క్రితం దానిని తిరగతోడడం అంటే ఇది డబ్బులు గుంజడానికి ఉద్యోగస్థులు చేసే హెరాస్‌మెంటుకి దారిస్తుంది. ఈ విషయములో కూడా నేను నా వ్యతిరేకతను తెలియజేస్తున్నాను. అలాగే ఈ సలహాలు ఇచ్చేవారి పైన కూడా చర్యలు తీసుకోవాలని ఆని ఉంది. వాళ్ళు ఎవరు నిర్ధుష్టంగా ఎఐటర్ అని ఇవ్వవలసి ఉంది దీంట్లో .....

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ప్రభుత్వానికి ఆదాయం రాబట్టుకుంటానికి మార్గాలు వెదకడం అనేది సహజం. అది మేము బలపరిచే వారమే. కాని ఆ మార్గాలు వెదకడం కాస్త ధనికుల మీద, ఆదాయం ఎక్కువగా వచ్చే వారిమీద, ఇమ్పోజ్ అయితే

వారిమీద పన్నులు పడే విధంగా ఉండడం అవసరం. అంతేగాని సామాన్య ప్రజల మీద మోపుతూ కొందరి మీద అపారమైన పన్నుల భారము వేయడం మంచిది కాదు. ఈ మొత్తం బుద్ధి పూర్వకంగా జాగ్రత్తగా పరిశీలించినట్లయితే మనకు తేలేది ఏమిటంటే ఆదాయం ఈ రోజున ఇప్పటివరకు 600 కోట్ల రూపాయలు వస్తున్నాయి. దానితో పాటు 750 కోట్ల రూపాయలకు పైగా అంచనా వేస్తున్నారు. కాని సుమారు 5, 6 వందల కోట్ల రూపాయలకు పన్నులు ఎగవేత క్రింద పోతూ ఉన్నవి అనే విషయం ప్రభుత్వానికి ఎన్నోసార్లు తీసుకు వచ్చాను. ఇవాళకే 400 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న రోజుల్లోనే పన్నుల విధానాన్ని పరిశీలించినటువంటి కొందరు మిత్రులు చెప్పినట్లు చూసి విరుచుకు పడుతుంటే 400 కోట్ల రూపాయలు పన్నులు ఎగవేత క్రింద పోతూ ఉన్నాయి అని ఆ ఎగవేతదారులు పట్టుకుంటే కనుక మనం లెక్కకు పట్టినట్లయితే 5, 6 వందల కోట్లుగా ఉండుంటుంది. అప్పుడు ఇంకా ఎక్కువ ఉండదు. కనుక ఈ ఎగవేతను అరికట్టి అధికారుల దుర్వినియోగాన్ని అరికట్టి ప్రజలకు ప్రభుత్వం గురించి ఖజానాకి రాబట్టి మార్గం చేపట్టడంలో ప్రభుత్వం పొరపడ్డ దేమీ లేదు. దీని మీద, దుర్వినియోగం మీద, ఎగవేత మీద ఫిర్యాదులైనా ఎవరు చేసినా ఆ ఎగవేతను, రెండువైపులా జరుగుతున్న అక్రమ పన్నులు ఇచ్చేవారు ఎగవేస్తున్నారు. అందులో కొంత భాగము వసూలు చేసుకున్న అధికారులు మింగి వేస్తున్నారు. దీనిని అరికట్టడం అనేది అత్యంత ముఖ్యమైన విషయం. ఎక్కడ కొంచెం ఏమిటంటే అసలు పన్ను ఏదైనా వేస్తే సింగిల్ పాయింటుమీద సేల్సు టాక్సు విధించడం అనేది న్యాయంగా ఉంటుంది. మల్టిపుల్ పాయింటుమీద కనుక వేసినట్లయితే దానివల్ల చాల బాధ కాలుగుతుంది. అందుచేత దీని విషయంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి సరి అయిన చర్యలు తీసుకోవాలి..... మూడవది ఏమిటంటే చిన్నస్థాయి మీద పన్ను అనేది లేకుండా చూడడం మంచిది. ఆహార పదార్థాలమీద పన్ను వేయకూడదు. నాలుగవ ముఖ్యమైన పాయింటు ఏమిటంటే ఈనాడు ఈ పన్నుల వసూలు యంత్రాంగం చేస్తున్న తీరుతెన్నులు కనుక జాగ్రత్తగా పరిశీలిస్తే అది వాళ్ళకు ఎట్లున్నది. అంతే ప్రత్యేకమైన వినోదరంగంగా తయారు అయింది. సామాన్య వర్తకులను వేధింపించి పాడుచేస్తున్నారు. పెద్ద వాళ్ళలో లాలూచి పడి వాళ్ళకి ఎగవేతకు అవకాశం ఇస్తున్నారు. ఉద్యోగస్తులు కోటీశ్వరులు కావడానికి చాల పెద్ద ఎత్తున చేస్తున్నారు. కనుక మీ మొత్తం ఎక్సిసిస్టేన్సులో పన్నుల వసూలు శాఖకు సంబంధించిన ఎక్సిసిస్టేన్సు స్టక్చరులో స్వరూపములో చాల తీవ్రమైన మార్పులు తీసుకురావాలి సామాన్య వర్తకుల మీద హెరాస్‌మెంటు అరికట్టవలసి ఉంటుంది. పెద్ద ఎత్తున జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టవలసి ఉంటుంది. పెద్ద ధనము పట్టి మాయమౌతున్న పక్షపాతాన్ని కూడా అరికట్టవలసి ఉంటుంది. నాకు తెలుసు. పన్నుల ఎగవేత [illegible] వ్యవహరించిన పన్నునే

కా కొంత రూపాయలు ఒకాయిలు పెట్టే ఇవ్వకుండా ఉన్నాడు. ఇప్పుడు మీరు ఏదో ఫ్రొగ్రెసివ్ పద్ధతి తీసుకుంటున్నారు. రైలు ఖర్చులు పెంచడం ఎక్కువ వడ్డీలు చేయడం మొదలైనవి చేస్తున్నారు. బాగానే ఉంది. అన్నిటికన్నా ముఖ్యమైనది ఏమిటంటే ఎప్పటి పన్ను అప్పుడు వసూలు చేసే విధంగా మీరు ఏ ఎమ్మిన్స్ట్రేషన్ ఎందుకు పెట్టరు? ఇప్పుడు రైతు పన్నిడి చెరు వర్తకుడు పన్నిది చేరు, రైతుకి సంవత్సరానికి ఒకసారి మాత్రమే పంట వస్తుంది. ఒకసారి కాలం కలిసి రాకపోతే పంట దెబ్బ తింటుంది. అటువంటి అవసరానికి వీడైనా ఓరు చాయిదాలు వేయడంటంటే అర్థం ఉంటుంది. కాని ఈ వర్తకులు ఏమిటంటే ప్రజల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారు. అది బాకీ కూడ దెట్టుకుంటున్నారు. ఎప్పటికప్పుడు పన్ను కట్టడంలో వారికి ఏ విధమైన ఇబ్బంది ఉండడానికి వీలు లేదు.

కొంత మంది అధికారులు వారికి అనుకూలంగా ఫుండి పన్ను ఎగవేయడానికి తోడ్పడుతూ ప్రభుత్వానికి నష్టం కల్పిస్తున్నారు. అందువల్ల పన్నులు ఖచ్చితంగా వసూలుచేసేట్టు చూడవలసిన అవసరం ఉంది. ఇక స్లాబ్ సిస్టంవల్ల చిన్న సినిమా హాళ్ళ యజమానులు నష్టపోతున్న ఎడయం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఏ ప్రొసప్పటికి ఈ విధంగా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచడాన్ని వ్యతిరేకిస్తున్నాను. పట్టణాలలో బాగా ఆదాయం ఉన్నవారు ఉన్నారు. వారి ఆదాయానికి పరిమితిని విధించండి పట్టణాలలోని ధనికులమీద పన్నులు వేస్తే సంపత్సరానికి వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. అట్లాగే గ్రామాలలో వ్యవసాయంమీద బాగుపడిన ధనిక వర్గం ఉంది. అలాంటివాళ్ళమీద చెయ్యండి అలాకాకుండా ఈ విధంగా సామాన్యుల మీద పరోక్ష పన్నుల భారం వేసే పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. నేను దీనిని వ్యతిరేకిస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, తమకు తప్పులు మార్క్స్ని లిస్టులు వచ్చాయి. కంప్యూటర్ వల్ల ఇలా జరిగింది. కంప్యూటర్ టెక్నికల్ డిఫెక్టును రిక్టిఫై చేయండి అని విద్యార్థులు స్పీకర్‌గారిని. ముఖ్యమంత్రిగారినీ కలవడానికి ఉరేగింపుగా వస్తే బయట వారిపై పోలీసులు లారీచార్జి చేస్తున్నారు. తీవ్రంగా కొడుతున్నారు. లాఠీ ఛార్జి ఆపించమని హోం మినిస్టరుగారికి చెప్పండి. వారు ఇక్కడే ఉన్నారు,

శ్రీ బద్దం భాల్ రెడ్డి :— ఫీజు కమిషన్ తీసికొని వచ్చిన విద్యార్థుల మీద లారీచార్జ్ చేస్తున్నారు. అసెంబ్లీ జరిగే రోజులలో కూడా పోలీసుల అరాచకాలు ఈ విధంగా జరుగుతున్నాయి.

(3—2—11)

_ర్మన్ :— నేను చూం మిన్టరుగారికి ఎపులాను.

Sri P. Ashok Gajapathi Raju ;— Sir, we are deviating. from the Bill.

